
## పంట నష్టపోయిన ప్రతి రైతును ఆదుకుంటా...







# వరంగల్ వార్త

వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు

శనివారం 5, ఏప్రిల్ 2025 | 16 పేజీలు


# ఆర్గనైజర్ల మెడలు వంచిన కలెక్టర్..



2 లో..

**ములుగు జిల్లా క్రైమ్(వెంకటాపురం)ప్రభాత వార్త:** గడచిన రెండు నెలలుగా మొక్కజొన్న విత్తనోత్పత్తి సాగు పేరుతో అమాయక గిరిజనులను వంచనకు గురిచేసిన ఆర్గనైజర్లు ఎట్టకేలకు ములుగు జిల్లా కలెక్టర్ ముందు మోకరిల్లారు. ప్రభుత్వ జోక్యంతో విచారణ వేగవంతం చేసిన జిల్లా కలెక్టర్ ఆర్గనైజర్ల మెడలు వంచారు. బహుళ జాతి విత్తనోత్పత్తి కంపెనీల ఆర్గనైజర్ ఆగడాలను, అధిక వడ్డీతో గిరిజన రైతుల జీవితాలను చిత్తు చేసిన కథనాలను ప్రభాత వార్త పతాక స్థాయిలో రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లింది. వ్యవసాయ కమిషన్ రాకతో ఈ అంశంలో మరింత వేగం పెరిగింది. బహుళ జాతి కంపెనీల ప్రతినిధులతో కలెక్టర్ సమావేశం నిర్వహించడంతో ఈ కథ కీలక మలుపు తిరిగింది. మొదటినుండి ఒంటెద్దు పోకడ పోతున్న సీజెంటా, మాన్సెంట, హైటెక్, బేయర్ లాంటి బహుళ జాతి విత్తనోత్పత్తి కంపెనీల ఆర్గనైజర్లు..




- చర్చలతో కలెక్టర్ ముందు మోకరిల్లిన ఆర్గనైజర్లు...
- ఒక్కొక్క ఎకరానికి 90వేలు ఇచ్చేలా ఒప్పందం...
- ఆర్గనైజర్లపై పిడియాక్టు,క్రిమినల్ కేసులు పెట్టడంలో జాప్యం ఎందుకో...
- నేడు జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యులు రాక...
- మొక్కజొన్న విత్తనాల ఆర్గనైజర్ల గుండెల్లో కాక...
- ఆర్గనైజర్ల దందాపై ప్రభాత వార్త పతాక స్థాయి అక్షర పోరాటం...
- ప్రభుత్వాన్ని కదిలించిన ప్రభాత వార్త కి ప్రశంసల వెల్లువ...
- ఆదివాసి నవ నిర్మాణ సేన పోరాటంతో రైతులకు దక్కనున్న నష్టపరిహార ఫలం...
- వ్యవసాయ శాఖ మంత్రి ఆశీస్సుల కోసం బిఆర్ఎస్ నేత జివర్తి పాకులాట...



# ఆకాల వర్షంతో అతలాకుతలం..

- తడిసిన మిర్చి, పత్తి పంట
- పలు జిల్లాల్లో మోస్తరు వర్షం
- బార్లీ, పొగాకు, మిర్చి రైతులకు నష్టం
- మంత్రి తుమ్మల కీలక ఆదేశాలు

**హన్మకొండ బ్యూరో, ఏప్రిల్ 04, ప్రభాత వార్త:** ఉమ్మడి వరంగల్ జిల్లాలో ఒక్కసారిగా మారిన వాతావరణ మార్పులు రైతులను ఆందోళనకు గురిచేస్తున్నాయి. కొద్ది రోజులుగా భూగర్భ జలాలు అడుగంటి పంటలు ఎండుతుండడంపై రైతులు అందోళన చెందుతున్న తరుణంలో ఇప్పుడు అకాల వర్షాలు మరింత కలవరపాటుకు గురిచేస్తున్నాయి. గురువారం సాయంత్రం పలుచోట్ల స్వల్పంగా వర్షం కురిసినప్పటికీ, శుక్రవారం మాత్రం జిల్లా వ్యాప్తంగా దంచికొట్టింది. అయితే గురువారం కురిసిన వర్షాలకు ఎలాంటి నష్టం జరగకపోయినప్పటికీ వర్షాలు కొనసాగితే మాత్రం రైతులు ఇబ్బందికరమైన పరిస్థితులు ఎదుర్కొనే అవకాశాలు ఉన్నాయని అధికారులు అంచనా వేశారు. అయితే అనుకున్నట్లుగానే గురువారం సాయంత్రం నుంచి ఏకతాటిగా వర్షాలు పడుతునే ఉన్నాయి.

వివరాలు 2లో

## సన్న బియ్యం పంపిణీ చేయడం చారిత్రాత్మకం

- సన్నబియ్యం పంపిణీలో దేశంలోనే మొదటి రాష్ట్రం తెలంగాణ
- రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రివర్యులు శ్రీధర్‌బాబు
- కాటారంలో సన్నబియ్యం పంపిణీలో పాల్గొన్న మంత్రి



16 లో..

# మైనర్ గిరిజన బాలికపై అత్యాచార యత్నం..

- పొట్టకూటి కోసం వలస వచ్చిన గిరిజన బాలిక...
- గిరిజన బాలికపై కామంతో కన్నేసిన కామాంధుడు...
- నిందితుడిపై పోక్సో కేసు నమోదు..



2 లో..

# ఆర్గనైజర్ల మెడలు వంచిన కలెక్టర్...

మొదటిపేజీ తరువాయి

జిల్లా కలెక్టర్ కన్నెర్రతో ఒక్కొక్క రైతుకు ఎకరానికి 90 వేల రూపాయలు నష్టపరిహారం చెల్లించేందుకు అంగీకరించారు.

**పంట నష్టపరిహారం నేరుగా రైతుల ఖాతాలలోకేనా...?**

ప్రభుత్వ జోక్యంతో విచారణ వేగవంతం చేసిన జిల్లా కలెక్టర్ ఆర్గనైజర్ల మెడలు వంచిన సంగతి తెలిసిందే.బహుళ జాతి విత్తనోత్పత్తి కంపెనీల ప్రతినిధులు జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్, అడిషనల్ కలెక్టర్ మహేందర్.జి, ఆర్డిఓ వెంకటేష్, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి సురేష్ కుమార్ ఆధ్వర్యంలో విదేశీ బహుళ జాతి మొక్కజొన్న విత్తనోత్పత్తి సాగుతో నష్టపోయిన ఆదివాసి రైతులకు పరిహారం ఇప్పించేందుకు చేస్తున్న ప్రయత్నం ఒక రూపానికి వచ్చింది. విత్తనోత్పత్తి సాగుతో నష్టపోయిన రైతుల వాంగ్మూలం సేకరించిన జిల్లా అధికార యంత్రాంగం నష్ట తీవ్రతపై ఒక అంచనాకి వచ్చారు.ఒక సమగ్ర నివేదిక తయారుచేసి ఆ నివేదిక ప్రకారం రైతులకు పరిహారం ఇప్పించాలని నిర్ణయానికి వచ్చినట్లు తెలుస్తోంది.ఈ ఇతర కంపెనీ ద్వారా వచ్చే పరిహారం రైతులకు నేరుగా అందజేస్తారా, లేక చెక్కుల రూపంలో ఇస్తారా మొక్కజొన్న విత్తన కంపెనీలు ఇస్తారా అనేది తేలాల్సి ఉంది.ఆర్గనైజర్ల కబంధ హస్తాలలో మరికొంత మంది రైతులు నష్టపోయినా కూడా,ఆర్గనైజర్ ల బెదిరింపులతో మౌనంగా ఉన్న రైతులు నేడు 90వేలు నష్టపరిహారం చెల్లించేందుకు కంపెనీలు ముందుకు రావటంతో దిక్కుతోచని స్థితిలో ఉన్నారు.జిల్లా అధికారులకి తమ గోడు వెల్లబోసుకోవటానికి సిద్ధ పడుతున్నారని సమాచారం.

**ఆర్గనైజర్ల దందాపై ప్రభాత వార్త పతాక స్థాయి అక్షర పోరాటం...**

మన్యంలో మాయమాటలు చెప్పి అమాయక ఆదివాసి రైతులను మభ్యపెట్టి, వారి ఆర్థిక అవసరాలనే పెట్టుబడిగా మలుచుకుని అనేక సంవత్సరాలుగా మన్యంలో మకుటం లేని మహారాజు చలామణి అవుతున్న గిరిజనేతర ఆర్గనైజర్ల గుండెల్లో గుబులు రేపిన ప్రభాత వార్త పతాక స్థాయి అక్షర పోరాటానికి ప్రభుత్వం,జిల్లా అధికార యంత్రాంగం సలాం కొట్టింది. ఏజెన్సీలో మొక్కజొన్న విత్తనోత్పత్తి సాగు దందాలో బలి పశువులుగా మారిన గిరిజన రైతుల బతుకు చిత్రాన్ని తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ కి, తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కి, తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ, రైతు సంక్షేమ శాఖ చైర్మన్ కోదండ రెడ్డి కి సైతం చేరేలా ప్రభాత వార్త చేసిన కృషి మరువలేనిదని మన్యంప్రాంత రైతులు కొనియాడుతున్నారు.

**ఆర్గనైజర్ల పై పిడియాక్టు కేసులు పెట్టడంలో జాప్యం ఎందుకో...**

ఆర్గనైజర్ల ఆగడాలపై ములుగు జిల్లా కలెక్టర్ సీరియస్ గా ఉన్నట్లు తెలుస్తుంది.రైతుల నష్ట పరిహారం ఇవ్వాలని పలుదపాలుగా సమావేశాలు పెట్టిన విషయం పాఠకులకు విదితమే.కాని సింజెంట ఆర్గనైజరు మిగతా ఆర్గనైజర్లతో ఒక నకిలీ విత్తన మాఫియా ముఠాగా మార్చుకొని జిల్లా అధికారులను బురడి కొట్టించేలా..ఒక పక్కా ప్రకారం ఆచితూచి అడుగు వేస్తున్నట్టు సమాచారం. విత్తనోత్పత్తి పేరుతో ఆదివాసి రైతులను ఆత్మహత్య చేసుకునే దిశగా కారకులైన మొక్కజొన్న విత్తనోత్పత్తి ఆర్గనైజర్లపై పిడి యాక్ట్, క్రిమినల్ కేసుల నమోదు చేయడానికి జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యులు జాటోత్ హుస్సేన్ నాయక్ ఆదేశాలు ఇస్తే అయిన జిల్లా అధికార యంత్రాంగం ఆర్గనైజర్లపై చర్యలు చేపడతారా, లేదా అని ఆదివాసి రైతాంగం ప్రశ్నిస్తున్నారు.

**జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యులు జాటోత్ హుస్సేన్ నాయక్ రాక...**

**మొక్కజొన్న విత్తనాల ఆర్గనైజర్ల గుండెల్లో కాక...**



జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యులు జాటోత్ హుస్సేన్ నాయక్ మొక్కజొన్న విత్తనోత్పత్తి సాగుచేసి, ఆర్థికంగా అప్పుల పాలై ఆత్మహత్య చేసుకున్న రైతు కుటుంబాలను పరామర్శించడానికి జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యులు జాటోత్ హుస్సేన్ నాయక్ నేడు వాజేడు వెంకటాపురం మండలంలో పర్యటించనున్నారన్న వార్త మొక్కజొన్న విత్తనాల ఆర్గనైజర్ల గుండెల్లో కాక రేపుతోంది. గడచిన రెండు నెలలుగా కంటిమీద కునుకు లేకుండా గడుపుతున్న ఈ గిరిజనేతర ప్రభుత్వ యంత్రాంగాన్ని ముప్పు తిప్పలు పెడుతున్నారు.

ఓ వ్యవసాయ శాఖ మంత్రి తమ వాడే అని విర్రవీగిన ఆర్గనైజర్లు ఎస్టీ కమిషన్ రాకతో ముందు ముందు ఇంకేం జరగబోతుందో అని తమ భవిష్యత్తుపై చీకటి అలుముకోబోతోందా అని తీవ్ర మదనపడుతున్నట్లు సమాచారం. ఆదివాసి నవ నిర్మాణ సేన పోరాటంతో ఏజెన్సీ ప్రాంతంలో మొక్కజొన్న విత్తనోత్పత్తి రైతులకు దక్కనున్న నష్టపరిహార ఫలం పై బాధిత రైతులు ఎదురుచూస్తున్నారు.

జిల్లా అధికార యంత్రాంగం మొక్కజొన్న విత్తనోత్పత్తి ఆర్గనైజర్ల ఆగడాలపై విచారణ వేగవంతం చేయడం ఇప్పటికే ఇద్దరు ఆర్గనైజర్ కేసులు నమోదు అయ్యాయి.ఈ ఘటనకు సంబంధించి ఇప్పటికే పరారీలో ఉన్న ఆర్గనైజర్ జివర్తి టీం రాజధానిలో తలదాచుకున్నట్లు వినికిడి. ఈ క్రమంలో టిఆర్ఎస్ నాయకుడు జివర్తి టీం వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆశీస్సుల కోసం పాకులాడుతున్నట్లు విశ్వసనీయ సమాచారం.

# పంట నష్టపోయిన ప్రతి రైతును ఆదుకుంటా...

అకాల వర్షానికి కుదిరిల్లైన రైతులను పరామర్శ


నష్టపోయిన పంటకి అంచనా వేయాలని అధికారులకు ఆదేశం


అకాల వర్షం వల్ల తడిసిన ప్రతి గింజను ప్రభుత్వమే కొనుగోలు చేస్తుంది

రైతులకు భరోసా ఇచ్చిన మంత్రి సీతక్క

**గోవిందరావుపేట ప్రభాతవార్త :**

శుక్రవారం అకాల వర్షంతో పంట నష్టపోయిన ప్రతి రైతును ఆదుకుంటామని, వర్షం వలన తడిసిన ప్రతి గింజలు ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని, నష్టమైన పంటకి అంచనా వేయాలని అధికారులకు మంత్రి సీతక్క. ఆదేశాలు జారీ చేశారు. మండలంలోని అమృతండా, లక్ష్మీపూర్, కర్లపల్లి చంద్రుతండా గ్రామాల్లో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పాలడుగు వెంకటకృష్ణ ఆధ్వర్యంలో అకాల వడగండ్ల వర్షం వలన నష్టపోయిన పంటపొలాలను తెలంగాణ రాష్ట్ర పంచాయితీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా మరియు శిశు సంక్షేమ శాఖా మాత్యులు దనసరి అనసూయ సీతక్క పరిశీలించి అకస్మాత్తుగా కురిసిన వడగండ్ల వర్షానికి కోతకు వచ్చిన వరి ధాన్యం రాలిపోయి నీటి పాలు అయింది. అని వెంటనే పంట నష్టాన్ని అంచనా వేసి నివేదిక ఇవ్వాలని అధికారులను కోరారు. అలాగే వెంటనే వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావుకి ఫోన్ చేసి జరిగిన పంట నష్టాన్ని వివరించి నష్టపరిహారం ఇవ్వాలని కోరగా తక్షణమే నాగేశ్వర్ రావు కూడా నష్ట పరిహారం ఇస్తామని హామీ ఇచ్చారు.ఈ సందర్భముగా సీతక్క మాట్లాడుతూ, గురువారం సాయంత్ర సమయంలో కురిసిన అకాల వర్షం వలన కోతకు వచ్చిన వరి పంట వడగండ్ల వానకు ధాన్యం రాలిపోయి నీటి పాలు అయింది అని, నీటిపాలు అయిన పంట పొలాలను పరిశీలించి వెంటనే వ్యవసాయ అధికారులకు పంట నష్టం అంచనా వేసి నివేదిక అందించాలని ఆదేశాలు జారీ చేశారు. అలాగే వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కి ఫోన్ చేసి జరిగిన పంట నష్టం గురించి వివరించి తక్షణ నష్టపరిహారం అందించాలని కోరారు. అలాగే రైతులందరికీ కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుంది అని, నష్టపోయిన ప్రతి రైతుకు నష్ట పరిహారం అందిస్తామని, తడిసిన ప్రతి ధాన్యపు గింజను కొనుగోలు చేస్తామని, రైతులకు భరోసా ఆమె కల్పించారు. అమృతండా గ్రామనివాసి బానోత్ సమ్మయ్య అనారోగ్యంతో బాధపడుతున్న కార్యకర్తను పరామర్శించి నేనున్నానని వారి కుటుంబానికి భరోసా కల్పించారు. అదేవిధంగా మొద్దులగూడెం కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు బర్ల సమ్మిరెడ్డి వారి తండ్రి అయినా బర్ల లక్ష్మారెడ్డి గత కొద్ది రోజుల క్రితం మృతిచెందగా, వారి ఇంటికి వెళ్లి పరామర్శించి, వారి కుటుంబ సభ్యులకు నేను అండగా ఉంటానని అని మంత్రి సీతక్క అన్నారు. ఈ కార్యక్రమంలో ములుగు జిల్లా వ్యవసాయ శాఖ అధికారి డి,ఓ.సురేష్ కుమార్, ఏ,వో. జితేందర్ రెడ్డి,మండల తాహసిల్దార్ సృజన్ కుమార్, ఎంపీడీవో జోహార్ రెడ్డి, ఎంపీ ఓ, శరత్ బాబు, ములుగు జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బానోత్ రవిచందర్, టీపీసీసీ సభ్యులు మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ మల్లాది రాంరెడ్డి, కిసాన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు గొల్లపల్లి రాజేందర్ గౌడ్, పిఏసిఎస్ చైర్మన్ పన్నాల ఎల్లారెడ్డి, సూది రెడ్డి జనార్దన్ రెడ్డి,జెట్టి సోమయ్య, భూక్య సుమలత, కొంపెల్లి శ్రీనివాస్ రెడ్డి, కాడబోయిన రవి, గణపాక సుధాకర్,మిర్యాల యాదగిరి రెడ్డి, బద్దం లింగారెడ్డి, గొంది కిరణ్, కొల్లు శ్రీనివాస్ రెడ్డి, జక్కు రణదీప్ గౌడ్, భూక్య రాజు, రస్పుత్ సీతారాం నాయక్, తండా కృష్ణ, తండ రవి,తదితర మండల నాయకులు, యూత్ నాయకులు, మహిళా నాయకులు, అమృత్ తండా, లక్ష్మీపురం, కర్లపల్లి గ్రామాల రైతులు, పాల్గొన్నారు.





# ఆకాల వర్షంతో అతలాకుతలం..

మొదటిపేజీ తరువాయి

**పలు జిల్లాల్లో మోస్తరు వర్షం**

ములుగు జిల్లాలోని వాజేడు, వెంకటాపురం(నూగూరు), మంగపేట, ఏటూరునాగారం, కన్నాయిగూడెం, తాడ్వాయి, గోవిందరావుపేట మండలాల్లో ఈదురు గాలులతో వర్షం కురిసింది. మిర్చి పంట చేతికి వస్తున్న సమయంలో కురిసిన వర్షంతో రైతులు ఆందోళన చెందారు. మిర్చి కల్లాలపై అప్పటికప్పుడు పరదాలు కప్పి జాగ్రత్తలు పాటించినప్పటికి కొంత నష్టం వాటిల్లింది. కొన్ని ప్రాంతాల్లో మొక్కజొన్నతో పాటు వరి పంటలు నేలవాలాయి. బలంగా వీచిన గాలులకు పలు గ్రామాల్లో ఇండ్ల పైకప్పులు లేచిపోయాయి. చెట్లు విరిగిపడ్డాయి. అక్కడక్కడా విద్యుత్ సౌకర్యానికి అంతరాయం కలిగింది. మహబూబాబాద్, కొత్తగూడ, నర్సింహుల పేట, తదితర ప్రాంతాల్లో వాన పడింది. కొన్నిచోట్ల వడగండ్లు పడ్డాయి. బయ్యారం మండలంలోని వెంకట్రాంపురం గ్రామంలోని ఓ ఇంటి వద్ద పిడుగు పడింది. దీంతో కొబ్బరి చెట్టుపై మంటలు చెలరేగాయి.

**బార్లీ పొగాకు రైతుకు భారీ నష్టం**

గురువారం నుంచి కురుస్తున్న అకాల వర్షానికి మండలంలోని మిర్చీ, వరి రైతులతో పాటు కమలాపురం గోదావరి తీరంలో వేసిన బార్లీ, పొగాకు రైతులు తీవ్రంగా నష్టపోయారు. రాత్రి 8 గంటల నుంచి కురిసిన అకాల వర్షం అలాగే దంచి కొట్టడంతో రైతులు తమ పంటలను కాపాడుకోలేని పరిస్థితి ఏర్పడింది. దీంతో కల్లాల్లో ఆరబోసిన మిర్చీ, ధాన్యం పంటలపై పరదాలు కూడా కప్పుకో వడానికి వీలులేకుండా అకాలంగా కురిసిన వర్షంతో పంటలు తడిసిపోయాయి.

**మంత్రి తుమ్మల కీలక ఆదేశాలు**

తెలంగాణలోని పలు జిల్లాల్లో అకాల వర్షాలు, ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు పంటలను దెబ్బతీశాయని అధికారులు శుక్రవారం తెలిపారు. వ్యవసాయ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అధికారులను పొలాలను సందర్శించి వర్షాల వల్ల జరిగిన నష్టంపై నివేదికలు సమర్పించాలని ఆదేశించారు. మార్కెట్ యార్డులకు రైతులు అమ్మకానికి తెచ్చిన ఉత్పత్తులను రక్షించడానికి అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని మార్కెటింగ్ శాఖను కోరారు. సేకరించిన నిల్వలను వెంటనే గిడ్డంగులకు తరలించాలని కూడా అధికారులను కోరారు.

# మైనర్ గిరిజన బాలికపై అత్యాచార యత్నం..

**ములుగు జిల్లా క్రైమ్(వెంకటాపురం) ప్రభాత వార్త:**

ములుగు జిల్లా వెంకటాపురం (నూగురు) మండలంలో దారుణం జరిగింది. పొట్టకూటి కోసం వలస వచ్చిన మైనర్ గిరిజన బాలికపై అత్యాచార ప్రయత్నం జరిగింది. విషయం పూర్వాపరాలలోకి వెళితే బీజాపూర్ జిల్లా బైరంగడి గ్రామానికి చెందిన వలస కూలీలతో పాటు మైనర్ బాలిక (13) వెంకటాపురం మండలం, బెస్తగూడెం గ్రామానికి చెందిన ఒక రైతుకు వలస కూలీగా వచ్చినది. ఈ క్రమంలో ఆదివారం సాయంత్రం (31 మార్చి 2025) 6 గంటల సమయంలో స్థానికంగా ఉన్న కిరాణాషాపుకు నిత్యావసర వస్తువులుకొనుగోలుకి వెళ్తుంటే రామెళ్ళ.రాజశేఖర్ అనే వ్యక్తి దారి మధ్యలో తారసపడి తన ద్విచక్ర వాహనంపై ఎక్కించు కున్నాడని బాధిత బాలిక పోలీస్ స్టేషన్ వారికి ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొంది. మైనర్ బాలికను తన ద్విచక్ర వాహనంపై ఎక్కించుకున్న తరువాత తన వాహనాన్ని దారి మళ్లించిన విషయం గ్రహించిన బాలిక ద్విచక్ర వాహనం నుండి కిందికి దూకినట్టు ఫిర్యాదులో తెలిపింది.తను అరిచి కేకలు పెడుతుంటే తనపై అత్యాచా రానికి ప్రయత్నించాడని తెలిపింది.ఈ ఘటనలో తను ఆ కామాంధుడి నుండి తప్పించుకొని బయటపడినట్లు పోలీస్ స్టేషన్లో చేసిన ఫిర్యాదు ఆధారంగా తెలిపింది.ఈ ఘటనకు సంబంధించిన వివరాలు ఎస్సై కొప్పుల.తిరుపతి వెల్లడించారు.

# అక్రమాలు.. భూకబ్జాలతో ఎదిగిన వ్యక్తి పల్లా..

ఎమ్మెల్సీ గా చేసిన అభివృద్ధి ఏమిటో చెప్పగలవా..?

డీసీసీ జిల్లా అధ్యక్షుడు కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి

**ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :**

అవినీతి అక్రమాలకు, భూకబ్జాలకు ఎదిగిన పల్లా రాజేశ్వర్‌రెడ్డి అక్రమమైన దొంగ ఓట్లతో గెలిచిన అభ్యర్థివి నువ్వు ఎమ్మెల్యే కడియం శ్రీహరిపై చేసిన వ్యాఖ్యలు సిగ్గుచేటు అని జనగామ డీసీసీ అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి విమర్శించారు. శుక్రవారం జనగామ జిల్లాకాంగ్రెస్‌పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో డీసీసీ అధ్యక్షులు కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి మాట్లాడు తూ అభివృద్ధి అంటే ఏమిటో 15నెలలోనే చేసి చూపిస్తున్న వ్యక్తి ఎమ్మెల్యే కడియం శ్రీహరి అని, వారిని విమర్శించేముందు నీ గురించి నువ్వు తెలుసుకోవాలని, జనగామ నియోజకవర్గంలో ఏమి అభివృద్ధి చేస్తున్నావు జనగామ ప్రజలను అడిగితే తెలుస్తుందని స్థానిక ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డిని విమర్శించారు. పదిహేనేళ్లుగా ఎమ్మెల్యేగా ఉండి స్టేషన్‌ఘన్‌పూర్‌ను అక్రమాలకు అడ్డాగా కబ్జాలకు వేదికగా పదువులు అమ్ముకునే వ్యక్తి రాజయ్యను పక్కనే కూర్చోబెట్టుకుని ఇలాంటి మాట్లాడ డం సిగ్గుచేటన్నారు. స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గం కొరకు సీఎంను ఒప్పించి రూ.800కోట్లతో అభివృద్ధి పనులకు జీవోలు తెచ్చి పనులకు శంకుస్థాపనలు చేస్తే ఒక్కపైసా కూడా తేలేదు అనడంలో మీ ఉద్దేశం కనపడుతుందన్నారు. చరిత్రలో ఆదర్శంగా నిలిచిన వ్యక్తి చేసిన పనులను చరిత్ర గుర్తుకు పెట్టుకుంటుందని, అసలు పనులే జరగలేదని చెపుతున్న పల్లా స్టేషన్‌ఘన్‌పూర్‌లో బహిరంగ చర్చకు సిద్ధమా అని సవాల్ విసిరారు. నిత్యం నియోజకవర్గ అభివృద్ధి కోసం పాటుపడే వ్యక్తి కడియం శ్రీహరి అని, తెలంగాణ వ్యతిరేక శక్తిగా ఎదిగిన పల్లా రాజేశ్వర్‌రెడ్డి ఈరోజు తెలంగాణపట్ల నక్కజిత్తుల మాటలు చెప్పడం సబబు కాదన్నారు. ప్రజా వ్యతిరేక విధానాలు అమలు చేసి నువ్వు ప్రజానాయకుడిని విమర్శించే హక్కు నీకులేదన్నారు. సమావేశంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ రాంబాబు, జిల్లా ఉపాధ్యక్షులు లింగాల జగదీష్‌చంద్రారెడ్డి, నామాల బుచ్చయ్య, మహేందర్‌రెడ్డి, చెంచారపు. బుచ్చిరెడ్డి, లోనె. శ్రవణ్, మినుముల. వెంకట్‌రెడ్డి, ప్రవీణ్ పాల్గొన్నారు.

# జేఎన్ఎస్ ఇండోర్ గ్రౌండ్స్ లో బాలికల స్వీయ రక్షణ శిక్షణ శిబిరం

**ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి ఆధ్వర్యంలో గూడూరు సుధాకర్ ( బ్రూస్లీ) యూఎస్ఏ పర్యవేక్షణలోముఖ్యఅతిథిగా పాల్గొన్న జిల్లా కలెక్టర్ ప్రావీణ్య, ,అజీజ్ ఖాన్ , వెంకట్రాంరెడ్డి**

ప్రభాతవార్త సుబేదారి:

హనుమకొండ జేఎన్ఎస్ ఇండోర్ గ్రౌండ్స్ లోని లాంటి న్యూస్ మైదానంలో వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి గారి ఆధ్వర్యంలో బాలికల స్వీయ రక్షణకై అమెరికాలో స్థిరపడిన ప్రముఖ గ్రాండ్ మాస్టర్ గూడూరు సుధాకర్ ( బ్రూస్లీ) పర్యవేక్షణ ఆత్మరక్షణ మెలకువలను నేర్పించారు ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ ఈ సెల్ఫ్ డిఫెన్స్ వల్ల బాలికలు ఏ విధంగా తమను తాము ఎంతటి విపత్కర పరిస్థితుల్లోనైనా తమను తాము స్వీయ రక్షణను చేసుకోవడానికి ఈ సెల్ఫ్ డిఫెన్స్ ఉపయోగపడుతుందన్నారు ఈ కార్యక్రమంలో హనుమకొండ పట్టణంలో గల వివిధ పాఠశాలల నుండి బాలబాలికలు పాల్గొని స్వీయ రక్షణ మెలకువలను నేర్చుకున్నారు వారితో పాటు ఆయా పాఠశాలలకు చెందిన వ్యాయామఉపాధ్యాయులు ,ఉపాధ్యాయులు ,ఎమ్మెల్యే రాజేందర్ రెడ్డి తో పాటు హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావిణ్య కూడా చైర్మన్ వెంకటరామిరెడ్డి, గ్రంథాలయ చైర్మన్, ఒలంపిక్ అసోసియేషన్ ప్రెసిడెంట్ అజిత్ ఖాన్, జిల్లా స్పోర్ట్స్ అధికారి అశోక్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు లక్ష్మణ్ కందుల సృజన్ కరాటే మాస్టర్స్ సంజీవ్ తో పాటు వివిధ క్రీడల కోచ్ లు క్రీడా సంఘాల బాధ్యులు పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు





# జర్నలిస్టులు ఐక్యంగా ముందుకు సాగాలి

**టిడబ్ల్యూ జేఎఫ్ లో చేరిన పలువురు జర్నలిస్టులు**

**పరకాలలో మొదలైన టి డబ్ల్యూ జె ఎఫ్ సభ్యత్వ నమోదు కార్యక్రమం**

ఏప్రిల్ 4, ప్రభాతవార్త హన్మకొండ టౌన్ :

జర్నలిస్టులు ఐక్యంగా ముందుకు సాగాలని టిడబ్ల్యుజెఎఫ్ జిల్లా అధ్యక్షులు టి.వి రాజు గౌడ్ పిలుపునిచ్చారు.శుక్రవారం పరకాలలో పనిచేస్తున్న పలువురు జర్నలిస్టులు గూడెల్లి నాగేంద్ర ఆద్వర్యంలో టిడబ్ల్యుజెఎఫ్ లో చేరారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన టి .వి.రాజు మాట్లాడుతూ ప్రభుత్వాలు ఎన్ని మారిన జర్నలిస్టుల సమస్యలు అగమ్య గోచరంగా మారాయని ఆవేదన వ్యక్తం చేశారు. రోజురోజుకు జర్నలిస్టుల మీద దాడులు దౌర్జన్యాలు పెరిగిపోతున్నాయి అన్నారు. ఇవే కాకుండా జర్నలిస్టులు అక్కడక్కడ అనేక రకాల ఇబ్బందులకు గురి చేస్తున్న సందర్భాలు కూడా ఉంటున్నాయన్నారు. అంతేకాకుండా గత ప్రభుత్వాలు జర్నలిస్టులకు ప్రభుత్వాలు ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా తత్సారం చేస్తున్నాయన్నారు. కొత్తగా వచ్చిన రేవంత్ రెడ్డి ప్రభుత్వం జర్నలిస్టులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలన్నారు. రాష్ట్రంలో జర్నలిస్టు సంక్షేమ కుంటుపడుతుందని రాష్ట్ర ప్రభుత్వాలు జర్నలిస్టు పట్ల నిరక్ష్య ధోరణిని ప్రదర్శిస్తున్నాయన్నారు. జర్నలిస్టులు ఐక్యంగా ముందుకు సాగితేనే సమస్యల పరిష్కారానికి అవకాశం ఉంటుందని జర్నలిస్టులంతా ఐక్యంగా ముందుకు సాగాల్సిన అవసరం ఉందని రాజు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమానికి టిడబ్ల్యూ జే ఎఫ్ నాయకులు, జిల్లా కార్యదర్శి గోపాల్, దామెర రాజేందర్, కోగిల చంద్రమోళి, సత్యం, సందీప్, నాగరాజు, సంతోష్, మనోహర్, రవికుమార్, తదితరులు పాల్గొన్నారు.




# నేరాల నియంత్రణకై విజుబుల్ పోలీసింగ్ అవసరం.

## వరంగల్ సిపి సన్‌ప్రీత్ సింగ్.

శాయంపేట, ఏప్రిల్ 4,(ప్రభాతవార్త)

నేరాల నియంత్రణకై విజిబుల్ పోసింగ్ అవసరమని నిరంతరం పోలీసులు పెట్రోలింగ్ నిర్వహించాలని వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ అన్నారు. ఇటీవల వరంగల్ పోలీస్ కమిషనర్గా బాధ్యతలు చేపట్టిన సన్‌ప్రీత్ సింగ్ తోలిసారిగా శుక్రవారం శాయంపేట పోలీస్ స్టేషన్ ను సందర్శించారు.ఈ మేరకు పోలీస్ కమిషనర్ ముందుగా పోలీస్ స్టేషన్ పరిసరాలు, సీసీ కెమెరాలను సన్నిహిత సిబ్బంది పనితీరును పరిశీలించారు.పోలీస్ స్టేషన్ పరిధిలో నిరంతర ముందస్తు సమాచారాన్ని సేకరించడంతోపాటు పోలీస్ స్టేషన్ పరిధిలో అనుమానితుల సమాచారాన్ని పరిశీలించడంతోపాటు పెండింగ్లో తీవ్రమైన నేరాల సి డి ఫైల్స్ ను సుస్థిర చోరీలు,ఐ టీ కేసుల స్థితి గతులపై ఎప్పటికప్పుడు పరిశీలించు కోవాలన్నారు. స్టేషన్ పరిధిలో విధులు నిర్వహిస్తున్న పోలీస్ అధికారులు,సిబ్బంది వివరాలను సంబంధిత పోలీస్ అధికారులను అడిగి తెలుసుకోవడంతో పాటు అత్యధికంగా సర్కిల్ పరిధిలో ఎలాంటి నేరాలు నమోదవుతాయి, స్టేషన్ పరిధిలో ఎన్నిసెక్టార్లు వున్నాయి, సెక్టార్‌వారిగా పోలీస్ సిబ్బంది పనితీరు,బ్లూకోల్ట్స్ సిబ్బంది పనితీరు వారి పరిధిలోని రౌడీ షీటర్లు, అనుమానితుల ప్రస్తుత స్థితి గతులపై సంబంధిత సెక్టార్ సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు.నేరాల నియంత్రణకై విజుబుల్ పోలీసింగ్ అవసరమని, నిరంతం పోలీసులు పెట్రోలింగ్ నిర్వహించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ఈస్ట్ జోన్ డీసీపీ అంకిత్ కుమార్, పరకాల ఏసీపీ సతీష్ బాబు, పరకాల రూలర్ సిఐ సర్కిల్ ఇన్స్ స్పెక్టర్ పి.రంజిత్ రావు, ఎస్సై జక్కుల పరమేశ్వర్,దామెర ఎస్సై కొంక అశోక్ పాల్గొన్నారు.



# బాధిత కుటుంబాలకు ఎమ్మెల్యే పరామర్శ

కేసముద్రం, ఏప్రిల్ 4, ప్రభాతవార్త

మండలంలో ఇటీవల మృతి చెందిన వారి కుటుంబాలను మహబూబాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళీనాయక్ శుక్రవారం పరామర్శించారు. మృతుల చిత్రపటాల వద్ద పూలు చల్లి నివాళులర్పించారు. మండలంలోని అమీనాపురం గ్రామానికి చెందిన చిలుక సంధ్యారెడ్డి, ఇంటికన్నె గ్రామానికి చెందిన భూక్య రమేష్‌లు ఇటీవల మృతి చెందగా వారి కుటుంబ సభ్యులను ఎమ్మెల్యే పరామర్శించారు. మృతుల కుటుంబాలను తమ ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకుంటుందని హామీ ఇచ్చారు. ఎమ్మెల్యే వెంట డిసిసి ప్రసిడెంట్ జన్నారెడ్డి భరత్‌చందర్‌రెడ్డి, ఎఎంసి చైర్మన్ గంట సంజీవరెడ్డి, డిసిసి ఉపాధ్యక్షుడు అంబటి మహేందర్‌రెడ్డి, పార్టీ మండల అధ్యక్షుడు అల్లం నాగేశ్వర్‌రావు, మాజీ జెడ్పీటీసి బండారు వెంకన్న, మాజీ టిపిసిసి సభ్యుడు దస్రునాయక్, బండారు దయాకర్‌లతో పాటు పలువురు ఆ పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.



## నేరాలు-దారుణాలు

# విద్యుద్ఘాతంతో దుక్కిటెద్దులు మృతి

గూడూరు, ఏప్రిల్ 4, ప్రభాతవార్త

విద్యుద్ఘాతానికి గురై రెండు దుక్కిటెద్దులు మృతి చెందిన విశాద సంఘటన మండలంలోని పడమటితండా శివారు బీరన్నతండాలో జరిగింది. తండావాసులు తెలిపిన ప్రకారం వివరాలిలా ఉన్నాయి. తండాకు చెందిన తేజావత్ రాంచందర్ అనే రైతు తనకున్న రెండు దుక్కిటెద్దులను మేతకై తోలుకొని వెళ్లి తిరిగి ఇంటికి వస్తున్న క్రమంలో రోడ్డు పక్కనే ఉన్న విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ వద్ద దుక్కిటెద్దులు విద్యుద్ఘాతానికి గురై అక్కడికక్కడే మృతి చెందాయని తెలిపారు. వాటితో పాటు ఉన్న రాంచందర్ కూడా తృటిలో ఈ ప్రమాదం నుండి తప్పించుకున్నాడని తండావాసులు తెలిపారు. మృతి చెందిన దుక్కిటెద్దుల విలువ రూ. లక్ష రుపాయల వరకు ఉంటుందని అన్నారు. కాగా తమకు ఆధారంగా ఉన్న దుక్కిటెద్దులు మృతి చెందడంతో ఆ రైతు కుటుంబం కన్నీరుమున్నీరుగా విలిపించింది. ఇదిలా ఉండగా విద్యుత్‌శాఖ వారి నిర్లక్ష్యం కారణంగానే నేడు దుక్కిటెద్దులు విద్యుద్ఘాతానికి గురై మృతి చెందాయని ఎల్‌హెచ్‌పిఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రసిడెంట్ అజ్మీర వెంకట్‌నాయక్ ఆరోపించారు. బీరన్నతండాలో రోడ్డు పక్కనే ఉన్న విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ వల్ల ప్రమాదం పొంచి ఉందని ఎఇకి, లైన్‌మన్‌కు పలుమార్లు తెలిపినప్పటికీ పట్టించుకోలేదన్నారు. ఇప్పటికైనా ఈ ట్రాన్స్‌ఫార్మర్ వద్ద ప్రమాదాలు జరగకుండా తగిన ఏర్పాట్లు చేయాలని అన్నారు. కాడెద్దులు కోల్పోయిన రైతు రాంచదర్‌కు నష్టపరిహారం అందించాలని ఆయన డిమాండ్ చేసారు.



# గిరిజన గ్రామాలకు హుసేన్‌నాయక్ సమస్యలపై సమీక్ష

## వాటర్‌ప్లాంట్ల మెటీరియల్ అందజేత

గూడూరు, ఏప్రిల్ 4, ప్రభాతవార్త

మండలంలోని మట్టెవాడ శివారు మారుమూల అటవీ ప్రాంతంలో ఉన్న నేలవంచ గ్రామంతో పాటు ఊట్ల గిరిజన గ్రామాలను జాతీయ ఎస్టీ కమీషన్ సభ్యుడు జాటోతు హుసేన్‌నాయక్ శుక్రవారం సాయంత్రం సందర్శించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో నెలకొని ఉన్న సమస్యలపై సమీక్షించారు. గిరిజనులతో మాట్లాడి వారి సమస్యల గురించి అడిగి తెలుసుకున్నారు. నేలవంచ గ్రామానికి విద్యుత్ లైన్, రోడ్డు నిర్మాణాలకు సంబంధించి అటవీశాఖ అనుమతుల గురించి సంబంధిత అధికారులతో చర్చించారు. ఈ గ్రామంలో సెల్‌ఫోన్ సిగ్నల్స్ అందుబాటులో ఉండని క్రమంలో ఆ సమస్య పరిష్కారం కొరకు కూడా తీసుకోవాల్సిన చర్యల గురించి మాట్లాడారు. గ్రామంలో నెలకొని ఉన్న సమస్యలన్నింటికి త్వరలో పరిష్కారం లభించే విధంగా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. కాగా ఊట్ల గ్రామంలో గ్రామపంచాయతి భవనం నిర్మాణానికి అటవీశాఖ అభ్యంతరాలపై మాట్లాడారు. ఈ భవన నిర్మాణం అటవీశాఖ స్థలంలోనే నిర్మిస్తున్నారని అభ్యంతరం తెలపడంతో ప్రారంభ దశలోనే నిర్మాణం నిలిపివేసారు. భవన నిర్మాణానికి అటవీశాఖ అనుమతించాలని హుసేన్‌నాయక్ కోరారు. ఈ సందర్భంగా హుసేన్‌నాయక్ సహకారంతో నెలవంచ, ఊట్ల గ్రామాల్లో మినరల్ వాటర్‌ప్లాంట్ల ఏర్పాటు కొరకు అవసరమైన సామాగ్రిని గ్రామాలకు తరలించారు. ఈ పర్యటనలో డిఎఫ్ఓ విశాల్, విద్యుత్ ఎస్ఇ నరేష్, డిఇఇ విజయ్, డిటి కోమలతో పాటు పలువురు సంబంధిత అధికారులు, బిజెపి నాయకులు పాల్గొన్నారు.



# కాటారం వార్త

## రాజ్యాంగ పరిరక్షణకు కాంగ్రెస్ ప్రభుత్వం కృషి

**-ట్రేడ్ కార్పొరేషన్ చైర్మన్**

**ఐత ప్రకాష్ రెడ్డి**

**-గ్రామాల్లో కొనసాగిన**

**కాంగ్రెస్ పాదయాత్ర**

*కాటారం, ఏప్రిల్ 4, ప్రభాతవార్త*



రాజ్యాంగ పరిరక్షణకు కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందని రాష్ట్ర ట్రేడ్ ప్రమోషన్ కార్పొరేషన్ చైర్మన్, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు ఐత ప్రకాష్ రెడ్డి అన్నారు. శుక్రవారం కాటారం మండలంలోని కొత్తపల్లి, బస్వాపూర్(మేడిపల్లి) గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వేమునూరి ప్రభాకర్ రెడ్డి ఆధ్వర్యంలో జై బాపు, జై భీం, జై సంవిధాన్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా ఐత ప్రకాష్ రెడ్డి ముఖ్య అతిధిగా హాజరై మాట్లాడారు. ఏఐసీసీ, టీపీసీసీ, రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రివర్యులు దుద్దిళ్ల శ్రీధర్‌బాబు ఆదేశాల మేరకు గ్రామాల్లో కాంగ్రెస్ పాదయాత్రలు నిర్వహిస్తూ ప్రజల్లో భారత రాజ్యాంగం పట్ల అవగాహన కల్పించడం జరుగుతుందని తెలిపారు.జై బాపు, జై భీం, జై సంవిధాన్ అభియాన్ సందేశంను ప్రజలకు వివరించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వేమునూరి ప్రభాకర్ రెడ్డి, గ్రామశాఖ అధ్యక్షులు సదానందం, గణపురం మాజీ ఎంపిపి రవి, మహిళా కాంగ్రెస్ మండల అధ్యక్షురాలు, మాజీ ఎంపిటీసీ జాడీ మహేశ్వరి-రమేష్, యూత్ కాంగ్రెస్ మంథని నియోజకవర్గ అధ్యక్షులు చీమల సందీప్, యూత్ కాంగ్రెస్ కాటారం మండల అధ్యక్షులు చీటూరి మహేష్ గౌడ్, యూత్ కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు అశోక్, మండల ఇంచార్జ్ చోటేమియా, నాయకులు రమేష్ రెడ్డి, కొట్టే ప్రభాకర్, కామిడి వెంకటరెడ్డి, చీమల రాజు, సుందిళ్ల ప్రభుదాస్, చిరంజీవి, వినోద్, రాజేష్, ఎస్సీ, ఎస్టీసెల్ నాయకులు, కాంగ్రెస్ పార్టీ అన్ని విభాగాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## రాజ్యాంగంపై ప్రజల్లో అవగాహన పెంచడమే కాంగ్రెస్ లక్ష్యం

**-మహాముత్తారం మండల**

**ఇంచార్జ్ పిప్పాల రాజేందర్**

**-2వ రోజు కొనసాగిన కాంగ్రెస్ పాదయాత్రలు**

*మహాముత్తారం, ఏప్రిల్ 4, ప్రభాతవార్త*



ఏఐసీసీ, టీపీసీసీ, రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రివర్యులు దుద్దిళ్ల శ్రీధర్‌బాబు ఆదేశాల మేరకు జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాముత్తారం మండలంలోని నర్సింగాపూర్, మీనాజీపేట, గండికామారం మాలలో జై బాపు, జై భీం, జై సంవిధాన్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా కాంగ్రెస్ నాయకులు పాదయాత్రలు చేపట్టారు. కార్యక్రమాన్ని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పక్కల సడవలి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. మహాముత్తారం మండల ఇంచార్జ్ పిప్పాల రాజేందర్ పాల్గొని గ్రామాల్లో పాదయాత్ర నిర్వహించారు. గ్రామ వీధుల్లో తిరుగుతూ జై బాపు, జై భీం, జై సంవిధాన్ అభియాన్ యొక్క సందేశంను ప్రజలకు వారు వివరించారు. మహాత్మాగాంధీ, అంబేద్కర్ రాజ్యాంగాన్ని గౌరవించుకుందామని అన్నారు. ఈయొక్క మూడు సూత్రాల మీద దేశం మొత్తం కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. కావున జై బాపు, జై భీం, జై సంవిధాన్ అభియాన్ నినాదాన్ని ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని అన్నారు. కార్యక్రమంలో పీసీసీ సభ్యులు బెల్లంకొండ కిష్టయ్య, గ్రామశాఖ అధ్యక్షులు ఎండి ఖయ్యూమ్, సముద్రాల రాజగోపాల్, భాస్కర్, నవరాం నాయక్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు జాటోత్ వంశీ రాజ్, కాంగ్రెస్ పార్టీ మాజీ మండల అధ్యక్షులు లింగమళ్ల దుర్గయ్య, మాజీ సర్పంచ్‌లు లక్కిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, ఓలపు శంకరయ్య, జీసీసీ డైరెక్టర్ రావేని వెంకట్రాజం, నాయకులు పర్వవేణి సమ్మయ్య, గాదె సమ్మయ్య, సుదాటి సుగుణాకర్ రావు, సంధి సుధాకర్ రెడ్డి, మొక్క నర్సయ్య, మోతుకూరి రవి, ముక్కెర రాజు, రాజేంద్రప్రసాద్, సత్యం, నూకల రవి తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాల్లో నీటి ఎద్దడి తలెత్తకుండా చర్యలు

**-మండల పంచాయతీ అధికారి వీరస్వామి**

**-తెనుగువాడలో త్రాగునీటి సమస్యకు పరిష్కారం**

*కాటారం, ఏప్రిల్ 4, ప్రభాతవార్త*

కాటారం మండలంలోని రేగులగూడెం గ్రామ పంచాయతీ పరిధిలోని తెనుగువాడలో గ్రౌండ్ వాటర్ తగ్గడం మూలంగా నీటి సమస్య నెలకొన్నట్లు మండల పంచాయతీ అధికారి పిల్లి వీరస్వామి తెలిపారు. మిషన్ భగీరథ పైప్‌లైన్ ఉన్నప్పటికినీ నీరందడం లేదన్నారు. అక్కడే ఉన్న 1హెచ్‌పి మోటార్ గత రెండు రోజుల క్రితం చెడిపోగా శుక్రవారం కొత్తమోటార్‌ను ఏర్పాటు చేసి సమస్యను పరిష్కరించినట్లు తెలిపారు. మోటార్ ద్వారా వాటర్ సరఫరా జరుగుతున్నప్పటికినీ కూడా గ్రామపంచాయతీ ట్యాంకర్ ద్వారా నీటిని సరఫరా చేయడం ద్వారా నీటి సమస్యని పరిష్కరించడం జరిగిందని తెలిపారు. కార్యక్రమంలో రేగులగూడెం పంచాయతీ కార్యదర్శి క్రిష్ణవేణి, గ్రామ పంచాయతీ సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.



## దరఖాస్తులను మండల కార్యాలయంలో అందజేయాలి

**-మహాముత్తారం ఎంపీడీఓ శ్రీనివాస రావు**

*మహాముత్తారం, ఏప్రిల్ 4, ప్రభాతవార్త*

రాజీవ్ యువ వికాసం కింద ఆన్‌లైన్ చేసుకున్న లబ్దిదారులు దరఖాస్తులు మహాముత్తారం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో, హెల్ప్‌డెస్క్‌లో అందజేయాలని మహాముత్తారం ఎంపీడీఓ శ్రీనివాస రావు శుక్రవారం ప్రకటనలో పేర్కొన్నారు. ఇప్పటి వరకు మండలంలో 700మంది దరఖాస్తు చేసుకోగా కార్యాలయంనకు వచ్చిన దరఖాస్తులు 120మాత్రమేనని అన్నారు. కావున మిగతా మంది లబ్దిదారుల దరఖాస్తులు వెంటనే కార్యాలయంలో అందజేయాలని ఎంపీడీఓ శ్రీనివాస రావు కోరారు.

## డిఎస్‌పి మండల కమిటీ ఎన్నిక

**-అధ్యక్షులుగా కోరాళ్ల శ్యామ్**

**-ప్రధాన కార్యదర్శిగా పంగ మహేష్**

*కాటారం, ఏప్రిల్ 4, ప్రభాతవార్త*





ధర్మ సమాజ్ పార్టీ కాటారం మండల కమిటీని శుక్రవారం కాటారం మండల కేంద్రంలో ధర్మ సమాజ్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు చిట్యాల శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ప్రకటించారు. మండల అధ్యక్షులుగా కోరాళ్ల శ్యామ్, ఉపాధ్యక్షులుగా ఖమ్మంపల్లి రమేష్, ప్రధాన కార్యదర్శిగా పంగ మహేష్, కోశాధికారిగా చిర్ర శ్రీకాంత్, కార్యదర్శులుగా బొల్లి సురేష్, మంతెన రవీందర్, లింగాల రమేష్, మీడియా ఇంచార్జ్‌గా మంతెన రవీందర్‌లను ఎన్నుకున్నట్లు ప్రకటించారు.

## ప్రభుత్వ వైద్యసేవలను సద్వినియోగం చేసుకోవాలి

*గార్ల, ఏప్రిల్4 ప్రభాతవార్త:*



మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలోని వైద్యసేవలను ప్రతిఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని వైద్యులు డాక్టర్ హను మంతరావు సూచించారు. కాలేయ వ్యాధితో బాధపడుతున్న కారెపల్లికి చెందిన వ్యక్తికి చికిత్స అందించడం జరిగిందని తెలిపారు. కాలెయవ్యాధి గ్రస్తుడు పొట్టలో నీరుచేరి ఆయాసపడుతు ఆసుపత్రికి రాగా చేర్చుకొని చికిత్స ప్రారంభించి పొట్టనుండి నీరుతీసి అల్బుమిన్(ప్రొటీన్) ఎక్కించడం జరిగిందని తెలిపారు. ఈకార్యక్రమంలో వైద్యులు డాక్టర్ హనుమంతరావు, వైద్యసిబ్బంది నాగమణి, వినీల, శైలజ, సిబ్బంది, తదితరులున్నారు.

## ఉపాధిహామీ పథకాన్ని నిర్వీర్యం చేయరాదు

*గార్ల, ఏప్రిల్4 ప్రభాతవార్త:*




కేంద్రప్రభుత్వం ఉపాధిహామీకి బడ్జెట్‌లో కోతవిదుస్తు ఉపాధి పథకాన్ని నిర్వర్యం చేయాలని చూడటం సరికాదని ఏఐకెఎంఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి గుజ్జు దేవేందర్ అన్నారు. మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో సూత్రపు మనోహర్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన మండల కార్యవర్గం సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ప్రతియేటా ఉపాధజ హామీకి బడ్జెట్‌లో కోతవిధిస్తు నిర్లక్ష్యం చేస్తు పథకాన్ని రద్దుచేయడం కోసం ప్రయత్నం చేస్తు నిధులను ఉత్పత్తి ఇవ్వని రంగాలకు దారిమల్లిస్తుందని ఆయన ఆరోపించారు. వలసలు నివారించి కూలీలకు పనికల్పించాలని, ఎలాంటి కొలతలు లేకుండా రోజుకూలి 600రూపాయలు ఇస్తు, కుటుంబంలో ప్రతి ఒక్కరికి 200దినాలు పనికల్పించాలని ఆయన డిమాండ్ చేశారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఆరుగ్యారంటీలు అమలు చేయక కాలం గడుపుతు ప్రజల్లో వ్యతిరేకతను పెంచుకుంటుందని సూచించారు. రేషన్‌షాపుల ద్వారా మనిషికి 15కేజీల సన్నం బియ్యం అందించినప్పుడే పేదవాడి కడుపునిండినట్లు అవుతుందన్నారు. మహిళలకు 2500 పెన్షన్, వృద్దులకు 4000రూపాయలు, రాజీవ్ యువవికాస్ పథకం అర్హులందరికి ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో జిల్లా సహాయ కార్యదర్శి సక్రు, మండల సహాయకార్యదర్శి గౌని మల్లేష్, మాన్య, బజారయ్య, మారుతి, శ్రీరాములు, భావ్‌సింగ్, తదితరులున్నారు.

## యువజన కాంగ్రెస్ నాయకులకు అవకాశం కల్పిస్తాం

**-యూత్ కాంగ్రెస్ స్టేట్ జనరల్ సెక్రటరి పెద్దెల్లి తేజస్విప్రకాష్**

*నర్సంపేట, ఏప్రిల్ 4, ప్రభాతవార్త*



రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో యువజన కాంగ్రెస్ నాయకులకు అవకాశం కల్పిస్తామని వరంగల్ రూరల్ జిల్లా ఇంచార్జి, యూత్ కాంగ్రెస్ స్టేట్ జనరల్ సెక్రటరి పెద్దెల్లి తేజస్విప్రకాష్ అన్నారు. శుక్రవారం నర్సంపేట నియోజకవర్గం స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో వరంగల్ జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు కొరివి పరమేష్‌పటేల్ అధ్యక్షతన యువజన కాంగ్రెస్ జిల్లా స్థాయి ఎగ్జిక్యూటివ్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో యువజన కాంగ్రెస్ నాయకులకు, కార్యకర్తలకు అవకాశం కల్పిస్తామని అలాగే యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి కొరకు ప్రభుత్వం చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లి కార్యక్రమాలు నిర్వహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నర్సంపేట నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు తుమ్మలపల్లి సందీప్, మహ్మద్ సలీమ్, మోడెం ఎల్లగౌడ్, పాదిల నరేష్, పురుషోత్తం సురేష్, బొంత రంజిత్ తదితరులు పాల్గొన్నారు.

# యువతకు ఉద్యోగాల కల్పనకే మెగా జాబ్ మేళా
## ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి

పరకాల ఏప్రిల్ 4 (ప్రభాత వార్త)

పరకాల నియోజకవర్గంలో గల గ్రామీణ ప్రాంతంలోని నిరుద్యోగ యువతీ యువకులకు ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకే మెగా జాబ్ మేళాను నిర్వహించినట్లు పరకాల శాసనసభ్యుడు రేవూరి ప్రకాష్ రెడ్డి అన్నారు. శుక్రవారం పరకాల పట్టణ శివారులోని లలిత కన్వెన్షన్ హాల్ లో పరకాల నియోజకవర్గం లోని నిరుద్యోగ యువతీ యువకుల కోసం మెగా జాబ్ మేళాను ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని మంత్రి శ్రీధర్ బాబు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి మాట్లాడుతూ ఉద్యోగం చిన్నదా పెద్దదా అన్న అపోహను యువత పెట్టుకోవద్దని, ఉద్యోగం చేసుకుంటూ వెళ్తే అదే ఆ వ్యక్తులను ఉన్నత స్థితికి తీసుకెళ్తుంది అన్నారు. మెగా జాబ్ మేళాను నిరుద్యోగ యువత రాజకీయాలకు అతీతంగా సద్వినియోగ పరుచుకోవాలన్నారు. మెగా జాబ్ మేళా కు పెద్ద ఎత్తున హాజరైన నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాల ను కల్పించాలనే సంకల్పంతో మెగా జాబ్ మేళా ను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. భవిష్యత్తు లోను ఉద్యోగ, ఉపాధి అవకాశాల ను కల్పిస్తామన్నారు. శిక్షణ పొందిన ప్రతి ఒక్కరికీ ఉపాధి అవకాశాలను అందిపుచ్చుకునేవిధంగా కృషి చేస్తామన్నారు. రాబోయే నాలుగేళ్ల లోనూ ఉద్యోగాలు కల్పిస్తామన్నారు. ఉద్యోగ అవకాశాల కల్పన అనేది నిరంతర ప్రక్రియ అని అన్నారు. నిరుద్యోగ యువత ఆయా గ్రామాలలో ఉద్యోగ ఉపాధి అవకాశాల కోసం తమ పేర్లను నమోదు చేసుకోవాలన్నారు. మెగా జాబ్ మేళా లో వివిధ కంపెనీలు ఐదు వేలకు పైగా ఉద్యోగావకాశాలను కల్పిస్తున్నట్లు చెప్పారు. అనంతరం భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు మాట్లాడుతూ...భూపాలపల్లి లోను ఈ నెల 26వ తేదీన మెగా జాబ్ మేళా ని నిర్వహించనున్నట్లు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం గ్రూప్స్ పరీక్షలు నిర్వహించి ప్రభుత్వ ఉద్యోగాలను భర్తీ చేస్తుందన్నారు. ఈ సందర్భంగా మెగా జాబ్ మేళా లో పాల్గొన్న వివిధ కంపెనీలు అర్హతలను బట్టి ఇంటర్వ్యూలలో ఆఫర్ లెటర్లను మంత్రి శ్రీధర్ బాబు , ఎమ్మెల్యేలు రేవూరి ప్రకాశ్ రెడ్డి, నాయిని రాజేందర్ రెడ్డి, కెఆర్ నాగరాజు, గండ్ర సత్యనారాయణ రావు, జిల్లాల కలెక్టర్లు ప్రావీణ్య, డాక్టర్ సత్య శారదల చేతుల మీదుగా ఎంపికైన అభ్యర్థులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో కుడా ఛైర్మన్ ఐనగాల వెంకట్రాంరెడ్డి, గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ అశ్విని తానాజీ వాకాడే, డీఎఫ్ వో అనూజ్ అగర్వాల్, అదనపు కలెక్టర్లు వెంకట్ రెడ్డి, సంధ్యారాణి, వివిధ శాఖల అధికారులు, వివిధ కంపెనీల ప్రతినిధులు, నిరుద్యోగులు పాల్గొన్నారు.




# కేంద్ర రైల్వే శాఖ మంత్రిని కలిసిన వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య

### వరంగల్ నుండి హైదరాబాద్ వరకు పుష్‌పుల్ రైలు సర్వీసును ప్రారంభించాలని కోరిన ఎంపీ డా.కడియం కావ్య

ప్రభాత వార్తా సుబేదారి:

ప్రయాణికుల సౌకర్యం కొరకు బోగీల సంఖ్యను పెంచాలని కోరిన ఎంపీ. పుష్‌పుల్ రైలు వరంగల్ నుండి ప్రారంభిస్తే వేలాదిమంది ప్రయాణికులకు లబ్ధి చేకూరుతుందన్న ఎంపీప్రస్తుతం కాజీపేటలో ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయాలని అభ్యర్థించిన ఎంపీవరంగల్ ఎంపీ డా. కడియం కావ్య ప్రతిపాదన పట్ల సానుకూలంగా స్పందించిన కేంద్ర రైల్వే మంత్రికేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్విన్ వైష్ణవ్‌ను శుక్రవారం ఢిల్లీలోని ఆయన కార్యాలయంలో వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య మర్యాదపూర్వకంగా కలిసి పలు అంశాలపై వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా పుష్ పుల్ రైలును వరంగల్ నుండి హైదరాబాద్ వరకు నడపాలని వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య కేంద్ర రైల్వే శాఖ మంత్రిని కోరారు. వరంగల్ నుండి నిత్యం వేలాది మంది ప్రయాణికులు విద్యార్థులు, ఉద్యోగులు, రోజువారీ కూలీలు, కార్మికులు వారి ప్రయాణ అవసరాల కోసం రైలు సేవలపై ఆధారపడుతున్నారని పేర్కొన్నారు. ప్రస్తుతం వరంగల్ నుండి హైదరాబాద్ మార్గంలో నడిచే చాలా ఎక్స్‌ప్రెస్ మరియు ప్యాసింజర్ రైళ్లలో



సాధారణ కంపార్ట్‌మెంట్లు కిక్కిరిసి ఉండటంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటారని తెలిపారు. చాలా మంది ప్రయాణికులు రిజర్వ్ చేసిన టిక్కెట్లను కొనుగోలు చేయడం లేదా ఆర్టీసీ బస్సులపై ఆధారపడడంతో ముఖ్యంగా బలహీన వర్గాల ఆర్థికంగా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలియజేశారు. వరంగల్ మరియు హైదరాబాద్ మధ్య పుష్‌పుల్ లోకల్ రైలు సర్వీసును తక్షణమే ప్రారంభించడంతో పాటు ప్రయాణికుల సౌకర్యం కొరకు బోగీల సంఖ్యను పెంచాలని వరంగల్ ఎంపీ డా.కడియం కావ్య అభ్యర్థించారు. మరియు కాజీపేట లోకో రన్నింగ్ డిపో ఉద్యోగులను ఇతర ప్రాంతాలకు తరలిస్తున్నారని, ప్రస్తుతం కాజీపేటలో ఖాళీగా ఉన్న పోస్టుల భర్తీ చేయాలని కేంద్ర రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్ ను వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య కోరారు. ఈ ప్రతిపాదనలపై కేంద్ర మంత్రి అశ్విని వైష్ణవ్ సానుకూలంగా స్పందించినట్లు వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య తెలిపారు.

# రాజ్యాంగ పరిరక్షణ అందరి బాధ్యతగా మారాలి

### ఎమ్మెల్యే నాగరాజు.

హసన్ పర్తి, మార్చి 4, ప్రభాతవార్త.

హసన్ పర్తి మండలం లోని మల్లారెడ్డి పల్లె, కొత్తపల్లి, అర్వపల్లి గ్రామాలలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పో రెడ్డి మహేందర్ రెడ్డి ఆధ్వర్యం లో జై బాపు.జై భీమ్ జై సం విధాన్,రాజ్యాంగ పరిరక్షణ యాత్ర ను దిగ్విజయంగా నిర్వహించారు. యాత్రను ఉద్దేశించి స్థానిక ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు పార్లమెంట్ సాక్షి గా రాజ్యాంగాన్ని అనగదొక్కాలని బిజెపి పార్టీ చూస్తుందన్నారు. రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ ఆలోచనలను కాపాడుకుంటూ జై బాపు,జై భీమ్,జై సంవీదాన్ నినాదంతో ఉద్యమిద్దామని అన్నారు.రాజ్యంగ పరిరక్షణ లో భాగంగా జై బాపు,జై భీమ్,జై సంవిధాన్ నినాదాన్ని ప్రజల్లోకి తీసుకెళ్ళాలనే ఉద్దేశంతో జాతీయ కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు లోకసభ సభ్యుడు రాహుల్ గాంధీ, జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున కార్గే ఆదేశాల మేరకు ఈ యాత్ర చేపట్టినట్లు ఆయన తెలిపాడు. ముందుగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి యాత్రను ప్రారంభి ంచారు. అనంతరం డప్పు వాయిస్తూ రాజ్యాంగాన్ని రక్షి ంచుకోవాలని, అందుకు ప్రతి ఒక్కరు ఉద్యమించాలని సూచించాడు. భారతదేశ రాజ్యాంగం అమలుకి వచ్చి 75 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా రాజ్యాంగ విలువలపై ప్రజల్లో అవగాహన పెంచడంమే లక్ష ్యంగా ఈ కార్యక్రమం జరుగుతుందని,నేడు పేద,బలహీన వర్గాల ప్రజల ఆకాంక్షలు నెరవేరటం లేదని,ప్రధానికి పేద ప్రజల కంటే బడా బాబులు ముఖ్యం అన్నారు.రాజ్యాంగం కేవలం ఒక పుస్తకం కాదు,అంబెద్కర్, గాంధీ, పూలే లాంటి గొప్ప వాళ్ళ ఆలోచనలతో కూడిన ఒక పవిత్ర గ్రంథం అని పేర్కొన్నాడు. గత పది సంవత్సరాలుగా సోషల్ మీడియాను అడ్డం పెట్టుకొని విషం చిమ్ముతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశాడు. ఈ కార్యక్రమంలో హనుమకొండ జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షుడు పింగిలి వెంకట్రాం నరసింహారెడ్డి, ఆత్మకూర్ ఏఎంసి వైస్ ఛైర్మన్ తంగళ్ళపల్లి తిరుపతి, పి ఎస్ సి ఛైర్మన్ బిల్లా ఉదయ రెడ్డి. మేరుగు రాజేష్. డైరెక్టర్లు. పల్లె దయాకర్. గౌరీ రాజిరెడ్డి. మాజీ ఎంపీపీ కేతపాక సునీత,సోషల్ మీడియా ఇన్చార్జ్. పుట్ట తిరుపతి. బిగుళ్ల సురేష్.మహిళా అధ్యక్షురాలు జోరికపుల, మూడు గ్రామాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు.. సాంబయ్య. గాజు కొమరయ్య. మొగిలి. లక్ష్మారెడ్డి.శ్రీనివాస్ రెడ్డి. రామంచ దయాకర్. చంటి రెడ్డి నక్క రవి. ట్టి అన్వర్. నాయకులు , గుండ ప్రభాకర్. పంజాల రాకేష్. మదన్ గౌడ్. పిట్ట భవాని. యుగేందర్ భగత్. గౌడ రాజు.రామరాజు. శంకర్.పెదరాజు ప్రభాకర్,మంద రాజు, చిరంజీవి. రామంచ ప్రభాకర్. కన్నబోయిన కుమార్. భూక్య రాజు , నరేష్ దేవేందర్. యుగేందర్.ప్రజా ప్రతినిధులు, యూత్ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు...






# హైదరాబాదుకు ఊపిరి అందిస్తున్న సెంట్రల్ యూనివర్సిటీ భూములను కాపాడాలి..

### మాజీ ఎమ్మెల్యే వినయ్ భాస్కర్ ముఖ్యఅతిథిగా పాల్గొన్న పర్యావరణ వేత్త ...పిట్టల రవిబాబు

ప్రభాతవార్త సుబేదారి:

తెలంగాణ ప్రభుత్వం గత వారం రోజుల నుండి రాష్ట్రంలోని హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ (బీదిగీ) లో హైదరాబాద్ కు ఊపిరి అందిస్తున్న అడవిని, అడవి జంతువులను, వృక్షాలను, నీటి కుంటలను చట్టవిరుద్ధంగా 400 ఎకరాలను రాత్రికి రాత్రి నాశనం చేయడం దారుణం అని పలువురు పర్యావరణవేత్తలు అన్నారు. హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ కి సంబందించిన 400 ఎకరాల అడవి విధ్వంసం గూర్చి ఓరుగల్లు వైల్డ్ లైఫ్ సొసైటీ ఆధ్వర్యంలో శుక్రవారం రోజున నక్కలగుట్టలోని హరిత హోటల్ నందు చర్చా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మాజీ ప్రభుత్వ చీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్ మాట్లాడుతూ ప్రపంచ స్థాయి ప్రమాణాలు గల హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ లోని 400 ఎకరాల విస్తీర్ణంలో ఉన్న జీవులను ఛిద్రం చేస్తూ, చెట్లను , జీవుల ఆవాసాలను, నీటి వనరులను, పర్యావరణ చట్టాలను, అటవీ చట్టాలను తుంగలో తొక్కి కోర్టు ఆదేశాలను సైతం ఉల్లంఘిస్తూ అక్కడి జీవవైవిధ్యాన్ని నాశనం చేస్తున్న తెలంగాణ



రాష్ట్ర ప్రభుత్వంపైన చట్టప్రకారంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. సామాజిక బాధ్యతతో జీవ వైవిధ్య పరిరక్షణ కోసం పోరాటం చేస్తున్న విద్యార్థులపైన, ఇతరులపైన పెట్టిన అక్రమ కేసులను ఎత్తివేయాలని కోరారు.తాను పర్యావరణ పరిరక్షణ కోసం కట్టుబడి ఉన్నానని తెలిపారు. పర్యావరణ వేత్త పిట్టల రవిబాబు మాట్లాడుతూ ప్రైవేటు వ్యక్తులతో కుమ్మక్కై రాష్ట్రప్రభుత్వం ఎన్నో సంవత్సరాల వయసు కలిగిన చెట్లను పీకివేస్తూ జింకలను, మనుబోతులను, స్వాంప్ డీర్స్ ను, నక్కలను, తోడేళ్లను, వివిధ రకాల పక్షులను, షెడ్యూల్ 1,2,3,4,జాబితాలో గలిగిన జీవులను, నక్షత్ర తాబేళ్లను, ఉడుములను, పాములను, తొండలను జీవ వైవిధ్యం పరంగా ప్రాధాన్యత కలిగిన వివిధ రకాల జీవులను , నాశనం అత్యంత దారుణం అన్నారు. పర్యావరణవేత్త రతన్ సింగ్ మాట్లాడుతూ నీరు, భూమి, ఖనిజాలు, చెట్లు వంటివి పరిమిత వనరులు కాబట్టి . వాటిని బాధ్యతాయుతంగా ఉపయోగించాలన్నారు . సహజ వనరుల సంపద నశిస్తే రాబోయే తరాలకు మనుగడ సాగించడం ఒక సవాల్ గా మారుతుందని హితవు పలికారు . భూమి ఆరోగ్యంగా ఉండాలంటే, అడవులను సంరక్షి ంచుకోవాలని , ఊపిరితిత్తులు దెబ్బతింటే శరీరానికి ఎలా నష్టం కలుగుతుందో, అదే విధంగా అడవులు నాశనం అయితే వాతావరణ మార్పులు, వాయు కాలుష్యం, నీటి కొరత వంటి సమస్యలు ఏర్పడతాయని చెప్పారు.మాజీ మేయర్ టి రాజేశ్వరరావు గారు మాట్లాడుతూ... మనిషి తన అస్తిత్వం కోసం ప్రకృతిని నాశనం చేయడం దారుణం అన్నారు. 400 ఎకరాలల్లో అడగని విధ్వంసం చేయడం ప్రభుత్వ ఏకపక్ష నిర్ణయమే అన్నారు. ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలపై పౌర సమాజం పోరాడాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో పర్యావరణవేత్త నిఖిత, అరవింద్ ఆర్య, పరికిపండ్ల వేణు, శ్యామ్, కమలాకర్ స్వామి, విద్యార్థి నాయకులు శరత్,రాకేష్ యాదవ్, బైరపాక ప్రశాంత్, శ్రీకాంత్ చారి, వీరస్వామి, అనిల్ తదితరులు పాల్గొన్నారు

# హనుమకొండ జిల్లా కోర్టుకు బాంబు బెదిరింపు

### రంగంలోకి దిగి తనిఖీ చేసిన బాంబు స్క్వాడ్

### ఏకంగా జిల్లా జడ్జికే మెయిల్ పంపిన గుర్తుతెలియని వ్యక్తి

ప్రభాతవార్త సుబేదారి

:శుక్రవారం రోజు ఉదయం హనుమకొండ అదాలత్ లోగల జిల్లా కోర్టుకు గుర్తు తెలియని వ్యక్తి నుండి మెయిల్ ద్వారా జిల్లా జడ్జికి బాంబు బెదిరింపు సమాచారాన్ని చేరవేశారు దీనితో హుటాహుటిన జిల్లా జడ్జ్ ఫిర్యాదు చేయడంతో పోలీసులు బాంబు స్క్వాడ్ తో తనిఖీ చేశారు దీనితో జడ్జ లాయర్లు కోర్టు సిబ్బంది ఊపిరి పీల్చుకున్నారు కేసు నమోదు చేసిన పోలీసులు విచారణ చేపట్టారు

# బిఆర్ఎస్ పార్టీ రజతోత్సవ మహాసభకు భారీగా తరలి వెళ్లాలి

**తెలంగాణలో మళ్లీ టిఆర్ఎస్ పార్టీ దే రాజ్యం వచ్చే ఎన్నికల తరువాత కెసిఆర్ రాష్ట్ర ముఖ్యమంత్రి ములుగులో ముఖ్య నాయకుల సన్నాహక సమావేశం లో ముఖ్య అతిథిగా పాల్గొన్న నర్సంపేట మాజీ శాసనసభ్యులు శ్రీ పెద్ది సుదర్శన్ రెడ్డి టిఆర్ఎస్ పార్టీ ములుగు జిల్లా అధ్యక్షులు కాకులమర్రి లక్ష్మణరావు**



**ములుగు, ఏప్రిల్ 4, ప్రభాతవార్త :** బిఆర్ఎస్ పార్టీ ఆవిర్భవించి 25 సంవత్సరాలు పూర్తి అయిన సందర్భంగా ఈ నెల ఏప్రిల్ 27న ఉమ్మడి వరంగల్ జిల్లా ఎలుకతుర్తి లో బిఆర్ఎస్ పార్టీ ఆది నాయకుడు తెలంగాణ తొలి ముఖ్య మంత్రి గౌరవ కెసిఆర్ నాయకత్వంలో జరుగు తున్న రజతోత్సవ మహాసభను విజయవంతం చేయాలని ములుగు జిల్లా పార్టీ నాయకులకు కార్యకర్తలకు నర్సంపేట శాసనసభ్యులు, పెద్ది సుదర్శన్ రెడ్డి పిలుపునిచ్చారు. ములుగు జిల్లా నుండి రజతోత్సవ మహాసభకు 15 వేల మంది తరలిరావాలని నాయకులకు సూచించారు. కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన 6 గ్యారంటీలు నెరవేర్చడంలో మరియు ప్రభుత్వాన్ని నడపడం లో విఫలమైందనీ, తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ప్రజలు, రైతులు అందరూ కెసిఆర్ పాలనను మళ్ళీ కోరుకుంటున్నారనీ, కావున కార్యకర్తలు నాయకులు కలిసికట్టుగా పనిచేసి మళ్లీ కాంగ్రెస్ ప్రభుత్వ పాలనతో విసిగి వేసారిన తెలంగాణ ప్రజలు మళ్లీ కెసిఆర్ పాలన కోరుకుంటున్నారని ఆయన తెలిపారు.రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ జెండాను ఎగుర వేయాలని ఈ సందర్భంగా ఆయన కోరారు. కార్యకర్తలు ఎవరు అధైర్య పడవద్దు రాష్ట్ర పార్టీ నాయకత్వం జిల్లా నాయకత్వం మీకు అండగా ఉంటుందనీ అన్నారు. రైతు రుణమాఫీ సంపూర్ణంగా జరగలేదనీ, రైతులకు రైతు భరోసా ఇవ్వలేదనీ, ఇందిరమ్మ ఆత్మీయ భరోసాలో పేద వ్యవసాయ కూలీలను మోసం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వానికి బుద్ధి చెప్పాలనీ ఆయన అన్నారు. హైదరాబాదులో భూములు అమ్ముతూ హైడ్రా



పేరుతో విధ్వంసాన్ని సృష్టిస్తు, కమిషన్ పాలనను కొనసాగిస్తున్న రేవంత్ పాలనకు చరమగీతం పాడాలనీ పెద్ది సుదర్శన్ రెడ్డి సూచించారు. రాష్ట్ర పార్టీ పిలుపు మేరకు జిల్లాలోని అన్ని మండలాల గ్రామాల నాయకులు కార్యకర్తలు సమన్వయం తో పనిచేసి బిఆర్ఎస్ పార్టీ రజతోత్సవ మహాసభను విజయ వంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ములుగు జిల్లా పార్టీ అధ్యక్షులు కాకుల మరి లక్ష్మణరావు, ములుగు నియోజకవర్గ ఇంచార్జి బడే నాగజ్యోతి, మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ పోరిక గోవింద నాయక్, ములుగు మాజీ ఎంపిపి గంద్రకోట శ్రీదేవి, టిఆర్ఎస్ పార్టీ ములుగు జిల్లా నాయకులు గంద్రకొట్ట సుధీర్ యాదవ్, టిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ నాయకులు భూక్య జంపన్న, ఓడీసీఎంఎస్ డైరెక్టర్ ఎర్రబెల్లి గోపాలరావు, ములుగు, మల్లంపల్లి మండలాల టిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు సాని కొమ్ము రమేష్ రెడ్డి, పాలెపు శ్రీనివాసరావు, వెంకటాపూర్ మండల పార్టీ అధ్యక్షుడు రమణారెడ్డి, జిల్లా నాయకులు మసరగాని వినయ్ కుమార్, కోయిల మహేష్, కోరిక విజయరామ నాయక్, శీలం మధు, తండా రమేష్, అంతటి రాము, ముడిగే రాజకుమార్, మాజీ ఎంపిపీలు, జడ్పిటిసిలు తుమ్మల హరిబాబు, గై రుద్రమదేవి అశోక్, నాయకులు ఆకుతోట చంద్రమోళి, అబ్బాపురం మాజీ సర్పంచ్ లు గండి కల్పనా కుమార్, లక్ష్మీదేవి పేట మాజీ సర్పంచ్ గట్టు కుమారస్వామి, మహిళా నాయకులు, యూత్ పార్టీ నాయకులు మాజీ సర్పంచ్లు, ఎంపిటిసిలు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# అంబేద్కర్ భవనాల నిర్మాణంలో జాప్యం తగదు

**ఎస్సీ ఎస్టీ కమిషన్ కృష్ణ ఆదివాసి**



**ములుగు, ఏప్రిల్ 4, ప్రభాతవార్త :** ములుగు జిల్లా కేంద్రం.కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్ ములుగు జిల్లా ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ విజిలెన్స్ సభ్యులు మానిటరింగ్ ములుగు జిల్లా సమావేశంలో మాట్లాడుతున్న తుడుం దెబ్బ రాష్ట్ర కార్యదర్శి ఎస్సీ ఎస్టీ కమిషన్ సభ్యులు చింత కృష్ణఆదివాసి ములుగు జిల్లా వ్యాప్తంగా గత ఎన్నో సంవత్సరాలుగా మంజూరై నిర్మాణాలకు నోచుకోకుండా అంబేద్కర్ భావజాలాన్ని విస్తృతంగా వ్యాప్తి చెందకుండా అంబేద్కర్ భవన్లో కాలయాపన చేయడం తగదని కోరుతూ జిల్లాలో లో ఆదివాసి, గిరిజనేతరుల మధ్యలో జరుగుతున్నటువంటి భూమి మరియు ఆత్మగౌరవ సమస్యలను వెంటనే జిల్లా పాలన యంత్రాంగం పరిష్కరించ కుంటే ఘర్షణ వాతావరణమై శాంతిభద్ర సమస్యగా మారుతుందని జిల్లా ప్రభుత్వ అధికారులను మరియు ములుగు జిల్లాలో అంబేద్కర్ భవన్ విగ్రహ నిర్మాణ సమితి పోరాటాలతో… సాధించిన 14 అంబేద్కర్ భవన్ లను, తో పాటు కృమ్రం భీమ్ ఆదివాసి భవన్ లను ప్రతి మండల కేంద్రాలలో నిర్మాణం చేస్తూ గిరిజన బిడ్డలకు అన్ని రంగాలలో అభివృద్ధి పథం నడిపించే విధంగా ట్రైబల్ విభాగం రెవెన్యూ ప్రభుత్వ అధికారులు వెంటనే చొరవ తీసుకోవాలని జిల్లా ప్రభుత్వ అధికారులను కోరినారు. కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ (రెవిన్యూ) మహేందర్ జి అడిషనల్ కలెక్టర్ (లోకల్ బాడీ) సంపత్ రావు ములుగు జిల్లా దళిత సంక్షేమ అభివృద్ధి అధికారి లక్ష్మణ్ నాయక్, ములుగు జిల్లా అట్రాసిటీ విజిలెన్స్ అండ్ మోనిటరింగ్ కమిటీ సభ్యులు జన్ను రవిమాదిగ, ఎమ్మార్పీఎస్ జాతీయ నాయకులు అంబేద్కర్ భవన్ విగ్రహ నిర్మాణ సమితి ములుగు జిల్లా చైర్మన్ దళిత రత్న అవార్డు గ్రహీత నెమలి నర్సయ్యమాదిగ తుడుం దెబ్బ జిల్లా అధ్యక్షులు వట్టం జనార్ధన్ ఆదివాసి ములుగు ఎస్ డి పి ఓ డిఎస్పి రవీందర్ సార్, అట్రాసిటీ యాక్ట్ కమీషన్ సభ్యులు రాములు నాయక్, సునారికాని రాంబాబు, నరేందర్, సమగ్ర గిరినాభివృద్ధి సంస్థ డిప్యూటీ డైరెక్టర్ పోచం గారు, అంబేద్కరిస్ట్ లు కనకం దాసు, రాజ్ కుమార్ దళిత సంక్షేమ జిల్లా అధికారి తుల రవి, ములుగు డివిజన్ ఆర్డిఓ గారు అన్ని మండలాలలోని తాసిల్దార్లు తాసిల్దార్లు తాసిల్దార్లు మండల్ డెవలప్మెంట్ ఆఫీసర్లు, హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్లు (వార్డెన్లు) అన్ని శాఖల జిల్లా అధికారులు, తుడుం దెబ్బ ములుగు జిల్లా నాయకులు పూనెం నాగేశ్వర్ రావు, పాల్గొన్నారు.

# భారీ వర్షాలకు నష్టపోయిన రైతులని ఆదుకోవాలి

**సూడి కృష్ణారెడ్డి సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యుడు.**

**వెంకటాపురం అర్బన్ ప్రభాతవార్త:** వెంకటాపురం మండల కేంద్రంలో సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సమావేశం గ్యానం వాసు అధ్యక్షతన జరిగింది ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన సూడి కృష్ణారెడ్డి నిన్న కురిసిన భారీ వర్షానికి ములుగు జిల్లాలో వందలాది ఎకరాలలో మామిడి తోటలు రాలిపోయి భారీ నష్టం జరిగిందని అంతే కాకుండా, కల్లాలో మిర్చి తడిసి పోయిందని అలాగే గోవిందరావుపేట మండలంలో వడగండ్ల వాన పడి పంట కొచ్చిన వరి పంట పూర్తిగా దెబ్బతిన్నదని జిల్లాలో వేలాది ఎకరాల మిర్చి పంట కోసి అసలే ధరలు లేక ఇబ్బంది పడుతున్నా రవి పేర్కొన్నారు వెంటనే వ్యవసాయ శాఖ ఆర్టికల్చర్ శాఖ సర్వేలు నిర్వహించి నష్టపోయిన రరైతుల ఆదుకోవాలని డిమాండ్ చేశారు ఇప్పటికే రైతులు వరికి ఎకరాకు 30 వేల రూపాయలు పెట్టుబడి పెట్టారని మిర్చికి ఎకరాకు మూడు లక్షల రూపాయలు రూపాయలు పెట్టుబడి పెట్టి ఇబ్బంది పడుతున్నారని ఇలాంటి పరిస్థితులు ఈ భారీ వర్షాలు రైతుల్ని ములిగే నక్కపై తాటికాయ పడ్డట్టు పరిస్థితి ఏర్పడిందని పేర్కొన్నారు ప్రభుత్వం సర్వే చేసి రైతులను ఆదుకోవాలని లేని ఎడల సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి బి రెడ్డి సాంబశివరావు జిల్లా కార్యదర్శివక సభ్యులు తుమ్మల వెంకట్ రెడ్డి ఎండి దావూద్ పొదిళ్ల చిట్టిబాబు కొప్పుల రఘుపతి జిల్లా కమిటీ సభ్యులు వంక రాములు కట్ల నర్సింహ చారి తీగల ఆదిరెడ్డి గొంది రాజేష్ దుర్గి చిరంజీవి జజ్జరి దామోదర్ తదితరులు పాల్గొన్నారు..



# ములుగు వార్త



## హాస్టల్ సీటు సంపాదించిన ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు

**నర్సింగాపూర్ పాఠశాల ఉపాధ్యాయుల కృషి ఫలితం**



**వెంకటాపూర్, ఏప్రిల్ 4, ప్రభాతవార్త :** వెంకటాపూర్ మండలంలోని నర్సింగాపూర్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల విద్యార్థులు ముగ్గురు హాస్టల్ సీట్లు సంపాదించారు. కుమ్మరి అఖత మారేపల్లి రితిక పొట్లపల్లి చరణ్ లు ప్రభుత్వ వసతి గృహాల్లో ప్రవేశ పరీక్షలు రాసి సీటు సంపాదించారు. విద్యార్థులకు ప్రవేశ పరీక్షకు గాను ఉపాధ్యాయులు వారినీ సుశిక్షితులను చేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు సర్వర్ అహమ్మద్,ఉపాధ్యాయులు సుమన్ ను గ్రామస్తులు అభినందించారు.

## నేడు...జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యులు జాటోత్ హుస్సేన్ నాయక్ వెంకటాపురం రాక

**ములుగు జిల్లా క్రైమ్(వెంకటాపురం)ప్రభాత వార్త,** ములుగు జిల్లా వెంకటాపురం (నూగురు) మండలంలో మొక్కజొన్న విత్తనోత్పత్తి సాగుచేసి నష్టపోయి, అనారోగ్యం పాలై, ఆర్థికంగా అప్పుల పాలై ఆత్మహత్య చేసుకున్న రైతు కుటుంబాలను పరామర్శించడానికి జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యులు జాటోత్ హుస్సేన్ నాయక్ విచ్చేస్తున్నారని ఒక ప్రకటనలో ఎస్టీ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొత్త సురేందర్



తెలిపారు.ములుగు జిల్లా వెంకటాపురం మండలంలో మొక్కజొన్న విత్తనోత్పత్తి పంట సాగుచేసి, 2000 ఏకరాలకు పైగా మొక్కజొన్న రైతులు పంట నష్టపోయి,అనారోగ్యంతో ఆర్థికంగా అప్పుల పాలై,ఆత్మహత్యలు చేసుకున్న రైతు కుటుంబాల భవిష్యత్తు కార్యాచరణపై జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యులు జాటోత్ హుస్సేన్ నాయక్ ఒక ప్రణాళికతో ఉన్నారన్నారు.గత పది రోజుల క్రితం బిజెపి ఎస్టీ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ కళ్యాణ నాయక్ వాజేడు వెంకటాపురం మండలాలలో పర్యటన చేసి మొక్కజొన్న విత్తనోత్పత్తి సాగుచేసిరైతుల యొక్క సమస్యలను గురించి తెలుసుకున్నారు అన్నారు.నకిలీ విత్తనాల పై ఎస్టీ కమిషన్లో ఫిర్యాదు చేయడం జరిగిందన్నారు. ఈ సమస్య తీవ్రతను గుర్తించిన జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యులు జటోత్ హుస్సేన్ నాయక్ నేడు ములుగు జిల్లా వెంకటాపురం మండలంలో పర్యటన చేయడం జరుగుతుందన్నారు. వీరితోపాటు తెలంగాణా రాష్ట్ర వ్యవసాయ శాఖ సెక్రెటరీ ,వ్యవసాయ శాఖా డైరెక్టర్,జిల్లా కలెక్టర్ ,జిల్లా పోలీసు శాఖ ,ములుగు జిల్లా కలెక్టర్ , ఐటీడీఏ పిఓ ఈ కార్యక్రమంలో పాల్గొననున్నారని తెలిపారు. మొక్కజొన్న విత్తనోత్పత్తి సాగు చేసి నష్టపోయిన రైతులందరు ములుగు జిల్లా వెంకటాపురం మండలానికి తరలిరావాలని ఎస్టీ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొత్త సురేందర్ పిలుపునిచ్చారు.గతా రెండు నెలలుగా రైతులు చేస్తున్న ఉద్యమాలు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పట్టించుకోలేని పరిస్థితిలో రాష్ట్రం ఉందన్నారు . ఆదివాసి రైతులకు న్యాయం చేకూర్చే విధంగా గిరిజన మోర్చా,ఎస్టీ జాతీయ కమిషన్ అండగా ఉంటుందని అన్నారు రైతులకు నకిలీ విత్తనాలు ఇచ్చిన ఆర్గనైజర్లకు చట్టపరమైన చర్యలు తప్పవని అన్నారు.వెంకటాపురం మండలానికి చేరుకొని రైతులకు సంబంధించిన విషయాలపై, స్థానిక విషయాలపై జాటోత్ హుస్సేన్ నాయక్ అందుబాటులో ఉంటారన్నారు. ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని వినియోగించుకొని మీ యొక్క సమస్యలకు క్షేత్రస్థాయిలో పరిష్కారం చేసుకునే అవకాశం వచ్చిందని ఎస్టీ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొత్త సురేందర్ తెలిపారు.

# గ్రామీణ ప్రాంతాలలో డ్రగ్స్ మహమ్మారిని తరిమికొట్టాలి

అనుముల శ్రీనివాస్ సిఐ.శంకర్
రాజుపల్లి లో డాగ్ స్క్వాడ్ తో ఇంటింటి తనిఖీలు..
మత్తుకు బానిసలుగా మారి తమ బంగారు భవిష్యత్తును
నాశనం చేసుకోవద్దు..
ఎస్సై తాజుద్దీన్.



**ఏటూరునాగారం రూరల్ ఏప్రిల్ 04, ప్రభాతవార్త :** గ్రామీణ ప్రాంతాలలో డ్రగ్స్ మహమ్మారిని తరిమికొట్టాలినీ యువత విద్యార్థిని విద్యార్థులు మత్తుకు బానిసలుగా మారి తమ బంగారు భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని ఏటూరునాగారం ఎస్సై తాజుద్దీన్ అన్నారు.ములుగు జిల్లా ఎస్పీ డాక్టర్ శభరిష్ ఐపీఎస్, ఏటూరు నాగారం ఏఎస్పీ శివం ఉపాధ్యాయ ఐపీఎస్ ఆదేశాల మేరకు, ఏటూరునాగారం సిఐ అనుముల శ్రీనివాస్ సూచనల మేరకు, శంకరాజు పల్లి గ్రామంలో శుక్రవారం ప్రత్యేక శిక్షణ పొందిన స్నిఫర్ డాగ్ స్కాడ్ తో స్థానిక ఎస్సై తాజుద్దీన్ ఆధ్వర్యంలో పోలీస్ సిబ్బంది ఇంటింటి తనిఖీలు నిర్వహించారు.ఈ సందర్భంగా పోలీస్ వారు తగు సూచనలు చేశారు.డ్రగ్స్ వల్ల జరిగే నష్టాలు.డ్రగ్స్ (మత్తు పదార్థాలు) వాడటం వల్ల ఆరోగ్యంపై, కుటుంబంపై, సామాజిక జీవితంపై, ఆర్థిక పరిస్థితులపై భారీ నష్టాలు జరిగే అవకాశం ఉంది. కొన్ని ముఖ్యమైన నష్టాలు ఇవీఆరోగ్య నష్టం.మత్తు పదార్థాలు శరీరంపై అనేక విధాలుగా దుష్ప్రభావం చూపిస్తాయి. ఉదాహరణకు, మానసిక ఆరోగ్యం (జ్ఞాపకశక్తి కోల్పోవడం, ఆందోళన, డిప్రెషన్) మరియు శారీరక ఆరోగ్యం (లివర్ డ్యామేజ్, కిడ్నీ ఫెయిల్యూర్, కంటి సమస్యలు) ప్రభావితం కావచ్చు. సామాజిక నష్టం.డ్రగ్స్ వాడటం వల్ల వ్యక్తి సామాజిక సంబంధాలు పతనమవుతాయి. కుటుంబం, స్నేహితులు, సహచరులు ఇబ్బంది పడతారు. ఉద్యోగాలు కోల్పోవడం, మానవ సంబంధాలలో మనోభావాలు అవమానంగా మారడం కూడా సంభవిస్తుందిఆర్థిక నష్టఓ.డ్రగ్స్ తీసుకునే వ్యక్తులు తరచూ ఎక్కువ ఖర్చు చేయాల్సి వస్తుంది. ఇది ఆర్థికంగా భారంగా మారుతుంది. ఈ అలవాటు కొనసాగిస్తే ఆర్థిక పరిస్థితి దుర్గమై కుటుంబం కూడా దుస్థితిలో పడుతుంది.చట్టపరమైన నష్టం.డ్రగ్స్ వాడటం పర్యవేక్షణ లేకుండా అయితే చట్టం ప్రకారం శిక్షలు పడవచ్చు. మరికొన్ని సందర్భాల్లో, డ్రగ్స్ సరఫరా చేయడం కూడా నేరం.ఆత్మహత్య వాంఛ.ఎక్కువగా మత్తు పదార్థాలను వాడే వ్యక్తులు మానసిక ఒత్తిడి, కంగారు, నిరాశ కారణంగా ఆత్మహత్య ఆలోచనలను చేయవచ్చు.డ్రగ్స్ నుంచి బయటపడటానికి నెమ్మదిగా ఒక మెరుగైన మార్గం తీసుకోవడం, మద్దతు కోరుకోవడం అత్యంత అవసరం. అన్నారు.ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# నేరాల నియంత్రణలో సీసీ కెమెరాలు కీలకం..

పసర ఎస్ ఐ అచ్చు కమలాకర్.



**గోవిందరావుపేట ప్రభాతవార్త.** శుక్రవారం నాడు,సీసీటీవీ కెమెరాల ఏర్పాటుతో నేరాలు నియంత్రించ బడుతాయని పసర పోలీస్ స్టేషన్ ఎస్ఐ కమలాకర్ అన్నారు. పసరా గ్రామంలోని రామాలయం దేవాలయంలో పగడాల మధు సహకారంతో నూతనంగా ఏర్పాటు చేసిన సీసీటీవీ కెమెరాలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేరాల నియంత్రణలో సీసీ కెమెరాలు ఎంతో కీలకంగా వ్యవహరిస్తాయన్నారు. పసర పోలీస్ స్టేషన్ పరిధిలోని అన్ని వ్యాపార దుకాణాల వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. గృహ సముదాయాలలోనూ సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవడం ఉత్తమమని అన్నారు. ఏదైనా నేరం చోటు చేసుకున్నప్పుడు వాటి దర్యాప్తులో సీసీ కెమెరాలు ఉపయోగపడతాయని అన్నారు. అందరూ సీసీ కెమెరాల ప్రాముఖ్యతను తెలుసుకొని వాటిని ఏర్పాటు చేసుకోవాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో దేవాలయ నిర్వాహకులు ముద్దబోయిన రాము, బుర్ర సురేందర్, బొమ్మగాని శ్రీనివాస్ గౌడ్ గొంది కిరణ్, కొల్లు శ్రీనివాస్ రెడ్డి, సరోజన, వాసం రమేష్, దీపాక కృష్ణ,మడిపల్లి శ్యామ్, అభిలాష్, పురుషోత్తం తదితరులు పాల్గొన్నారు.

# మేడారం క్యూలైన్లకు మోక్షం

పటిష్టంగా చేయనున్న అధికా రులు
నీడకోసం రేకులు నిర్మించాలని యేచన
కలెక్టర్ ఆదేశాలతో కధిలిన అధికారులు
మహజాతరకు ముందే పనులు ప్రారంభం



**తాడ్వాయి ప్రభాతవార్త (ఏప్రిల్ 04)** ఎట్టకేలకు మేడారంలోని క్యూలైన్ల పనులకు మోక్షం కలిగింది. భక్తులరద్దీ పెరుగుతున్నందున క్యూలైన్లను పటిష్టం చేస్తున్నారు. దేవాదాయ శాఖ ద్వార పనులు చేపట్టేందుకు ప్రభుత్వం రూ 3,, 08 కోట్లను మంజూరిచేసింది. ఆ నిధులతో పనులు చేపడు తున్నారు. మహజాతరకు ముందే పనులు పూర్తిచేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఈక్రమంలో పనులు చేపట్టేందుకు పంచాయితీ రాజు శాఖ అధికారులు కదిలారు. మేడారాన్ని సందర్సించారు. దేవాదాయశాఖ ఈ వో రాజేందర్ సూచనల మేరకు ఆశాఖ అధికారులు క్యూలైన్లను పరశీలించారు. రెండురోజుల్లో పనులు ప్రారంభించుటకు అన్నివిధాల సన్నద్ధం అయ్యారు. రెండురోజుల్లో పనులు ప్రారంభం కానున్నాయి.క్యూలైన్లపైన రేఖులు నీడకోసం నిర్మిస్తున్నట్లు పనులు చేపట్టే అధికారులు తెలిపారు గతంలో చలువ పందిళ్లను తడికేలు ఏర్పాటు చేసేది. శాశ్వతంగా ఉఅడేందుకు రేఖులను ఏర్పాటు చేయించాలని ప్రభుత్వం నిర్ణయించారు. ఈకారమంలో పనులు ప్రారంబించెందుకు ఈ రెండు,మూడు రోజూలలో పనులు ప్రారంభి స్తామని పంచాయితీ రాజు శాఖ అధికారులు తెలిపారు. అంతే కాకుండా దేవాదాయ అధికారులు, పి ఆర్ శాఖల అధికారులు క్యూలైన్లను పరశీలించారు. మహజాతరకు ముందే పనులు ఒక్కొక్కటి పూర్తిచేయలని ఆయాశాఖల అధికారుల ఆలోచనల్లో నెలకొంది.మిగతా పనులు కూడ అదేభాటలో ముందస్తు చర్యలు చేపట్టేందుకు కసరత్తు చేయనున్నారు.పి ఆర్ శాఖ ఈ ఈ అజయ్ కుమార్, డి ఈ దర్మేందర్, దేవాదాయ సిబ్బంది క్రాంతి కుమార్, మధుకర్ రాజేశ్వరరావు, రఘుపతి, బాలకిష్ణ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా పంపిణీ వ్యవస్థలో విప్లవాత్మక మార్పు

-కాంగ్రెస్ గ్రామ అధ్యక్షులు జన్ను కనకయ్యయాదవ్

**పర్వతగిరి, ఏప్రిల్ 4, ప్రభాతవార్త** ప్రజా పంపిణీ వ్యవస్థలో విప్లవాత్మక మార్పు సన్నబియ్యం పంపిణి కార్యక్రమమని కాంగ్రెస్ పార్టీ జమాల్‌పురం అధ్యక్షులు జన్ను కనకయ్యయాదవ్ అన్నారు. పర్వతగిరి మండలంలోని జమాల్‌పురం గ్రామంలో రేషన్ షాపు నందు వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు ఆదేశ్రాల మేరకు గ్రామంలో సన్నబియ్యం పంపిణి కార్యక్రమాన్ని ఎమ్‌పిడివో మాలోతు శంకర్‌నాయక్, జీపీ ప్రత్యేక అధికారి జీ.రాజేష్, పంచాయతీ కార్యదర్శి పీ.దివ్య ఇందిరమ్మ కమిటీ సభ్యులు, బొల్లె మల్లేశం, జిల్ల కనకయ్య, కారింగుల కిషన్, బైరబోయిన సదయ్య, గోదారి నరేష్‌లతో కలిసి ప్రారంభించారు. రేషన్ కార్డు ఉన్న ప్రతి ఒక్కరికి సన్నబియ్యం అందజేయడమే రాష్ట్ర ప్రభుత్వం యొక్క ముఖ్య ఉద్దేశ్యమన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ఉగాధి కానుకగా సన్నబియ్యం పథకాన్ని సీఎం, ఎమ్మెల్యే నాగరాజు ప్రారంభించారన్నారు. పేదోళ్ల కూడా ధన వంతులతో సమానంగా సన్నబియ్యం తినాలనే లక్ష్యం కాంగ్రెస్ ప్రభుత్వం దన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు బొల్లె కొము రయ్య, బొల్లె రాజు, గోదారి యాకయ్య, గోదారి మోహన్, తదితరులు పాల్గొన్నారు.




# మృతుడి కుటుంబానికి తోటి మిత్ర బృందం ఆర్థిక సహాయం

ప్రభాతవార్త ఏటూర్ నాగారం:



మండలంలోని చల్పాక గ్రామానికి చెందిన తాటి సమ్మయ్య ఇటీవలే అనారోగ్యంతో మృతి చెందగా మృతుడు సమ్మయ్య కుటుంబ ఆర్థిక పరిస్థితిని గమనించిన తోటి మిత్రబృందం శుక్రవారం ఆ కుటుంబాన్ని పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతిని తెలిపిమృతుడి కుటుంబానికి 10,000 రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు ఈ కార్యక్రమంలో పొడెం సమ్మయ్య, పొడెం ప్రసాద్, చింత లక్ష్మయ్య, ఎస్. పోశయ్య, పి నాగరాజు, టి నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# అర్హులైన వారు రాజీవ్ యువ వికాస పథకం దరఖాస్తుచేసుకోవాలి

జనగామ టౌన్, ఏప్రిల్ 4 ప్రభాతవార్త :



అర్హులైనవారు రాజీవ్ యువవికాసం పథకమును దరఖాస్తు చేసుకోవాలని బీసీ సంక్షేమ సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ చిర్ర వీరస్వామి అన్నారు. జనగామ జిల్లాలో మీ సేవను బీసీ సంక్షేమ సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ చిర్ర వీరస్వామితోపాటు యువజన విభాగం అధ్యక్షులు పండుగ హరీష్ ముదిరాజ్ సందర్శించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ యువతీ, యువకులకు రాజీవ్ యువ వికాసం పథకం గురించి వివరించారు. పథకంను మీ సేవలోనే కాకుండా మీ దగ్గర ఉన్న కుల దృవీకరణ పత్రం తోపాటు సంబంధించిన ఆధార్ కార్డ్, రేషన్‌కార్డ్, పాన్‌కార్డ్ తీసుకొని మీ మీ మండలాల్లో ఎంపీడీవో కార్యాలయంలో కూడా ఈ పథకమును దరఖాస్తు చేసుకోవడానికి అవకాశం ఉంది అన్నారు. ఈ పథకాన్ని అందరు కూడా సద్వినియోగం చేసుకోవాలని రాష్ట్రంలో వెనుకబడిన తరగతుల కులాలకు చెందిన నిరుద్యోగ యువతకు స్వయం ఉపాధి అవకాశాలు తద్వారా ఆర్థిక పురోగతి పెంపొందించాలనే లక్ష్యంతో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా పథకం ప్రకటించిందన్నారు. జనగాం జిల్లాలో అర్హులైన ప్రతివారు దరఖాస్తు చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం నాయకులు మారబోయిన శ్రీనివాస్, చిక్కుడు నాగేష్, ఆవునూరి భాస్కర్, సత్యనారాయణ, మహేందర్, మహమ్మద్ మున్నా, తదితరులు పాల్గొన్నారు.

# ఆర్ట్స్ కళాశాల వైస్‌ప్రిన్సిపాల్‌గా రెహ్మాన్

**ఎడ్యుకేషన్ కేయూ, ఏప్రిల్ 4 ప్రభాతవార్త :** హనుమకొండ సుబేదారిలోని కాకతీయ విశ్వవిద్యాలయం ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల వైస్ ప్రిన్సిపాల్‌గా కళాశాలలోని కంప్యూటర్ సైన్స్ విభాగం సహాయ ఆచార్యులు రెహమాన్ ను నియమిస్తూ కాకతీయ విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ ఆచార్య రామచంద్రం ఉత్తర్వులు జారీ చేశారు. ఈ మేరకు శుక్రవారం కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ సుంకరి జ్యోతి ఉత్తరువు కాపీని రెహమాన్‌కు అందజేశారు. వెంటనే రెహమాన్ అధికార బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా కళాశాల అధ్యాపకులు, బోధ నేతర సిబ్బంది తదితరులు రెహమాన్‌ను అభినందించారు.



# యువత కు ఉద్యోగాల కల్పనే ప్రభుత్వ లక్ష్యం

**ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి**

**దుద్దిళ్ళ శ్రీధర్ బాబు**

పరకాల,ప్రభాత వార్త

తెలంగాణలోని నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు అన్నారు. శుక్రవారం పరకాల పట్టణం లోని లలిత కన్వెన్షన్ హాల్ లో నిర్వహించిన మెగా ఉద్యోగ మేళా ను మంత్రి ప్రారంభించారు. నిరుద్యోగం పెరుగుతున్న నేపథ్యంలో 50 సంస్థలతో పరకాల నియోజకవర్గంలో 5 వేల మందికి ఉపాధి కల్పించేలా ఈమేళా ను ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ నైపుణ్యాభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని తెలిపారు. ప్రభుత్వ రంగంలో 2 లక్షల ఉద్యోగాల భర్తీకి కూడా చర్యలు చేపడుతున్నామని, ప్రైవేటు రంగంలోనూ యువతకు ఉపాధి ఉద్యోగ అవకాశాల కల్పనకు చర్యలను ముమ్మరం చేస్తున్నామని వివరించారు. యువ వయసులో మంచి విద్య, ఉద్యోగం అవసరమని అన్నారు. యువత సమస్యలను పరిష్కరించాలన్న భావతతో ఉద్యోగ కల్పన గురించి ప్రభుత్వం ఆలోచన చేస్తోందని స్పష్టం చేశారు. గత పదేళ్లలో ఒక దశా దిశ లేకుండా రాష్ట్రం నడిచిందని, కానీ ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం ఒక లక్ష్యంతో ముందుకు సాగుతోందని పేర్కొన్నారు. యువత కూడా ఒకే లక్ష్యంతో ముందుకు వెళ్లాలన్నారు. గ్రామీణ ప్రాంతంలో యువత పెడదారిపట్టే దారులునున్నాయని, కాబట్టి మాదక ద్రవ్యాల నివారణకు గట్టి చర్యలు తీసుకుంటున్నామని స్పష్టం చేశారు. సీఎం రేవంత్‌రెడ్డి ప్రత్యేక వింగ్ ఏర్పాటు చేసి డ్రగ్స్ అనే మాట వినిపించొద్దని నిర్ణయం తీసుకున్నారని గుర్తు చేశారు. 2 లక్షల ఉద్యోగాలు భర్తీ దిశగా ముందుకు వెళ్తున్నామని ప్రకటించారు. గత ప్రభుత్వం ఉద్యోగ భర్తీ పట్ల నిర్లక్ష్యం వహించిందని విమర్శించారు. ప్రైవేట్ రంగంలోని మరిన్ని లక్షల మందికి ఉద్యోగ కల్పనలో ప్రయత్నాలు చేస్తున్నామని వివరించారు. ప్రతి జిల్లా కేంద్రంలో స్కిల్ సెంటర్ , స్కిల్ యూనివర్సిటీస్ ఏర్పాటు చేసే ప్రక్రియ ప్రణాళిక రూపొందిస్తున్నామని వెల్లడించారు. పరిశ్రమల స్థాపన, వాటికి కావాల్సిన నైపుణ్యాన్ని వెలికితీసేందుకు స్కిల్ యూనివర్సిటీస్ ఏర్పాటు చేసుకోబోతున్నామని తెలిపారు. రాబోయే పదేళ్లలో మానవ వనరుల రంగంలో తెలంగాణ ప్రపంచంలోనే మొదటి స్థానంలో ఉండబోతుందని తేల్చిచెప్పారు. స్కిల్ యూనివర్సిటీలతో యువతకు అన్ని రంగాల్లో ప్రావీణ్యం లభిస్తుంది. దాంతో వారిలో ఉన్న ప్రతిభ బయటకు వస్తుందని పేర్కొన్నారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌లో డిగ్రీ చదువుకున్న వారికి సైతం ఒక ప్రత్యేక కోర్సు అందుబాటులోకి తీసుకురాబోతున్నామని తెలిపారు. ఆ రంగంలో కూడా యువతకి ఉపాధితో పాటు రాష్ట్ర అభివృద్ధి చెందుతుందని అభిప్రాయపడ్డారు. సానుకూల దృక్పథంతో యువత ముందుకెళ్లాలని సూచించారు.




**మహిళలు స్వశక్తితో ఎదగాలి : మంత్రి**

మహిళలు అన్ని రంగాల్లో స్వశక్తితో ఎదగాలని రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖామంత్రి శ్రీధర్ బాబు అన్నారు. పరకాల నియోజకవర్గం లోని గీసుకొండ మండలంలో శుక్రవారం పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి ఆధ్వర్యంలో మహిళలకు ఉచిత కట్టుమిషన్ శిక్షణ కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ చేతి వృత్తుల ద్వారా ఎంతో మంది మహిళలు ఆర్థికంగా ఎదిగి కుటుంబాలకు అండగా ఉన్నారన్నారు. పరకాల ప్రాంతంలో ఉపాధి పరిశ్రమలు లేక ఇబ్బందులు పడుతున్న ప్రజానీకానికి ఇలాంటి చేతి వృత్తులు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయన్నారు. మారుతున్న సమాజానికి అనుగుణంగా ఆధునికంగా ఎదిగేందుకు మహిళల్లో చైతన్యం రావాలన్నారు. కుట్టు, అల్లికలు, ఎంబ్రాయిడరీ వంటి పనులు గతంలో చేతి పనులు చేశావారని వాటిల్లో కూడా అత్యాధునిక మిషన్లు వచ్చాయన్నారు. వాటిని అంది పుచ్చుకుని ముందుకు సాగాలన్నారు. కట్టు స్టిచ్చింగ్ ద్వారా ఎంతో మంది మహిళలకు ఉపాధి తెచ్చి పెడుతుందన్నారు. స్కిల్ డెవలప్‌మెంట్‌లో భాగంగా మహిళలకు కుట్టు శిక్షణ, అల్లికలు తదితర రంగాలలో శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు. ఇక్కడ ఏర్పాటు చేసే శిక్షణ కేంద్రం మహిళలకు ఎంతో ఉపయోగపడుతుందని, మహిళలు తయారు చేసే ఉత్పత్తులను ఎగుమతి చేయడానికి కూడా ప్రభుత్వం అన్ని విధాలుగా ఏర్పాట్లు చేస్తుందని అన్నారు. ఎమ్మెల్యేలు నాయిని రాజేందర్ రెడ్డి, కెఆర్ నాగరాజు, గండ్ర సత్యనారాయణ రావు, వరంగల్ హన్మకొండ జిల్లాల కలెక్టర్లు ప్రావీణ్య, డాక్టర్ సత్య శారద కుడా చైర్మన్ ఇనగాల వెంకట్రామిరెడ్డి, గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ అశ్వినీ తానాజీ వాకాడే, డీఎఫ్ వో అనూజ్ అగర్వాల్, అదనపు కలెక్టర్లు వెంకట్ రెడ్డి, సంధ్యారాణి, వివిధ శాఖల అధికారులు, వివిధ కంపెనీల ప్రతినిధులు, నిరుద్యోగులు పాల్గొన్నారు.

## భర్తను చంపిన కేసులో ముగ్గురి అరెస్ట్

**-డిఎస్పి తిరుపతిరావు**

మహబూబాబాద్ బ్యూరో,ఏప్రిల్4,ప్రభాతవార్త:




ఇటీవల జిల్లాలో భర్తను భార్య చంపించిన కేసులో మరో ముగ్గురు నిందితులను అరెస్ట్ చేసినట్లు మహబూబాబాద్ డిఎస్పి తిరుపతిరావు తెలిపారు. శుక్రవారం పోలీస్ స్టేషన్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో డిఎస్పి వివరాలు వెల్లడిస్తూ మృతుడు పార్థసారథి భార్య స్వప్నకు ప్రభుత్వ ఉపాధ్యాయుడు వెంకట విద్యాసాగర్‌తో పరిచయం ఏర్పడి అక్రమ సంబంధంగా మారడంతో గతంలో పెద్దమనషుల మధ్య పంచాయతీ నిర్వహించారు. అయినా వారిద్దరు సంబంధాన్ని కొనసాగిస్తూనే ఉండడంతో భార్యాభర్తలకు పలుమార్లు గొడవలు జరిగాయి. ఈ మధ్యలో స్వప్న భర్త పార్థసారథి మహబూబాబాద్ జిల్లా దంతాలపల్లిలో ప్రభుత్వ ఉద్యోగం చేస్తూ అస్తమానం భార్యపై అనుమానంతో వీడియోకాల్స్ చేస్తూ ఇబ్బంది పెడుతుండగా అతన్ని అడ్డుతప్పించాలనే ఉద్దేశ్యంతో స్వప్న, సాగర్‌లు వినయ్‌కుమార్, శివశంకర్, వంశీల సహాయంతో పార్థసారథిని హత్య చేయుటకు రూ.5లక్షల సుఫారి ఇచ్చుటకు ఒప్పుకున్నారు. దానిలో భాగంగా సాగర్ ఉగాది సెలవులకు మార్చి 28న కొత్తగూడెం వచ్చి అక్కడి నుండి మార్చి 31న తిరిగి డ్యూటికి వెళ్తుండగా విషయాన్ని అతని భార్య స్వప్న ప్రియుడు సాగర్‌కు తెలియజేయడంతో సాగర్ ఒక ఇనోవా క్రిస్ట వాహనాన్ని, కొంత సొమ్మును ఇచ్చి హత్య చేయుటకు పంపించారు. వారు మహబూబాబాద్ దాటిన తర్వాత బోరింగ్ తండా సమీపంలో హత్య చేసినట్లు విచారణలో ఒప్పుకున్నారన్నారు. కాగా మిగిలిన ముగ్గురు నిందితులు వినయ్‌కుమార్, శివశంకర్, వంశీ లను శుక్రవారం అదుపులోకి తీసుకున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో రూరల్ సిఐ సర్వయ్య, సిఐలు, ఎస్సై దీపిక, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఎల్ఆర్ఎస్ క్రమబద్ధీకరణ ప్రక్రియ పారదర్శకంగా చేపట్టాలి

**- జిల్లా అదనపు కలెక్టర్ పింకేష్‌కుమార్**

జనగామ టౌన్, ఏప్రిల్ 4 ప్రభాతవార్త :



ఎల్ఆర్ఎస్ క్రమబద్ధీకరణ ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించాలని జిల్లా అదనపు కలెక్టర్ పింకేష్‌కుమార్ సూచించారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని పురపాలక కార్యాలయాన్ని జిల్లా అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్ సందర్శించి, ఎల్ఆర్ఎస్ క్రమబద్ధీకరణపై ఆకస్మిక తనిఖీచేసి సమీక్షించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ లేఅవుట్ క్రమబద్ధీకరణకు సంబంధించిన ప్రభుత్వ నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని, అప్రోచ్ రోడ్, ప్లాట్ల మధ్య రోడ్లు సరిగా ఉండేలా పరిశీలించాలన్నారు. పట్టణ ప్రణాళిక అధికారులు ముందుగా ఎల్ఆర్ఎస్ దరఖాస్తుల సంబంధిత భూములను గుర్తించాలన్నారు. అధికారులందరూ సమన్వయంతో క్షేత్రస్థాయిలో పర్యటించి ఎల్ఆర్ఎస్ దరఖాస్తుల పరిశీలన పూర్తిచేయాలని ఆదేశించారు. అదనపు కలెక్టర్ వెంట మునిసిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు, ఇతర సంబంధిత అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## తాగునీటి ఎద్దడి రానివ్వద్దు

**- వందశాతం పన్నులు వసూలుచేయాలి**

నర్మెట, ఏప్రిల్ 4 ప్రభాతవార్త :

వేసవిలో తాగునీటి ఎద్దడి రానివ్వకుండా చర్యలు చేపట్టాలని, అదేవిధంగా వందశాతం పన్నులు వసూలు చేయాలని డిపిఓ నాగపురి స్వరూపరాణి అన్నారు. గ్రామపంచాయతీ సమావేశ మందిరంలో శుక్రవారం ఏర్పాటుచేసిన అంగడి వేలంపాట కార్యక్రమంలో ఎంపీడీవో బి.అరవింద చౌదరితో కలిసి పాల్గొన్న డీపీఓ సిబ్బందికి పలు సూచనలు చేశారు. పంచాయతీ రికార్డును సక్రమంగా నిర్వహించాలని, ఓహెచ్ఎస్ఆర్ ట్యాంకులను క్లోరినేషన్ చేసి శుద్ధమైన తాగునీటిని అందించాలన్నారు. పారిశుధ్యంపై దృష్టి సారించాలని తెలిపారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి కందకట్ల శ్రీధర్, బిల్ కలెక్టర్ చిర్ర వెంకట్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పేదల కడుపునింపడమే ప్రభుత్వ లక్ష్యం

**- ఎమ్మెల్యే కడియం శ్రీహరి**

చిల్పూర్, ఏప్రిల్ 4 ప్రభాతవార్త :



పేద ప్రజల కడుపునింపడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యం అని నియోజకవర్గ ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. చిల్పూర్ మండలం శ్రీపతిపల్లి, మల్కాపూర్, చిన్నపెండ్యాల గ్రామాలలో రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన రేషన్ కార్డుదారులకు సన్నబియ్యం పంపిణీ కార్యక్రమానికి శుక్రవారం ఎమ్మెల్యే కడియం శ్రీహరి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా రేషన్ కార్డు లబ్దిదారులకు సన్నబియ్యం పంపిణీ చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ. రాష్ట్రంలో పేదల ఆకలిని గుర్తించి ప్రతిఒక్కరి కడుపు నింపాలనే ఆలోచనతో మన ప్రజాప్రభుత్వం సీఎం రేవంత్‌రెడ్డి దేశంలోనే ఏ రాష్ట్రప్రభుత్వం చేపట్టని చారిత్రాత్మక పథకాన్ని ప్రవేశపెట్టారని తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా 1కోటి రేషన్ కార్డుల ద్వారా 3కోట్ల 10లక్షల మంది లబ్ధిదారులకు ఒక్కొక్కరికి 6కిలోల చొప్పున సన్న బియ్యం అందించడానికి 13వేల 500కోట్లు ఖర్చు అవుతుందని వివరించారు. ఇంత పెద్దమొత్తంలో ఖర్చు చేసి, రేషన్ బియ్యం అక్రమ రవాణాను అరికట్టాలనే ఉద్దేశ్యంతో అందిస్తున్న సన్న బియ్యంను ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. రాబోయే 3నెలలో మల్లన్న గండి లిఫ్ట్1 పనులను పూర్తి చేసి వర్షాకాలంలోపు చిల్పూర్, వేలేరు మండలాలకు సాగునీరు అందిస్తానని స్పష్టం చేశారు. వచ్చే ఏడాదిలోపు దేవాదుల పనులను పూర్తి చేసి నియోజకవర్గంలోని ప్రతిఎకరానికి సాగు నీరు అందించే బాధ్యత నాదని హామీ ఇచ్చారు. దేవాదుల ప్రాజెక్టును పూర్తిచేసి నియోజకవర్గప్రజల ఋణం తీర్చుకుంటానని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో బుగులు వెంకటేశ్వరా స్వామి దేవస్థాన చైర్మన్ పొట్లపెల్లి శ్రీధర్ రావు, ఎంపీడీఓ వెంకన్న, ఎంఆర్ఓ సార్వస్వతి, ఎంపీవో మధుసూధన్ చారి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు కేశిరెడ్డి కర్ణాకర్ రెడ్డి, బుగులు వెంకటేశ్వర దేవస్థాన డైరెక్టర్ మోతె మహేష్, కాంగ్రెస్ యకులు పోలాపెల్లి రంజిత్‌రెడ్డి, ఇల్లందుల విజయ్, రంగు రమేష్, దున్నపోతుల వెంకటయ్య, మామిడాల లింగారెడ్డి, గడ్డమీది వెంకట్ స్వామి,కొయ్యడ రాందాస్, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# తుతూ మంత్రంగా జాతీయ ఉపాధి హామీ పథకం..

## నిరక్ష్యం నీడలో అధికారులు....
## పనిలో నిబద్ధతలేని ఫీల్డ్ అసిస్టెంట్లు........
## కనిపించని టెక్నీషియన్స్....

*ప్రభాత వార్త ఎల్కతుర్తి*

మండలంలోని 19 గ్రామ పంచాయతీలకు మూడు ఆమ్లెట్ గ్రామాలు ఉండగా ప్రస్తుతము ఉపాధి హామీ కూలీలతో వివిధరకాల పనులు నడుస్తున్నప్పటికీ కూలీలకు ఎండను దృష్టిలో ఉంచుకోకుండ్డ కూలీలకు ఏమైనా జరగరానిది జరుగుతే పరిస్థితి నీ అంచనా వేయలేం క్షేత్రస్థాయి నుండి మండల స్థాయి వరకు పనుల్లో నిబద్ధత లేక ఏ పని చేయాలో ఏ పని చేయించాలో నిరక్ష ్య వైఖరి చేస్తున్న సంఘటనలు కనిపిస్తున్నాయి.గ్రామీణ ప్రాంతంలో నిరుపేదలైన వ్యవసాయ కూలీలకు 100 రోజుల పని దినాలను కల్పించాలని సంకల్పంతో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం ద్వారా పనిని ప్రవేశపెట్టింది ఈ పథకం ద్వారా వ్యవసాయ భూములు ఉన్న రైతు కూలీలు వ్యవసాయ బావులు ప్రతి ఇంటికి మరుగుదొడ్లు ఇంకుడు గుంతలు ఏర్పాటు చేయడంలో మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ కూలీలతో ఏర్పాటు చేయాలనేది ముఖ్యాంశం అదేవిధంగా గ్రామాలలో వ్యవసాయ భూముల దగ్గర కందకాలు సదాను చేయ్యాడం వ్యవసాయ బావుల దగ్గర పొలాల దగ్గర చెట్లపొదలు తొలగించడం కూలిపోయిన బావులను త్రవ్వడం లాంటి కార్యక్రమాలతో పాటు వ్యవసాయ రంగాన్ని అభివృద్ధి చేయుటకు మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ కూలీలను పని కల్పించడంలో ప్రభుత్వము ముందుకొస్తున్న తరుణంలో ఉపాధి హామీలో పనిచేస్తున్న క్షేత్రస్థాయిలో అధికారులు సరైన పద్ధతిలో చేయక నిరక్ష ్యం పనులు చెపిస్తున్నారని కూలీ లు తెలియాచేస్తూన్నారు మండల అధికారులు నిరక్ష ్య వైఖరి చేయడం వల్ల ప్రభుత్వానికి గండి కొట్టే అవకాశాలు కనిపిస్తున్నాయి సరైన పద్ధతిలో పనులను ఏర్పాటు చేయక గ్రామాలలో క్షేత్రస్థాయిలో పని చేస్తున్న ఫీల్డ్ అసిస్టెంట్లు టెక్నికల్ అసిస్టెంట్లు నిరక్ష ్య వైఖరి ప్రదర్శిస్తున్నార ని కూలీలు తెలియా చేస్తున్నారు సరైన పద్ధతిలో పనులను కల్పించక వారికి తూతూ మంత్రంగానే కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందనీ గ్రామస్థాయి అధికారుల నుండి మండల స్థాయి అధికారుల వరకు అక్రమార్గంలో ఉపాధి కూలీల నుంచి భారీ మొత్తంలో డబ్బులు వసూలు చేస్తున్నారని ఆరోపణలు ఉన్నాయని చర్చ జరుగుతుంది ఇలాంటి సంఘటనలు గత కొద్ది రోజుల నుంచి జరుగుతున్న క్రమంలో మండల స్థాయి అధికారులు వ్యవహరించడం సరైంది కాదని అదేవిధంగా ఇంకుడు గుంతలు మరుగుదొడ్ల రూపంలో కొంత నగదు ముట్ట జెప్పితేనే బిల్లులు పాస్ చేసినట్లు వాటికి ఎంబి రికార్డు కూడా చెయ్యకుండానే బిల్లులు పాస్ చెయ్యడం పై మర్మమేమిటి అని అలాగే కూలీలకు కొత్తగా ఉపాధి హామీ జాబ్ కార్డు కావాలన్నా ఎంతో కొంత ముట్టచెప్పితేనే జాబ్ కార్డు ఇస్తున్నట్లు కూలీలు తెలియజేస్తున్నారు వారి వద్ద నుండి 500 నుండి 1000 రూపాయల వరకు జాబ్ కార్డుకు డిమాండ్ చేస్తున్నట్లు కూలీలు తెలియజేస్తున్నారు పనికిరాని కూలీలు లీడర్షిప్ ని ఎన్నుకొని ఒక్కొక్క కూలి దగ్గర నుండి కొంత డిమాండ్ చేస్తున్నట్లు వారు ఇవ్వకపోతే వారికి పని ఇప్పించకపోవడంపై చర్చ అంశ్నాగా మారింది. ఉపాధి హామీ లో వందరోజుల పనిని కల్పించడంపై ఫీల్డ్ అసిస్టెంట్ ట్లు నిరక్ష ్య ధోరణి పై పై అధికారులకు విన్నవించినా ఫలితం శూన్యం లేదని మహాత్మా గాంధీ ఉపాధి హామీ పథకంలో డబ్బు హోందాత్నన ఉన్న రైతు కూలీలకే పశువుల సెడ్లు. కళ్ళలు.డ్రిప్పులు జంగల్ కటింగ్ లాంటి వి క్నొత్త ముత్తచెప్పితేనే పని కల్పిస్తారని కూలీల వాదానా...సంబంధిత అధికారుల పర్యవేక్షణ చాలా అవసరం.అంటున్న ప్రజానీకం......



## గంజాయి నిర్మూలన ధ్యేయంగా పని చేయాలి..

### అరెస్ట్ కేసుల్లో మూలాలకు వెళ్ళి విచారించాలి
### వరంగల్ పోలీస్ కమిషనర్ సన్‌ప్రీత్ సింగ్

*వరంగల్ క్రైం ఏప్రిల్ 4 ప్రభాత వా*

గ్తంజాయి కేసుల్లో రవాణాకు పాల్పడే వ్యక్తులతో పాటు గంజాయి అందించే స్వీకరించే వ్యక్తులను అరెస్టు చేయాల్సి ఉంటుందని వరంగల్ పోలీస్ కమిషనర్ అధికారులకు సూచించార. శుక్రవారం ఫిబ్రవరి మాసం నేర సమీక్షా సమావేశాన్ని కమిషనరేట్ కార్యాలయములో నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో రౌడీ షీటర్లను పోలీస్ స్టేషన్ పిలిపించడం కాకుండా, అధికారులు రౌడీ షీటర్లను వ్యక్తిగతం కలుసుకోవడం లేదా పరిసరాల్లో ఉండే రౌడీ షీటర్ ప్రస్తుత స్థితిగతులను అరా తీయాలని అన్నార. ఆస్తి నేరాలకు సంబంధించి అధికారులు జైలు నుండి విడుదలయ్యే నిందితుల సమాచారాన్ని సేకరించాలని, ఆస్తి నేరాల్లో పోలీస్ హట్ స్పాట్లుగా గుర్తించి, అధికంగా నేరాలు జరిగే ప్రాంతాల్లో ముమ్మర పెట్రోలింగ్ నిర్వహించాలని అన్నారు. డ్రంక్ అండ్ డ్రైవ్ తనీఖీలు మద్యం సేవించి వాహనాలు తనికీలు ముమ్మరంగా నిర్వహించడంతో పాటు, ట్రై సిటి పరిధిలో ట్రాఫిక్ పోలీసులతో పాటు పోలీస్ స్టేషన్ అధికారులు సైతం డ్రంక్ అండ్ డ్రైవ్ తనీఖీలు నిర్వహించాలని సూచించారు. పోలీస్ స్టేషన్ వచ్చే ఫిర్యాదులపై స్టేషన్ తప్పనిసరిగా కేసులను నమోదు చేయాలని, ప్రధానంగా ప్రజావాణి నుండి ఫిర్యాదులపై అధికారులు తక్షణమే స్పందించాలని అధికారులను హెచ్చిరించారు. ఈ సమావేశంలో డిసిపిలు షేక్ సలీమా, రాజమహే ంద్రనాయక్, అంకిత్‌కుమార్, జనగాం ఏఎస్పీ చైతన్య, ఏ.ఎస్పీ మనాన్‌భట్, అదనపు డిసిపిలు రవి, సురేష్ కుమార్ ఏసిపిలు, ఇన్స్పెక్టర్లు, ఎస్.ఐలు పాల్గోన్నారు.



## నిరుపేదలకు సన్న బియ్యం అందించడమే ప్రభుత్వ లక్ష్యం

### వరంగల్ పశ్చిమ శాసన సభ్యులు నాయిని
### 29 వ డివిజన్ లో మేయర్ తో కలిసి సన్న బియ్యం పథకాన్ని ప్రారంభించిన శాసనన సభ్యులు...

*వరంగల్ బ్యూరో, ప్రభాత వార్త*

నిరుపేదలకు సన్న బియ్యం అందించడమే ప్రభుత్వ లక్ష ్యం అని వరంగల్ (పశ్చిమ) శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి, మేయర్ శ్రీమతి గుండు సుధారాణిఅన్నారు.నగర మేయర్ ప్రాతినిధ్యం వహిస్తున్న 29 వ డివిజన్ రామన్న పేటలో అర్హులైన లబ్ధిదారులకు సన్న బియ్యం పథకాని అందజేసి లాంఛనం గా ప్రారంభించారు.అనంతరం వారు మాట్లాడుతూ ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి పేదలందరు తినే విధంగా సన్న బియ్యం పథకాన్ని ఉగాది రోజున హుజూర్ నగర్ లో ప్రారంభించి అందుబాటులోకి తీసుకు రావడం జరిగిందనికాంగ్రెస్ పార్టీ ఎన్నికల మ్యానిఫెస్టో లో ఇచ్చిన హామీ మేరకు ముఖ్యమంత్రి సన్నబియ్యం పంపిణిని లాంచనంగా ప్రారంభి ంచారని నియోజక వర్గం లోని రామన్న పేటలో ప్రారంభించడం సంతో షం గా ఉందని దేశంలోనే తొలిసారిగా రేషన్ కార్డ్ దారులకు ఉచితంగా సన్న బియ్యం కార్యక్రమాన్ని ప్రభుత్వం ప్రవేశ పెట్టిందని తాము తీసుకొచ్చిన సన్న బియ్యం పథకం చరిత్రలో నిలిచిపోతుందని ముఖ్యమంత్రి సీఎం రేవంత్ రెడ్డి నిరంతరం పేదల సంక్షేమం కోసమే ఆలోచిస్తుందని అందుకే వారి ఆకలి తీర్చేందుకు వినూత్నం పథకానికి శ్రీకారం చుట్టిందని అన్నారు. ముఖ్యమంత్రి పేద ప్రజల పక్షపాతి అని చరిత్రలో మొదటి సారిగా అర్హులైన పేద లకు ప్రతి ఒక్కరికి 6 కిలోల సన్న బియ్యాన్ని అందజే స్తున్నారని తెలిపారు.ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు ఒరుగంటి పూర్ణ, ఎక్స్ కార్పొరేటర్ బుద్ధ జగన్, పూర్ ఖాన్, ఏం డి రఫీక్, బొమ్మ సురేష్, ఎం బి హలీం, గుర్రం మహేష్, ముప్పు సతీష్, కేశవరాజు నటేష్ కొలిపాక పద్మ, మిట్టపల్లి స్వరూప, కటకం విజయ, కోర్రె ఆశా రాణి, శ్రీని వాస్, అల్వాల స్వరూప, ఒరుగంటి శ్రీకాంత్, సౌరం బాలకృష్ణ నలగంటి వినయ్, బుర్ర శ్రవణ్ కుమార్, సందరగిరి రమేష్, మాడిశెట్టి మూర్తి పాకాల లక్ష ్మణ్, జలంధర్, డీలర్ అసోసియేషన్ అధ్యక్షుడు లక్ష ్మణ్ డీలర్ సంజీ వయ్య బూత్ కన్వీనర్లు కాంగ్రెస్ ముఖ్య నాయకులు అందరూ పాల్గొన్నారు.



# వరంగల్ వార్త

## ఈ నెల 24న పిపిటి ప్రవేశ పరీ 24న పీపుల్స్ ప్రోగ్రెస్ ట్రస్ట్ ప్రవేశ పరీ కరపత్రం ఆవిష్కరణ

*వరంగల్ బ్యూరో, ప్రభాత వార్త*

ఈనెల 24వ తేదీన టీఎస్ యుటిఎఫ్ ఆధ్వర్యంలో పీపుల్స్ ప్రోగ్రెస్ టెస్ట్( పిపిటి) ప్రవేశ పరీక్ష నిర్వహించబడుతుందని టీఎస్ యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి సోమశేఖర్ తెలిపారు. శుక్రవారం టీఎస్ యుటిఎఫ్ భవన్ లో జరిగిన సమావేశంలో ప్రవేశ పరీక్షకు సంబంధించిన కరపత్రాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సోమశేఖర్ మాట్లాడుతూ 4, 5,6



తరగతి విద్యార్థులకు 5,6,7 తరగతుల ప్రవేశం కోసం నిరుపేద కుటుంబాలకు చెందిన, తల్లిదండ్రులు లేని విద్యార్థులు ఈ పరీక్ష రాయవచ్చని తెలిపారు. 80 మార్కులకు ఈ ప్రవేశ పరీక్ష ఉంటుందని ,తెలుగు ,గణితం ,ఇంగ్లీష్ మరియు పరిసరాల విజ్ఞాన శాస్త్రం సంబంధించి ప్రశ్నలు ఇవ్వబడతాయని ఒక్కొక్క సబ్జెక్టు 20 మార్కులు మల్టిపుల్ ఛాయిస్ మరియు ఒక్కమాటలో జవాబు రూపంలో ప్రశ్నలు ఉంటాయని తెలిపారు. అర్హత పొందిన విద్యార్థులకు డిగ్రీ వరకు ఉచిత హాస్టల్ ప్రవేశంతో కూడిన ఉచిత విద్య అందజేస్తారని తెలిపారు. మరిన్ని వివరాల కోసం 9948782101 ,+917013925656 ఫోన్ నెంబర్లలో సంప్రదించవచ్చని తెలిపారు . ఈనెల 18 వరకు దరఖాస్తు చేయడానికి చివరి తేదీ అని తెలిపారు. ఇంకా ఈ కార్యక్రమంలో టీఎస్ యుటిఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు ఏ రాజా రామ్ ,జిల్లా ప్రధాన కార్యదర్శి పెండెం రాజు, జిల్లా కార్యదర్శులు సిఎస్ఆర్ మల్లిక్ ,కే సదానందం ,కే మోజేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఏకశిల డీజీ స్కూల్ లో ఘనంగా గ్రాడ్యుయేషన్ డే

*వరంగల్ బ్యూరో, ప్రభాత వార్త*

శుక్రువారం వరంగల్ శివనగర్ లోని "ఏకశిల డీజీ స్కూల్ " లో " యూకేజీ విద్యార్థుల "గ్రాడ్యుయేషన్ డే " ను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఏకశిలా విద్యాసంస్థల చైర్మన్ గౌరు తిరుపతి రెడ్డి హాజరై విద్యార్థులను అభినందించారు. పిల్లలు యూకేజీ పూర్తి చేసుకొని ఒకటవ తరగతి ప్రమోట్ అవుతున్న సందర్భంగా వివిధ వేషధారణలతో, ఆట పాటలతో, అందరిని అలరింపజేశారని కితాబులు ఇచ్చారు.పిల్లలు వారి వారి ప్రతిభతో ఏర్పాటు చేసిన పద ప్రయోగాలు, చిత్రాలు వంటివి ఏర్పాటు చేస.ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ బేతి కొండల్ రెడ్డి మాట్లాడుతూ నేటి బాలలే రేపటి పౌరులు, చిన్నతనము నుండే విద్య పట్ల , సమాజం పట్ల, పిల్లలు మంచి అవగాహనకు వచ్చేటట్లు చేయడం ప్రదానం అన్నారు. పాల బుగ్గలతో మెరిసి పోతున్న ఈ పిల్లలు రేపటి రోజున గొప్ప స్థాయికి వస్తారని వారిని, తీర్చి దిద్దడంలో తల్లి దండ్రులు ప్రైమరీ టీచర్లు చేస్తున్న కృషిని కొనియాడారు.ఈ కార్యక్రమంలో డైరెక్టర్ బేతి కొండల్ రెడ్డి , వైస్ ప్రిన్సిపాల్ శ్రీ లవ కుమార్, ఇంచార్జి మేడం స్వప్నలత , సౌజన్య , అనుష, అనుష కుమారి , స్వాతి , సంధ్య ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు , విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.



# జనగామ వార్త

## అవినీతి అక్రమాలకు పాల్పడే పల్లా.. మాట్లాడే అర్హత నీకులేదు

**- ఎమ్మెల్యే కడియం శ్రీహరి**

*చిల్పూర్, ఏప్రిల్ 4 ప్రభాతవార్త :* అధికారాన్ని, కేసీఆర్‌ను అడ్డుపెట్టుకుని అడ్డగోలుగా సంపాదించి అవినీతి అక్రమాలకు పాల్పడిన పల్లా రాజేశ్వరరెడ్డి అహంకారంతో మాట్లాడుతున్నాడని, నా గురించి మాట్లాడే అర్హత లేదని స్టేషన్‌ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి విమర్శించారు. శుక్రవారం చిల్పూరు మండలం చిన్నపెండ్యాలలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే కడియం శ్రీహరి మాట్లాడుతూ స్టేషన్‌ఘనపూర్ నియోజకవర్గ అభివృద్ధికి 800కోట్ల నిధులు మంజూరు తీసుకువచ్చిన పనులకు సంబందించిన జీవోలను కూడా ప్రజలందరి ముందు ఉంచానని తెలిపారు. నియోజకవర్గ చరిత్రలో ఏనాడూ లేని విధంగా భారీ బహిరంగ సభ ఏర్పాటు చేసి స్వయంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేయించినట్లు వెల్లడించారు. శంకుస్థాపన చేసిన పనులు టెండర్లు పూర్తయి పనులు ప్రారంభం అవుతున్నాయని తెలిపారు. సీఎం శంకుస్థాపన చేసిన 29 శిలాఫలకాలకు సంబందించిన పూర్తి వివరాలను తెలిపేందుకు సిద్ధంగా ఉన్నానని అన్నారు. అభివృద్ధి నిధులకు సంబందించి నేను చెప్పిన మాటలు అబద్ధం అని నిరూపిస్తే ప్రజలకు క్షమాపణ చెబుతానని, నిజమని తెలితే నువ్వు క్షమాపణ చెబుతావా అని సవాల్ విసిరారు. కేసీఆర్ చుట్టూ తిరిగిన పల్లా రాజేశ్వర్‌రెడ్డి అధికారాన్ని కేసీఆర్‌ను అడ్డంపెట్టుకొని అక్రమంగా వందలకోట్ల ఆస్తులు



సంపాదించి ఇప్పుడు అహంకారంతో, పైసల బులుపుతో ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతున్నాడని మండిపడ్డారు. బిఆర్ఎస్ పార్టీని భ్రష్టు పట్టిచ్చిందే పల్లా రాజేశ్వర్‌రెడ్డి అని ఆరోపించారు. జనగామలోనీ గెలుపు ఏ రకంగా వచ్చిందో అందరికీ తెలుసని అన్నారు. తెలంగాణ ప్రజలు కేసీఆర్‌కే కర్రు కాల్చి వాత పెట్టారని, మొన్న జరిగిన పార్లమెంట్ ఎన్నికలలో వచ్చిన మెజారిటీనే దానికి నిదర్శనమని తెలిపారు. అహంకారం తగ్గించుకొని, వాస్తవాలు తెలుసుకొని మాట్లాడాలని సూచించారు. కేవలం కాంగ్రెస్‌పార్టీపైన, ప్రభుత్వ పథకాలపైన విమర్శలు చేయడమే పనిగా పెట్టుకున్నారని ఆగ్రహం వ్యక్తంచేశారు. నా గురించి మాట్లాడే అర్హత గాని, స్థాయి గాని పల్లా రాజేశ్వర్ రెడ్డికి లేదని స్పష్టం చేశారు. దేవాదుల ప్రాజెక్టు తలఎక్కడ ఉందో తోక ఎక్కడ ఉందో తెలియని వాళ్ళు కూడా దేవాదుల తెచ్చిందే నేను అని మాట్లాడుతున్నారని ఏద్దేవా చేశారు. ఉమ్మడి రాష్ట్రంలో నీటిపారుదల శాఖ మంత్రిగా దేవాదులకు రూపకల్పన చేసిందే నేను అని, ఆనాడు దేవాదుల దేవుని వల్ల కూడా కాదని పిండ ప్రధానాలు కూడా చేశారాని అన్నారు. ఇప్పుడు అదే దేవాదుల స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ వరప్రధాయిని అయిందని తెలిపారు. గత 15ఏళ్లుగా ఎమ్మెల్యేగా ఉండి నియోజకవర్గాన్ని, అభివృద్ధినీ ఏనాడూ పట్టించుకోలేదన్నారు. పైగా అవినీతి, అక్రమాలకు అడ్డాగా స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గాన్ని మార్చడాని ఆరోపించారు. పదవులు, పథకాలు అమ్ముకోవడం, తాగుడు, తినుడు పనిగా మార్చుకున్నారని ఏద్దేవా చేశారు. ఇలాంటి వాళ్ళు చేసే విమర్శలను పట్టించుకోనని అన్నారు. నా ఎజెండా నియోజకవర్గ అభివృద్ధి, నా ఎజెండా ప్రజా సమస్యలను పరిష్కరించడం మాత్రమే అని తెలిపారు. అంతే కానీ ప్రజలకు నష్టం కలిగించే పనులు ఏనాడూ చేయనని అన్నారు. నాకున్న ఏకైక సంకల్పం నియోజకవర్గాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేయడం, నియోజకవర్గంలోని ప్రతీ ఎకరానికి సాగునీరు అందించాలని, నా నియోజకవర్గ ప్రజల కష్ట సుఖలలో పాలుపంచుకుంటూ వారి ఋణం తీర్చుకోవడమే అని స్పష్టం చేశారు. బిఆర్ఎస్ నాయకులు నియోజకవర్గంలో జరిగే అభివృద్ధిని చూసి ఓర్వలేక విష ప్రచారాలు చేస్తున్నారని ఆరోపించారు. సమావేశంలో బుగులు వెంకటేశ్వర దేవస్థాన చైర్మన్ పొట్లపల్లి శ్రీధర్ రావు, మామిడాల లింగారెడ్డి, బొమ్మశెట్టి బాలరాజు, పోలపల్లి రంజిత్ రెడ్డి, గడ్డమీద వెంకటస్వామి, నియోజకవర్గ కాంగ్రెస్ యూత్ అధ్యక్షులు ఇల్లందుల విజయ్, ఇల్లందుల హరిబాబు, మండల ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలు ఖచ్చితంగా పాటించాలి

**- ఎస్ఐ రాజన్‌బాబు**

*జనగామ టౌన్, ఏప్రిల్ 4 ప్రభాతవార్త :*



ప్రతీ వాహనదారుడు ట్రాఫిక్ నిబంధనలు ఖచ్చితంగా పాటించాలని ఎస్ఐ రాజన్‌బాబు తెలిపారు. శుక్రవారం జనగామ పట్టణంలోని నెహ్రూపార్కు ఏరియాలో ద్విచక్రవాహనదారులకు సంబంధించిన పత్రాలను ఎస్ఐ రాజన్‌బాబు తనిఖీ చేశారు. ఈసందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ ప్రతీ ద్విచక్రవాహనదారుడు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, అలాగే వాహనానికి సంబంధించిన పత్రాలు అన్నికూడా వాహనంతోపాటు ఉంచుకోవాలని తెలిపారు. అదేవిధంగా ట్రాఫిక్ నిబంధనలు తప్పకుండా పాటించాలని లేనియెడల చట్టపరంగా చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు. తనిఖీ కార్యక్రమంలో ట్రాఫిక్ కానిస్టేబుళ్లు నిరంజన్, యాకయ్య, నాగరాజు, నరేష్ పాల్గొన్నారు.

## ఎల్ఓసి అందజేసిన ఎమ్మెల్యే కడియం

*రఘునాథపల్లి, ఏప్రిల్ 4 ప్రభాతవార్త :*



రఘునాథపల్లి మండలంలోని వెల్ది గ్రామానికి చెందిన కొయ్యడ శేఖర్‌కు అనారోగ్యంతో ఉండగా ఎల్ఓసి రెండు లక్షల 50 వేల రూపాయల చెక్కును స్టేషన్ఘన్పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి శుక్రవారం అందచేశారు. జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రాంబాబు, జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు లింగాల జగదీష్ చందర్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు కోళ్ల రవిగౌడ్, బొల్లం అజయ్, చెంచ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## నరేందర్‌రెడ్డిని పరామర్శించిన బీజేపీనాయకులు

*బచ్చన్నపేట, ఏప్రిల్ 4 ప్రభాతవార్త :* బచ్చన్నపేట మండల బిజెపి అధ్యక్షులు చిమ్ముల నరేందర్‌రెడ్డి తండ్రి రాంరెడ్డి వారం రోజుల క్రితం అనారోగ్యంతో మరణించగా వారి కుటుంబ సభ్యులను జిల్లా మండల నాయకులతో కలిసి రాష్ట్ర నాయకులు బేజాడి బీరప్ప పరామర్శించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు సోమిరెడ్డి, వెంకట్‌రెడ్డి, నాగేష్, గణేష్, సాయి, రవీంద్రచారి, రాంబాబు, చంద్రమోళి, రాజు, అరుణ్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.



## నేడు డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు

*జనగామ టౌన్, ఏప్రిల్ 4 ప్రభాతవార్త :* ఈనెల 5వ తేదీ (శనివారం)న డాక్టర్ బాబు జగజ్జీవన్ రామ్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించనున్నట్లు జిల్లా షెడ్యూల్ కులముల సంక్షేమాధికారి డాక్టర్ బి.విక్రమ్ తెలిపారు. జిల్లా కేంద్రంలోని ఆర్.అండ్.బి. అతిథిగృహం వద్ద శనివారం ఉదయం10గంటలకు డాక్టర్ బాబు జగజ్జీవన్ రామ్ విగ్రహానికి అధికారులు, ప్రజాప్రతినిధులు, సంఘాల నాయకులు, స్వచ్ఛంద సంస్థలు, తదితరులు విగ్రహానికి పూలమాలలు సమర్పించి నివాళులు అర్పించడం జరుగుతుందని, ఈ వేడుకలకు ప్రజలు అత్యధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

## అక్రమకేసులు ఎత్తివేయాలని ఎమ్మెల్యేకు వినతి

*జనగామ టౌన్, ఏప్రిల్ 4 ప్రభాతవార్త :*



జనగామ జిల్లా ఉద్యమ కారులు, విద్యార్థులపై పెట్టిన అక్రమ కేసులు ఎత్తివేయాలని నియోజకవర్గ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డికి ఉద్యమకారుల జేఏసీ ప్రధాన కార్యదర్శి విద్యార్థి జేఏసీ అధ్యక్షులు పిట్టల సురేష్ వినతిపత్రం అందచేశారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే స్పందించి పూర్తి వివరాలు సేకరించి సంబంధిత అధికారులతో మాట్లాడుతానని హామీ ఇచ్చారని తెలిపారు. అనంతరం సురేష్ మాట్లాడుతూ జనగామ జిల్లా సాధనలో భాగంగా జనగామ జిల్లా ప్రజలు ఐక్యమత్యంగా పోరాటం చేసి జిల్లాను సాధించుకోవడం జరిగింది అందులో భాగంగా ఉద్యమకారులపైన విద్యార్థుల పైన నమోదైన కేసుల పైన ఇంకా కోర్టుకు వెళ్తున్నామని, మరి ముఖ్యంగా విద్యార్థుల పైన కేసులు కావడం ద్వారా వారిపై చదువులకు ఇబ్బంది పడుతున్నారని, ఇతర ప్రాంతాలకు వెళ్లలేకపోతున్నారని, కొంతమంది సాధారణ జీవితం గడిపే వ్యక్తుల పైన అక్రమ కేసులు పెట్టడం ద్వారా వారి కుటుంబాలు ఇబ్బంది పడుతున్నాయని కావున వీరిపైన ఉన్నటువంటి కేసు ఇప్పటికైనా తొలగించాలని కోరడం జరిగింది ఈ కార్యక్రమంలో ఉద్యమకారులు, విద్యార్థులకు నోముల శ్రావణ్, తంగ కౌశిక్, వెంపటి అజయ్, వినోద్ నాయక్, అనిల్, ఈశ్వర్, సాయిచందు, అర్జున్ తదితరులు పాల్గొన్నారు.

## యువత స్వశక్తితో ఎదగాలి

**- ఎమ్మెల్యే కడియం శ్రీహరి**

*రఘునాథపల్లి, ఏప్రిల్ 4 ప్రభాతవార్త :*



యువత స్వయం ఉపాధి రంగాలలో రాణించి ఆర్థికంగా బలోపేతం కావాలని స్టేషనఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. శుక్రవారం రఘునాథపల్లి మండలకేంద్రంలోని సబ్‌స్టేషన్ సమీపంలో ఏర్పాటు చేసిన నూతన అక్షయ హోటల్ను ఎమ్మెల్యే కడియం ప్రారంభించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలు రుచికరమైన, నాణ్యమైన భోజనం అందించాలని అన్నారు. ఈకార్యక్రమంలో జనగామ జిల్లా గ్రంధాల సంస్థ చైర్మన్ రాంబాబు. జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు లింగాల జగదీష్ చందర్‌రెడ్డి, తాజామాజీ జడ్పీటీసీ బొల్లం అజయ్. సర్పంచ్ల పోరం మాజీ అధ్యక్షులు పోకల శివకుమార్. మండల పార్టీ అధ్యక్షుడు కోళ్ల రవి గౌడ్, ప్రధాన కార్యదర్శి కావటి భాస్కర్ యాదవ్, గడ్డమీది కిరణ్ గౌడ్, చెంచ రమేష్, జై రిపోతుల మహేందర్, జిల్లా యువజన నాయకులు లోనె శ్రావణ్ కుమార్. వడ్లకొండ శివప్రసాద్, బొమ్మెన భరత్, చిక్రమ్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా హనుమాన్ యజ్ఞం

*నర్మెట, ఏప్రిల్ 4 ప్రభాతవార్త :* హనుమాన్ మాల ధారణ స్వాములు శుక్రవారం హనుమంతపురంలో మహాయజ్ఞ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. గురుస్వామి బీరయ్య బెజాడి మల్లేశం ఆధ్వర్యంలో 52మంది స్వాములు ఆంజనేయ స్వామి వారికి చందన లేపనంతో ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తిశ్రద్ధలతో యజ్ఞాన్ని పూర్తిచేసిన అనంతరం ఇరుముడి మహాన్నదాన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా గ్రామంలో పండుగ వాతావరణం నెలకొంది ఈ నెల 12న హనుమాన్ జయంతి సందర్భంగా యాత్ర సందర్భంగా మాల విరమణకార్యక్రమం నిర్వహింపబడుతుందని స్వాములు తెలిపారు. కార్యక్రమంలో స్వాములు యాట క్రాంతి కుమార్, దూసరి శ్రీనివాస్, భైరగుని చంద్రమోళి, మూల కిరణ్, కాల్వరాజు, ఎదునూరి కరుణాకర్, గుండ్లపల్లి రాజు, శ్రీనివాస్ రాజేష్, ప్రవీణ్, దేవా, శేఖర్ భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# వైద్యాధికారిని విధుల నుండి తొలగించాలి




నర్సంపేట, ఏప్రిల్ 4, ప్రభాతవార్త
వరంగల్ జిల్లా వైద్య ఆరోగ్య శాఖలో పనిచేస్తున్న కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ ఆశా పోస్టుల నియామకంలో అవినీతికి పాల్పడినట్టు వచ్చిన వార్త కథనాలపై వైద్య ఆరోగ్యశాఖ ఉన్నతాధికారులు విచారణ చేసి విధుల నుండి బహిష్కరించాలని బిఆర్టియు జిల్లా అధ్యక్షుడు గోనె యువరాజు అన్నారు.కొత్తగా ఆశాలను రిక్రూట్ చేసుకోవాలంటే హెల్త్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్ కమిషనర్ నుండి నోటిఫికేషన్ జారీ అయిన తర్వాతే ఆశల నియామకాలు చేపట్టాలని సర్క్యులర్ ఉన్న నిబంధనలకు విరుద్ధంగా ఈ అధికారి చేతివాటం తీసుకోని వరంగల్ జిల్లాలో సుమారు 20మంది ఆశాలను ఎలా రిక్రూట్ చేశారని ప్రశ్నించారు.ఇన్చార్జి జిల్లా నర్సింగ్ అధికారిగా తప్పించి తను గతంలో నిర్వహించిన కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ తిరిగి విధులను అప్పగించడం శాఖపరమైన చర్యలు తీసుకున్నట్లు ఎలా అవుతుందని దీని వెనకాల రాజకీయ ఒత్తిడిలు ఉన్నాయని అన్నారు.ఈ కార్యక్రమంలో భవన నిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి పాలడుగుల రమేష్, హమాలి యూనియన్ రాష్ట్ర కార్యదర్శి కొల్లూరి లక్ష్మీనారాయణ, సారయ్య తదితరులు పాల్గొన్నారు.

## రేషన్ బియ్యం పంపిణి పారదర్శకంగా ఉండాలి

నల్లబెల్లి, ఏప్రిల్ 4, ప్రభాతవార్త



రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన చౌకధరల దుకాణం ద్వారా అందించే సన్నబియ్యం పంపిణి కార్యక్రమం పారదర్శకంగా ఉండాలని జిల్లా ముఖ్య ప్రణాళిక అధికారి, నల్లబెల్లి మండల ప్రత్యేకాధికారి బి.గోవిందరాజన్ పేర్కొన్నారు. మండలంలోని మూడవ రోజు రంగాపురం, ముచ్చింపుల ధర్మరావుపేట, నందిగామ, రేలకుంట, కొండాపురం, గోవిందాపురం, గుండ్లపహాడ్, మేడపల్లి, రాంపూర్ గ్రామాలలోని రేషన్ షాపుల్లో సన్నబియ్యం పంపిణి కార్యక్రమాన్ని అధికారులు ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రత్యేకాధికారి మాట్లాడుతూ రేషన్ బియ్యం పంపిణి ప్రతి రేషన్ కార్డు దారునికి తప్పనిసరిగా అందేవిధంగా రేషన్ డీలర్లు పారదర్శకంగా వ్యవహరించాలని ఆయన ఆదేశించారు. ప్రభుత్వం అందించే సన్నరేషన్ బియ్యం పక్కదారికి మళ్లించే ప్రయత్నం చేస్తే ఎంతటివారిపైన సంబంధిత శాఖల అధికారులచే చర్యలు తీసుకోబడుతాయని ఆయన పేర్కొన్నారు. అనంతరం గ్రామస్తులకు సన్నబియ్యం పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ ముప్పు కృష్ణ, ఎంపిడిఓ నర్సింహమూర్తి, వివిధ శాఖల అధికారులు, ఆయా గ్రామాల ప్రత్యేకాధికారులు, రేషన్ డీలర్లు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేసిన డివోహెచ్

ఖానాపురం, ఏప్రిల్ 4, ప్రభాతవార్త
మండల కేంద్రంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని డైరెక్టర్ ఆఫ్ హెల్త్ ఫ్యామిలీ వెల్ఫేర్ అధికారి డా.రవీంద్రనాయక్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆసుపత్రి పరిసరాలను తనిఖీ చేసి, రికార్డులను తనిఖీ చేశారు. అలాగే నేషనల్ హెల్త్ స్కీమ్‌పై అనగా ఎనిస్సిడి ట్యూబర్కోసిస్ లెప్రసీ, ఇమ్యూనైజేషన్, సీజనల్ వ్యాధులు, మహిళా ఆరోగ్య కార్యక్రమాలు తదితర నేషనల్ ప్రోగ్రామ్స్‌పై సమీక్ష నిర్వహించారు. అర్హులైన అందరికి ఆరోగ్య సేవలు అందించాలని క్షేత్రస్థాయిలో అన్ని ఆరోగ్య కార్యక్రమాలు అమలు జరిగేలా చూడాలని ఈ సందర్భంగా కోరారు. జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా.సాంబశివరావు, నర్సంపేట డిప్యూటి డిఎంహెచ్‌వో డా.ప్రకాష్, టీబీ ప్రోగ్రాం ఆఫీసర్ డా.ఆచార్య, ఎంసిడి ప్రోగ్రాం ఆఫీసర్ డా.రవీందర్, ఆయుష్మాన్ ఆరోగ్యం మందిర్ ప్రోగ్రాం ఆఫీసర్ డా.విజయ కుమార్, స్థానిక వైద్యాధికారులు డా.అరుణ్‌కుమార్, డా.జ్యోతి, పల్లె దవాఖాన డా.కల్పన, డా.సునిత, డా.రాకేష్, ఎన్ఎస్ సూపర్వైజర్ రేపూరి ప్రకాష్‌రెడ్డి, దామోదర్‌రెడ్డి, దేవిక, రాజయ్య, ఫార్మసిస్టు శ్రీనివాస్, స్టాఫ్ నర్సు చిన్ని ఎన్సీడీ స్టాఫ్ నర్సు సబిత ఆల్‌సబ్ సెంటర్ ఫస్ట్ అండ్ సెకండ్ హ్యాండ్ సోర్సింగ్, హెల్త్ అసిస్టెంట్, ఆశాలు పాల్గొన్నారు.



## ఇందిరా పార్కు వద్ద ధర్నాను విజయవంతం చేయాలి

నల్లబెల్లి, ఏప్రిల్ 4, ప్రభాతవార్త



ఈ నెల 8న సిపిఐ(ఎంఎల్) న్యూడెమక్రసి రాష్ట్ర కమిటి పిలుపు మేరకు కేంద్ర ప్రభుత్వం ఆపరేషన్ పేరుతో ఎన్‌కౌంటర్లు చేయడాన్ని నిరసిస్తూ ఈ నెల 8న హైదరాబాద్ పట్టణంలోని ఇందిరా పార్కు వద్ద జరిగే ధర్నాను అన్ని వర్గాల ప్రజలు పాల్గొని విజయవంతం చేయాలని ఆ పార్టీ జిల్లా నాయకుడు ఎలకంటి రాజేందర్ గంగుల దయాకర్ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా మండలంలోని కొండాపూర్ శివారు మురళినగర్, గణేష్‌నగర్ గ్రామాలలో గోడపత్రికను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ఆర్ఎస్ఎస్ సంస్థతో కుమ్మక్కై మూడోసారి అధికారంలోకి వచ్చిన తర్వాత దేశ ప్రజా ప్రయోజనాలను కార్పొరేట్ శక్తులకు తాకట్టు పెడుతున్నాయని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఇందులో భాగంగానే ఆపరేషన్ కంగార్ పేరుతో చత్తీస్గడ్ రాష్ట్రంలోని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కలిసి ఎన్‌కౌంటర్ల పేరుతో నరమేదాన్ని సృష్టిస్తున్నాయని వారు పేర్కొన్నారు. అక్కడి ఆదివాసి ప్రజలపై అణిచివేత, దోపిడి, బూటకపు ఎన్‌కౌంటర్‌లను చేస్తూ వందలాది మంది ఆదివాసి ప్రజలను చంపేస్తూ దేశ భద్రతలో భాగంగా సరిహద్దుల్లో ఉండే సైన్యాన్ని ఈ ప్రాంతంలో దించి అక్కడి ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తున్నారని ఆయన దుయ్యబట్టారు. తక్షణమే ఆపరేషన్ కంగార్ పేరుతో చేస్తున్న ఎన్‌కౌంటర్లను నిలిపివేసి అడవినే నమ్ముకున్న అమాయక ఆదివాసి ప్రజలను మావోల పేరుతో ఎన్‌కౌంటర్ చేయడాన్ని నిలిపివేయాలని ఆయన కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ ఎన్‌కౌంటర్లకు నిరసనగా ఈ నెల 8న సిపిఐఎంఎల్ న్యూడెమక్రసి ఆధ్వర్యంలో హైదరాబాద్‌లోని ఇందిరాపార్కు వద్ద ధర్నా కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వారు కోరారు. పార్టీ, ప్రజా సంఘాల నాయకులు బీమగాని మల్లయ్య, శ్రీధర్, నరేష్, మల్లయ్య, విజయ్, స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

## కార్మికులకు వేతనాలు చెల్లించాలి

నల్లబెల్లి, ఏప్రిల్ 4, ప్రభాతవార్త



మహాత్మగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధిహామి పథకం అదనపు ప్రాజెకుటన అధికారి టెక్నికల్ అసిస్టెంట్, కంప్యూటర్ ఆపరేటర్స్, అటెండర్స్, ఫీల్డ్ అసిస్టెంట్ తదితర కేటగిరి వారికి నాలుగు నెలల వేతనాలు చెల్లించాలని కోరుతూ జిల్లా కలెక్టర్ సత్యశారదకు టీడీవీవీ జిల్లా కార్యదర్శి బట్టు సాంబయ్య పోస్టు ద్వారా వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్మికుల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని వెంటనే పెండింగ్‌లో ఉన్న వేతనాలు విడుదల చేయాలని ఆయన కలెక్టర్‌ను కోరారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్వీ మండల కన్వీనర్ గుగులోతు రాములునాయక్, వీహెచ్‌పీఎస్ మండల అధ్యక్షులు పులి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# నర్సంపేట వార్త

## నూతన వంగడాలతో వ్యవసాయం సాగు చేస్తే అధిక దిగుబడులు

దుగ్గొండి, ఏప్రిల్ 4, ప్రభాతవార్త



రైతులు నూతన వంగడాలతో వ్యవసాయం సాగు చేస్తే మేలైన పంటలు వస్తాయని నర్సంపేట హార్టికల్చర్ అధికారి జ్యోతి అన్నారు. మండలంలోని గోపాలపురం గ్రామంలో శుక్రవారం రైతు లోనె శ్రీనివాస్ పసుపు పంటను పరిశీలించారు. శేలం అనే రకాన్ని నాటడం జరిగిందన్నారు. ఈ రకాన్ని బెడ్ పద్ధతిని డ్రిప్ ఇరిగేషన్ విధానాంలో నాటడం జరిగిందన్నారు. రైతు 30 గుంటల విస్తీర్ణంలో నాటగా పసుపు సుమారు 20.25 టన్నుల పసుపు దిగుబడి రావడం జరిగిందన్నారు. రైతులు వ్యవసాయం సాగు చేసే ముందు విత్తనశుద్ధి చేసి విత్తితే మేలైన పంటలు వస్తాయన్నారు.

## పెద్దిని సన్మానించిన తిమ్మంపేట చిల్లి ఫార్మర్స్

నర్సంపేట, ఏప్రిల్ 4, ప్రభాతవార్త



చపాట మిర్చికి అంతర్జాతీయ స్థాయి గుర్తింపు తీసుకువచ్చిన నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డిని తిమ్మంపేట చిల్లి ఫార్మర్స్ ప్రొడ్యూసర్ ఆర్గనైజేషన్ కంపెని లిమిటెడ్ సంఘం ఎఫ్‌పీవో డైరెక్టర్లు, సభ్యులు శుక్రవారం సన్మానించారు. నర్సంపేట ప్రాంతంలో పండిస్తున్న చపాట మిర్చికి జియోగ్రాఫికల్ ఇండెక్స్ ట్యాగ్(జీటీ) సర్టిఫికెట్ లభించడం గర్వించదగ్గ విషయమన్నారు. ఎఫ్‌పీవో సంఘ సభ్యులకు, అధికారులకు, నియోజకవర్గ రైతులకు పెద్ది కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తిమ్మంపేట మిర్చి ఫార్మర్ ప్రొడ్యూసర్ ఆర్గనైజేషన్ డైరెక్టర్లు, సభ్యులు పాల్గొన్నారు.

## పేదల అభ్యున్నతే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

నర్సంపేట, ఏప్రిల్ 4, ప్రభాతవార్త
తెలంగాణ రాష్ట్ర నిరుపేదల అభ్యున్నతే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని నర్సంపేట మార్కెట్ చైర్మన్ పాలాయి శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం పట్టణ పరిధిలోని రామవరం, గురిజాల గ్రామాల్లో సన్నబియ్యం పంపిణి కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రతి నిరుపేద మూడు పూటల కడుపునిండా అన్నం తినాలనే దృఢ సంకల్పంతో ఈ పథకం ప్రవేశపెట్టడం జరిగిందన్నారు. ప్రతి యొక్క రేషన్ కార్డు లబ్దిదారుడు దీనిని వినియోగించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు కత్తి కిరణ్, గజ్జి రాజు, జినుకల కిరణ్, కమలాకర్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.



జయశంకర్ వార్త

# రాజీవ్ యువ వికాసం హెల్ప్ డెస్క్ లను ఏర్పాటు చేయాలి

## జయశంకర్ భూపాలపల్లి

## జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

ప్రభాతవార్త, జయశంకర్ భూపాలపల్లి బ్యూరో

మున్సిపల్, ఎంపిడిఓ కార్యాలయాల్లో రాజీవ్ యువ వికాసం హెల్ప్ డెస్కులు ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. శుక్రవారం రాజీవ్ యువ వికాసం దరఖాస్తులు స్వీకరణపై ఐడిఓసి కార్యాలయం నుండిమండల ప్రత్యేక అధికారులు, రెవెన్యూ, పంచాయతీ రాజ్, పరిశ్రమలు, ఎస్సి, ఎస్టీ, బిసి, మైనార్టీ సంక్షేమ శాఖల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఎంపిడిఓ, మున్సిపల్ కార్యాలయాల్లో రాజీవ్ యువ వికాసం దరఖాస్తులు స్వీకరించాలని తెలిపారు. వచ్చిన ప్రతి దరఖాస్తునుఓబీఎంఎంఎస్ పోర్టల్ లో అప్ లోడ్ చేయాలని ఆదేశించారు. దరఖాస్తులు ఉచితంగా ఇవ్వాలని, విక్రయించొద్దని లబ్ధిదారులకు దరఖాస్తులు పూర్తిగా ఉచితంగా ఇవ్వాలని సూచించారు. ఎవరైనా దరఖాస్తులకు డబ్బులు తీసుకుంటే పోలీసు కేసు నమోదుతో పాటు శాఖ పరంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. దరఖాస్తు దారులు దళారులను నమ్మొద్దని ఏదేని సలహాలు, సూచనలు కొరకు




ఎంపిడిఓ, మున్సిపల్ కార్యాలయాలను సంప్రదించాలని ఆయన తెలిపారు. యువతకు స్వయం ఉపాధి అవకాశాలను కల్పించేందుకు, ఆర్థిక సహాయం అందించడానికి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేయనున్న రాజీవ్ యువవికాసం పథకానికి దరఖాస్తులు స్వీకరించడానికి ఈ నెల 14వ తేది వరకు అవకాశం ఉన్నట్లు తెలిపారు. ఈ పథకం సమాచారం వివరాలు లబ్ధిదారులకు తెలిసేలా అన్ని ఎంపిడిఓ, మున్సిపల్ కార్యాలయాల్లో ఫ్లెక్సీలు ఏర్పాటు చేయాలని స్పష్టం చేశారు. హెల్ప్ డెస్క్ లు ద్వారా దరఖాస్తు చేయుటపై లబ్ధిదారులకు అవగాహన కల్పించాలని ఆదేశించారు. దరఖాస్తు చేసేందుకు వచ్చే ప్రజల పట్ల సిబ్బంది గౌరవంగా వ్యవహరించాలని ఏదేని ఇబ్బందులకు గురి చేస్తే చర్యలు తీసుకుంటామని అన్నారు. ఇప్పటి వరకు ఈ పథకానికి 4,479 దరఖాస్తులు వచ్చాయని, ప్రజలకు తెలిసేలా గ్రామ, గ్రామాన విస్తృత ప్రచారం చేయాలని ఆదేశించారు. దరఖాస్తుకు జాతపరచాల్సిన ధృవీకరణ పత్రాల సమాచారంపై ఫ్లెక్సీ ఏర్పాటు చేయాలని తెలిపారు. ఏ పథకానికి ఎలాంటి ఆధార పత్రాలు అవసరమో వివరంగా తెలియ చేయాలని సూచించారు. పథకానికి అవసరమైన పత్రాలు జాప్యం చేయకుండా ఆయా శాఖల అధికారులు తక్షణమే జారీ చేయాలని, జాప్యం చేయొద్దని సూచించారు. అనంతరం కలెక్టరేట్ లో ఏర్పాటు చేసిన రాజీవ్ యువ వికాసం హెల్ప్ డెస్క్ ను పరిశీలించారు. పథక సమాచారం ఇవ్వాలని, అవసరమైన దరఖాస్తులు అందుబాటులో ఉంచాలని సూచించారు. ప్రభుత్వ మార్గదర్శకాల మేరకు మండల, మున్సిపల్ స్థాయిలో విచారణ టీములు ఏర్పాటు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయలక్ష్మి ్శ, కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, డిఆర్డిఓ నరేష్, ఎస్సి, బిసి మైనారిటీ సంక్షేమ శాఖల అధికారులు సునీత, శైలజ, పరిశ్రమల శాఖ జిఎం సిద్దార్థ తదితరులు పాల్గొన్నారు.

# బదిలీ కార్మికులకు ఘన సన్మానం

భూపాలపల్లి, ఏప్రిల్ 04, ప్రభాతవార్త



భూపాలపల్లి ఏరియాలోని కేటీకే 5వ గని ఆవరణలో శుక్రవారం మొదటి షిఫ్ట్ లో గుర్తింపు సంఘం పిట్ సెక్రటరీ దోర్నాల తిరుపతి అధ్యక్షతన కేటీకే 5 వ గని నుండి ఓపెన్ కాస్ట్ కు రిలీవింగ్ తీసుకొని వెళుతున్న ఓవర్ మెనులకు సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో వారిని ఘనంగా సన్మానించడం జరిగినది. ఈ కార్యక్రమంలో గుర్తింపు సంఘం అసిస్టెంట్ బ్రాంచ్ సెక్రటరీ ఎండి ఆసిఫ్ పాషా, నారాయణమూర్తి, తిరుపతి రెడ్డి, శ్రీకాంత్, ప్రకాష్, నాగేంద్రబాబు, రాయమల్లు, ఏడుకొండలు, మేదరి శ్రీనివాస్, కమిటీ మెంబర్లు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయ వృత్తిలో పాశం సంజీవ రెడ్డి సేవలు ఎనలేనివి

## జిల్లా విద్యాధికారి ముద్రమళ్ళ రాజేందర్

మహాముత్తారం, ఏప్రిల్ 4, ప్రభాతవార్త



ఉపాధ్యాయ వృత్తిలో పాశం సంజీవ రెడ్డి సేవలు ఎనలేనివి అని జిల్లా విద్యాధికారి ఎం. రాజేందర్ అన్నారు. ఘనపురం మండలము చెల్పూర్ ఉన్నత పాఠశాలలో జిల్లా స్థాయి గెజిటెడ్ ప్రధానోపాధ్యాయుల రెండు రోజుల శిక్షణ లో భాగంగా ఈ నెల పదవీ విరమణ పొందుతున్న మహాముత్తారం మండల విద్యాధికారి, ములుగుపల్లి ఉన్నత పాఠశాల హెచ్ ఎం పాశం సంజీవ రెడ్డిని జిల్లా విఘ్యాధికారి రాజేందర్, గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు ఘనంగా సన్మానించారు. డీఈ ఓ మాట్లాడుతూ.. అన్ని వృత్తుల్లో కెల్లా ఉపాధ్యాయ వృత్తి పవిత్రమైనదని, ఈ వృత్తిలో ఉన్న గౌరవం మరే వృత్తిలో లేదన్నారు. సుదీర్ఘ కాలం పాటు వివిధ పాఠశాలల్లో అంకితభావంతో పనిచేసి ఎందరో మంది విద్యార్థుల భవిష్యత్తుకు బంగారు బాటలు వేసిన ఘనతవారికి కి దక్కుతుందని అన్నారు. వారికి పదవి విరమణ శుభాకాంక్షలు తెలిపారు. సేవా భావము తో పని చేసి వారు చేసిన పాఠశాల ల్లో, స్కూల్ కాంప్లెక్షు లోని పాఠశాల ల అభివృద్ధి కోసం విద్యార్థుల భవిష్యత్తు కోసం ఎన్నో సేవలు చేశారని, వారిని స్ఫూర్తిగా తీసుకొని నేటితరం ఉపాధ్యాయులు పనిచేయలన్నారు. మండల విద్యాధికారిగా జిల్లా స్థాయిలో గుర్తింపు పొందారని అన్నారు. జిల్లా మానిటరింగ్ అధికారి లక్ష్మన్, భూపాలపల్లి విద్యాధికారి దేవా నాయక్, గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు అశోక్, అన్నపూర్ణ, శైలజ, రాజు, లక్ష్మణ్ బాబు, ప్రకాష్, అశోక్, ప్రసాద్ పాల్గొన్నారు.

# ఆపరేషన్ కగార్‌ను వెంటనే నిలిపివేయాలి

గార్ల, ఏప్రిల్4 ప్రభాతవార్త:




ఛత్తీస్‌గడ్‌లో కేంద్రరాష్ట్ర ప్రభుత్వాలు చేపడుతున్న ఆదివాసీ జాతిహనాన్ని వెంటనే ఆపాలని, ఆపరేషన్ కగార్‌ను వెంటనే నిలిపివేయాలని సిపిఐ ఎంఎల్ న్యూడెమక్రసి మండల కార్యదర్శి జి.సక్రు డిమాండ్ చేశారు. ప్రజాధర్నాను జయప్రదం చేయాలని కోరుతు మండల పరిధి సత్యనారాయణపురం, చిన్నకిష్టాపురం గ్రామాలలో పోస్టర్ఆవిష్కరణ, ప్రచారం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతు కార్పోరేట్ సంస్థలకు అడవులను, అటవి సంపదన కట్టబెడితే తమ జీవనానికి, జాతిమనుగడకు ప్రమాదమని వ్యతిరేకిస్తున్న ఆదివాసిలపై మారణహోమం జరుగుతుందనిఅన్నారు. జీవించే హక్కుకు తీవ్రవిఘాతం ఏర్పడిందని, కేంద్రరాష్ట్రప్రభుత్వాల ఆదేశాల మేరకు కొనసాగుతున్న మారణహోమాన్ని నిలుపుదల చేసేందుకు అన్ని పార్టీలు, ప్రజా సంఘాలు, మేధావులు గొంతెత్తాలని ఆయన పిలుపునిచ్చారు. ఛత్తీస్‌గఢ్‌లోని జరుగుతన్న ఆదివాసి మారణహోమం నిలిపి ఆపరేషన్ కగార్‌ను నిలిపివేయాలని డిమాండ్ చేస్తు ఈనెల8న హైదరాబాద్‌లోని ఇంధిరాపార్కు వద్ద చేపట్టే ప్రజాధర్నాను జయప్రదం చేయాలని కోరారు. ఈకార్యక్రమంలో మాళోత్ సీతారాములు, బాణోత్ బిచ్చా, జగన్, రామా, సీతారాములు, వీరు, రాధమ్మ, భారతి, అనసూర్య, శారద, తదితరులున్నారు.

# అంగన్వాడీ కేంద్రంలో పోషణ మాసం

భూపాలపల్లి, ఏప్రిల్ 04, ప్రభాతవార్త




స్త్రీ శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న పోషణ మాసం సందర్భంగా శుక్రవారం భూపాలపల్లి పట్టణంలోని సుభాష్ కాలనీ అంగన్వాడి సెంటర్ 2 నందు గర్భిణీ స్త్రీలకు శ్రీమంతం కార్యక్రమం మరియు పిల్లలకు అక్షరాభ్యాసం కార్యక్రమాలు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డి డబ్ల్యు ఓ మల్లీశ్వరి మరియు సూపర్వైజర్ రజిత హాజరైనారు. అనంతరం వారు మాట్లాడుతూ అంగన్వాడి సెంటర్ పథకాలను ప్రతి ఒక్కరూ సద్వినియోగ పరచుకోవాలని, అలాగే గర్భిణీ స్త్రీలు తగు జాగ్రత్తలు తీసుకోవాలని కోరినారు. ప్రభుత్వం వారు అందించే పౌష్టికాహారాన్ని స్వీకరించి ఆరోగ్యాన్ని మెరుగుపరచుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సుభాష్ కాలనీ2 అంగన్వాడి సెంటర్ టీచర్ కే సుజాత, హెల్పర్ యశోదా దేవి మరియు తల్లులు, పిల్లలు ఇతరులు కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# యువత స్వశక్తితో సమాజానికి ఆదర్శంగా ఎదగాలి

గార్ల, ఏప్రిల్4 ప్రభాతవార్త:

చెడు వ్యసనాలకు లోనుకాకుండా, చెడుమార్గాలలో నడవ కుండా యువత స్వశక్తితో సమాజం గర్వించేటట్టు ఆదర్శంగా ఎదగాలని ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం అధ్యక్షులు వడ్లమూడి దుర్గాప్రసాద్ అన్నారు. మండల కేంద్రంలో నందకుమారస్వామి, కొమ్రరాజు జగదీష్ యువత స్వశక్తిగా ఏర్పాటు చేసుకున్న కిచెన్, కూల్‌డ్రింక్స్ షాపును ఆయన ముఖ్య అతిదిగా పాల్గొని ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతు



ఉన్నతచదువులు చదివి ఉద్యోగాలు పొందలేదని నిరుత్సాహం చెందనవసరం లేదని, ఉన్నత స్థాయిగా ఎదగడానికి ఎన్నో స్వశక్తి మార్గాలున్నాయని, వాటిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. స్వశక్తిని నమ్ముకుని ఇష్టపడి కష్టపడితే మంచి భవిష్యత్ తనంతటతానే దరిచేరుతుందని యువతకు సహకరిస్తు ఎదుగుదలకు ప్రతిఒక్కరు ప్రోత్సహించాలని సూచించారు. ఈకార్యక్రమంలో మాజిఎంపిపి మాళోత్ వెంకట్‌లాల్, కాంగ్రెస్‌పార్టి జిల్లా నాయకులు గుండా వెంకటరెడ్డి, నాయకులు గంగావత్ రాంసింగ్ నాయక్, హథిరాంనాయక్, పల్లా నర్సయ్య, లెనిన్, కోలకుమార్‌గౌడ్, కడియం వెంకన్న, యాకూబ్‌పాష, రెడ్డిమల్ల ఉమేష్, ప్రముఖులు, యువత బుడాన్, శ్రీనివాస్, ప్రశాంత్, శ్రీకాంత్, సందీప్, తదితరులున్నారు.

# కేటీకే ఓసిపి టు లో అండర్ మేనేజర్ టవల్స్ పంపిణీ

భూపాలపల్లి, ఏప్రిల్ 04, ప్రభాతవార్త

మండుతున్న ఎండలను దృష్టిలో ఉంచుకొని తోటి సింగరేణి కార్మికులకు ఎండ నుండి కాపాడడం కోసం భూపాలపల్లి ఏరియాలోని కేటీకే ఓసిపి టు అండర్ మేనేజర్, ఎస్సీ ఎస్టీ అసోసియేషన్ నాయకులు మోహన్ శుక్రవారం తెల్ల కాటన్ టవల్స్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్మికులు ఎండ తీవ్రత అధికంగా ఉన్నందున తగిన జాగ్రత్తలు తీసుకోవాలని లేని పక్షంలో వడదెబ్బకు గురయ్యే ప్రమాదం ఉందని సూచించారు. తోటి కార్మికులకు నితోదికంగా సహకారం అందించిన భూక్య మోహన్ ను పలువురు అభినందించారు. ఈ కార్యక్రమంలో వివిధ కార్మిక సంఘాలకు చెందిన నాయకులు బడితల సమ్మయ్య, రత్నం సమ్మిరెడ్డి, ఎన్ వి రావు తదితరులు పాల్గొన్నారు.



# అధికారులు అంకితభావంతో పనిచేయాలి

**-జాతీయ ఎస్టి కమిషన్ సభ్యులు హుస్సేన్‌నాయక్**



<u>మహబూబాబాద్ బ్యూరో,ఏప్రిల్4,ప్రభాతవార్త:</u> అధికారులు క్షేత్రస్థాయిలో అంకితభావంతో పనిచేస్తూ గిరిజన ప్రాంతాల అభివృద్ధికి తోడ్పడాలని జాతీయ ఎస్టి కమిషన్ సభ్యులు జాటోతు హుస్సేన్‌నాయక్ అన్నారు. శుక్రవారం కలెక్టరెట్‌లో కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ జిల్లాలోని గిరిజన, పేద, బడుగు బలహీన వర్గాల వారికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సంక్షేమ పథకాలు అందించాలన్నారు. ఐటిడిఏ ఏటూరునాగారం పరిధిలో మహబూబాబాద్ జిల్లా ప్రాంతం భాగస్వామ్యం ఉన్నందున గిరిజన గ్రామాల అభివృద్ధికి ప్రాజెక్టు డైరెక్టర్ పూర్తిసహకారం అందించాలని, గ్రామపంచాయతీ కార్యదర్శుల ద్వారా గ్రామాల్లో అంతర్గత అభివృద్ధి పనులు, పెండింగ్ పనులను వెంటనే పూర్తిచేయాలని అన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి ఇండ్లు మంజూరు చేయాలని, గ్రామాల్లో విద్యుత్, త్రాగునీటి సరఫరా, రోడ్ల నిర్మాణం తదితర సౌకర్యాలు కల్పించాలని అన్నారు. కేసముద్రం మండలంలోని తిమ్మంపేటలో 30మంది గిరిజనుల భూ సమస్యను వెంటనే పరిష్కరించాలని, జిల్లాలో నేషనల్ గ్రీన్ ఫీల్డ్ హైవే పనులు త్వరితగతిన పూర్తిచేయాలన్నారు. నెలికుదురు మండలంలో ఇటీవల వరదలు, భారీ వర్షాల నేపథ్యంలో చెరువులు, కట్టలు తెగిపోయాయని మరామత్తుల నిర్మాణాలకు ప్రతిపాదనలు పెండింగ్‌లో ఉన్నాయని వాటి స్థితిగతులను తెలుసుకొని రైతులకు మేలు జరిగే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. అధికారులు మారినా ప్రభుత్వ పరంగా శాఖల పరంగా జరిగే పనులను ఎలాంటి ఆటంకాలు లేకుండా నిర్వహించాలని అందుకు జిల్లా కలెక్టర్ స్థాయి నుండి గ్రామస్థాయిలో పంచాయతీ కార్యదర్శి వరకు పూర్తిస్థాయిలో విధులు నిర్వహించాలన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతోపాటు దాతల ద్వారా గ్రామాల అభివృద్ధికి కృషిచేయాలని సూచించారు. ఈ సమీక్ష సమావేశంలో జిల్లా ఎస్పి సుధీర్‌రాంనాథ్ కేకన్, ఐటిడిఏ ప్రాజెక్టు డైరెక్టర్ చిత్ర మిశ్ర, అధనపు కలెక్టర్‌లు లెనిన్ వత్సల్‌టొప్పొ, కె.వీరబ్రహ్మచారి, ఎన్‌పిడిసిఎల్ ఎస్.ఈ నరేష్, ఎక్సైజ్ సూపరింటెండెంట్ కిరణ్, డిఆర్డిఓ ప్రాజెక్ట్ డైరెక్టర్ మధుసూదనరాజు, డిఎస్పి తిరుపతిరావు, ఆర్డీవోలు గణేష్, కృష్ణవేణి, ఆయాశాఖల జిల్లా అధికారులు, ఎంపిడివోలు, తహశీల్దార్లు పాల్గొన్నారు.

## మహబూబాబాద్ వార్త



# పేదలకు వరం సన్నబియ్యం

**-డోర్నకల్ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ రామచంద్రునాయక్**

<u>మరిపెడ,ఏప్రిల్4,ప్రభాతవార్త:</u>



దేశంలో ఏ రాష్ట్రం అమలు చేయని తెల్లరేషన్ కార్డుదారులకు సన్నబియ్యం పథకాన్ని తెలంగాణ రాష్ట్రంలో ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్నామని ఈ పథకం పేదలకు వరం అని డోర్నకల్ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ డాక్టర్ జాటోతు రామచంద్రునాయక్ అన్నారు. శుక్రవారం మున్సిపాలిటి పరిధిలోని ఇంచార్జ్ మహిళా గ్రూపు వారి రేషన్ దుకాణాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేద, బడుగు, బలహీన వర్గాల ప్రజలకు కడుపునిండా అన్నం పెట్టడమే ప్రభుత్వ లక్ష్యం అన్నారు. పేద, మద్యతరగతి ప్రజలు దొడ్డు బియ్యం తినలేక తీవ్ర ఇబ్బందులు పడ్డారన్నారు. గత టిఆర్ఎస్ ప్రభుత్వం కోట్ల రూపాయలు వెచ్చించి పిడిఎస్ పథకాన్ని అమలు చేయగా అవి అక్రమార్కులకు, మిల్లర్లకు మాఫియాగా మారిందన్నారు. గత ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామిలను దశలవారిగా అమలు చేస్తున్నామని ప్రతిపక్ష పార్టీ నాయకుల మాటలు నమ్మవొద్దని సూచించారు. ఈ కార్యక్రమంలో మండలపార్టీ అధ్యక్షుడు పెండ్లి రఘువీరారెడ్డి, జిల్లా నాయకులు ఒంటికొమ్ము యుగంధర్‌రెడ్డి, పట్టణ అధ్యక్షులు తాజుద్దిన్, అంబరిష, శ్రీపాల్‌రెడ్డి, అఫ్జల్, రవికాంత్, కృష్ణమూర్తి, ఉప్పలయ్య, అప్సర్, సురేష్, వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేయాలి

**-జాతీయ రహదారిపై ధర్నా నిర్వహించిన రైతులు**

<u>మహబూబాబాద్ అగ్రికల్చర్,ఏప్రిల్4,ప్రభాతవార్త:</u>



మహబూబాబాద్ జిల్లాలో గురువారం రాత్రి కురిసిన అకాల వర్షానికి వ్యవసాయ మార్కెట్‌లో తడిసిన ధాన్యం, మిర్చి పంటసరకును కొనుగోలు చేయాలని రైతులు శుక్రవారం జాతీయ రహదారిపై బహుజన వాది డాక్టర్ వివేక్ ఆధ్వర్యంలో రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మిర్చి పంటకు కనీస మద్ధతు ధర రూ.26వేలు చెల్లించాలన్నారు. మార్చియార్డులో బస్తాలు తడువకుండా టార్పలిన్‌ల సౌకర్యం కల్పించాలన్నారు. స్పందించిన మార్కెట్ చైర్మన్ ఇస్లావత్ సుధాకర్ రైతులకు ఎలాంటి నష్టం జరుగకుండా చర్యలు తీసుకుంటామన్నారు. మిర్చి రైతులను ప్రభుత్వం ఆదుకుంటుందని హామి ఇచ్చారు. దీంతో రాస్తారోకో విరమింప జేశారు. ఈ రాస్తారోకోలో ఎల్‌హెచ్‌పిఎస్ రాష్ట్ర అధ్యక్షుడు గుగులోతు భీమానాయక్, విష్ణునాయక్, సాయికుమార్, శ్రీకాంత్, సూర్యప్రకాష్, శివవర్మనాయక్, జవహర్‌లాల్, రమేష్, శంకర్, చంద్రశేఖర్, వినయ్, రైతులు విజయబాయి, రవి, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# ముగిసిన ఉపాధ్యాయుల శిక్షణ

<u>మహబూబాబాద్ రూరల్,ఏప్రిల్4,ప్రభాతవార్త:</u> మహబూబాబాద్ జిల్లాలో నూతనంగా పదోన్నతి పొందిన స్కూల్ అసిస్టెంట్‌లకు, గెజిటెడ్ హెడ్మాస్టర్‌లకు నిర్వహించిన రెండు రోజుల శిక్షణ కార్యక్రమం శుక్రవారంతో ముగిసింది. ఈ ఈసందర్భండి జిల్లా విద్యాశాఖ అధికారి రవీందర్‌రెడ్డి మాట్లాడుతూ ఉపాధ్యాయులకు వారి వారి సబ్జెక్టుల్లో అనుసరించాల్సిన పద్దతులు, విద్యార్థుల్లో తీసుకరావాల్సిన అభ్యసన సామర్థ్యాలు తదితర అంశాలపై శిక్షణ ఇచ్చినట్లు తెలిపారు. శిక్షణలో నేర్చుకున్న ఉపాధ్యాయులు తాము నేర్చుకున్న సామర్థ్యాలను పాఠశాలలో అమలు చేస్తామని తెలపారు. ఈ శిక్షణా కార్యక్రమంలో క్వాలిటి కోఆర్డినేటర్ ఆజాద్ చంద్రశేఖర్, జిల్లా సైన్స్ అధికారి అప్పారావు తదితరులు పాల్గొన్నారు.



# సిఎం సహాయనిధిని సద్వినియోగం చేసుకోవాలి

**-ఎమ్మెల్యే రామచంద్రునాయక్**

<u>మరిపెడ,ఏప్రిల్4,ప్రభాతవార్త:</u>



సిఎం సహాయనిధి పథకాన్ని అర్హులందరు సద్వినియోగం చేసుకోవాలని డోర్నకల్ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ డాక్టర్ జాటోతు రామచంద్రునాయక్ అన్నారు. శుక్రవారం మండలంలోని తాళ్లఊకల్ గ్రామంలో ప్రమాదానికి గురై ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న లబ్ధిదారులకు సిఎంఆర్‌ఎఫ్ చెక్కులను అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రభుత్వం ఏర్పడిన 15నెలల్లోనే అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టిన ఘనత కాంగ్రెస్ పార్టీదే అన్నారు. రాష్ట్రంలో సబ్బండ వర్గాల అభివృద్ధే లక్ష్యంగా కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిదులు పనిచేస్తున్నారన్నారు. గత టిఆర్ఎస్ ప్రభుత్వ నాయకులు కమిషన్‌లు వచ్చే పథకాలు మాత్రమే అమలు చేసేవారని ఎద్దేవా చేశారు. వచ్చె నెలలో అర్హులందరికి తెల్లరేషన్‌కార్డులు మంజూరు చేయనున్నట్లు తెలిపారు. ఎవరు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని కొత్త రేషన్‌కార్డుల ప్రక్రియ నిరంతరం కొనసాగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మండలపార్టీ అధ్యక్షుడు పెండ్లి రఘువీరారెడ్డి, ఒంటికొమ్ము యుగంధర్‌రెడ్డి, తాజుద్దిన్, అప్సర్, అఫ్జల్, వెంకట్‌రెడ్డి, శ్రీపాల్‌రెడ్డి, కృష్ణమూర్తి, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# మహనీయుల జయంతి ఉత్సవాలను జయప్రదం చేయాలి

<u>మరిపెడ,ఏప్రిల్4,ప్రభాతవార్త:</u>



ఏప్రిల్ మాసంలో నిర్వహించే మహనీయుల జయంతి ఉత్సవాలను జయప్రదం చేయాలని కుల వివక్షత వ్యతిరేక పోరాట సంఘం మండల కమిటీ కన్వీనర్ బాణాల ఎల్లయ్య పిలుపునిచ్చారు. శుక్రవారం గంగుల వెంకటేష్ అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ ఏప్రిల్ 5న బాబు జగ్జీవన్‌రాం జయంతి, 11న మహాత్మ జ్యోతిరావుపూలే జయంతి, 14న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి సభలను కెవిపిఎస్ ఆధ్వర్యంలో మండలంలోని గ్రామగ్రామాన నిర్వహించాలని తెలిపారు. కెవిపిఎస్ నాయకులు పాల్గొన్నారు.

# తడిసిన ధాన్యాన్ని పరిశీలించిన అధికారులు

<u>బయ్యారం,ఏప్రిల్4,ప్రభాతవార్త:</u>



మండలంలోని సంగ్యతండా, వెంకట్రాపురం గ్రామపంచాయతీ పరిధిలో రాత్రి కురిసిన వర్షాలకు తడిసిన మొక్కజొన్న పంటలను మండల వ్యవసాయ అధికారి బి.రాంజీ, రెవెన్యూ అధికారి ఆర్.ఐ నారాయణ పరిశీలించారు. రైతులు తమ మొక్కజొన్న పంటను ఎత్తైన ప్రదేశాల్లో ఆరబెట్టుకోవాలన్నారు. రాబోయే రెండు రోజులు రైతులు అప్రమత్తంగా ఉంటూ తడిసిన పంటసరకును ఆరబెట్టుకోవాలన్నారు. రానున్న ఐదు రోజుల్లో అక్కడక్కడ వడగళ్ల వాన, ఉరుములు, మెరుపులతో కూడిన వర్షం పడే అవకాశం ఉందని హైద్రాబాద్ వాతావరణ కేంద్రం ప్రకటించినందున రైతులు జాగ్రత్తలు పాటించాలన్నారు.

# ఎస్ఎఫ్ఐ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలి

<u>కురవి,ఏప్రిల్4,ప్రభాతవార్త:</u> ఖమ్మంలో ఈ నెల 25,26,27తేదీలో జరిగే ఎస్ఎఫ్ఐ తెలంగాణ రాష్ట్ర ఐదో మహాసభలను జయప్రదం చేయాలని మండల కార్యదర్శి కొలిపాక వీరేందర్ అన్నారు. శుక్రవారం సంబందిత పోస్టర్‌లను ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ దేశంలో, రాష్ట్రంలో విద్యారంగ సమస్యలపై ఎస్ఎఫ్ఐ నిరంతరం పోరాటాలు చేస్తూ విద్యార్థులకు అండగా నిలుస్తుందన్నారు. భగత్‌సింగ్ వర్ధంతి, జయంతి కార్యక్రమాల సందర్భంగా బ్లడ్ డోనేషన్ క్యాంపులు, అన్నదాన కార్యక్రమాలు నిర్వహిస్తూ ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటున్నామన్నారు. ఈ కార్యక్రమంలో జక్కుల గణేష్, మహేష్, వినోద్, ప్రవీణ్, వీరన్న తదితరులు పాల్గొన్నారు.



# అద్దంకి యువసేన పండ్ల పంపిణీ





నెల్లికుదురు,ఏప్రిల్ 4, ప్రభాతవార్త

సామాజిక ఉద్యమనేత,తెలంగాణ శాసన మండలి సభ్యులు అద్దంకి దయాకర్ పుట్టిన రోజు వేడుకలను అద్దంకి యువసేన మండల అధ్యక్షులు బాణాల సంజీవ ఆధ్వర్యంలో శుక్రవారం మండల కేంద్రంలోని ప్రాథమిక అస్పత్రిలో రోగులకు పండ్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు రాంబాబు,రజిని కుమార్,బేతుమల్ల వెంకటయ్య, వెంకన్న, సతీష్,వీరన్న,గార అనీల్, వెంకన్న, యాదగిరి,గణేష్ తదితరులు పాల్గొన్నారు.

**తొర్రూరు** ః ఘనంగా అద్దంకి దయాకర్ జన్మదిన వేడుకలు మాల మహానాడు ఆధ్వర్యంలో ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. తొర్రూరు పట్టణ కేంద్రంలో రాష్టట అధ్యక్షులు పిల్లి సుధాకర్,జాతీయ కార్యదర్శి అశోద భాస్కర్ ఆదేశాల మేరకు మాల మహానాడు జిల్లా అధ్యక్షులు చిట్టిమల్ల మహేష్ ఆధ్వర్యంలో జన్మదిన సందర్భంగా శుక్రవారం స్థానిక ప్రభుత్వ ఆరోగ్య కేంద్రంలో కేకు కట్ చేసి రోగులకు పండ్లు పంపిణీ చేవారు. అనంతరం మహేష్ మాట్లాడుతూ అద్దంకి దయాకర్ ఒక సామాజిక ఉద్యమకారునిగా జాతీయ మాల మహానాడు వ్యవస్థాపక అధ్యక్షులుగా దయాకర్ అన్నా సేవలు మరువలేనివన్నారు. తెలంగాణ ఉద్యమంలో జాతీయ మాల మహానాడు పక్షనాజేఏసీ ముందు వరుసలో ఉండి కొట్లాడిన తెగువ తెలంగాణ ప్రజలందరికీ తెలుసు అని రాబోయే రోజుల్లో దయాకర్‌కు మంత్రి పదవి ఇవ్వాలని కోరారు. మాల మహానాడు జిల్లా యూత్ నాయకులు ఎనమాల రాకేష్ సీనియర్ నాయకుడు గారలాజర్ నెల్లికుదురు మండల అధ్యక్షులు కారం ప్రశాంత్ చిట్టిమల్ల కిరణ్,ఎనమాల లక్ష్మీ ప్రసన్న కుమార్,చిట్టిమల్ల గోపి,ఎనమాల బన్నీ మనోశివకుమార్ పాల్గొన్నారు.

## బయ్యారంలో ఉరుములతో కూడిన భారీ వర్షం

### -మండలంలో 112మిల్లీ మీటర్ల వర్షపాతం నమోదు

### -నీటిలో మునిగిన మక్కలు, ధాన్యం

బయ్యారం,ఏప్రిల్4,ప్రభాతవార్త:



బయ్యారం మండలంలో గురువారం రాత్రి ఉరుములతో కూడిన భారీ వర్షం కురిసింది. మండలంలో 112మిల్లీ మీటర్ల వర్షపాతం నమోదైనట్లు అధికారులు తెలిపారు. భారీ వర్షానికి మండలంలోని వెంకట్రాంపురం పంచాయతీలో నూర్పిడి చేసిన మక్కలు కళ్లాల్లో ఆరబోయడంతో 300క్వింటాళ్ల మేర మక్కలు నీటి మునిగిపోయాయి. దీంతో స్థానిక రైతులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. అకాల వర్షంతో నూర్పిడికి సిద్ధంగా ఉన్న మినుములు, పెసర, బొబ్బెర పంట తడిసిపోవడంతో తీవ్ర నష్టం వాటిల్లిందని రైతులు అంటున్నారు. మండలంలో కురిసిన భారీ వర్షానికి అనేకమంది రైతులు తమ పంటను కోల్పోయినట్లు సమాచారం.

## సిఎం సహాయనిధి చెక్కుల పంపిణీ

కురవి,ఏప్రిల్4,ప్రభాతవార్త:

రాష్ట్ర ప్రభుత్వం నుండి మంజూరైన సిఎం సహాయనిధి చెక్కులను శుక్రవారం మండలంలోని చీమలతండా, చంద్యతండా, నేరడ గ్రామాల్లో లబ్ధిదారులకు మండలపార్టీ అధ్యక్షుడు అంబటీ వీరభద్రం అంజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజ్యాంగం ప్రజలకు కల్పించిన స్వేచ్ఛ, సమానత్వాన్ని బిజెపి పార్టీ హరిస్తుందని, రాజ్యాంగాన్ని పరిరక్షించుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. అదేవిధంగా రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ కొర్ని రవీందర్‌రెడ్డి, పిఎసిఎస్ చైర్మన్ గార్లపాటి వెంకటరెడ్డి, బండి శ్రీనివాస్, రజినికాంత్, అనిల్, శ్రీధర్, నజీర్‌పాషా, శ్రీను, ప్రేమ్‌కుమార్, అనిల్‌కుమార్, యూత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## చలవేంద్రాన్ని ప్రారంభించిన ఆర్డీవో

నర్సంపేట, ఏప్రిల్ 4, ప్రభాతవార్త



ప్రతిభ స్వచ్ఛంద సేవ సంస్థ, వజినపల్లి లక్ష్మయ్య ఆధ్వర్యంలో అంబేద్కర్ సెంటర్లో చలివేంద్రాన్ని నర్సంపేట ఆర్డీవో ఉమారాణి చేతుల మీదుగా శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆర్డీవో మాట్లాడుతూ డివిజన్‌లోని ప్రజలందరు అవసరం నిమిత్తం నర్సంపేటకు వచ్చే వారికి అంబేద్కర్ సెంటర్లో చలివేంద్రం ద్వారా స్వచ్ఛమైన మంచినీటిని అందించడం, దాహార్తిని తీర్చడం అభినందనీయమన్నారు. సకల జీవకోటికి నీరే ప్రాణాదారం కాబట్టి నీటిని పొదుపుగా వాడుకోవాలని వృదా చేయకూడదని భూగర్భ జలాలను రాభోయే తరాల వారికి కూడా మనం అందించాలన్నారు. నర్సంపేట ఎంఆర్వో రాజేష్, వజినపల్లి లక్ష్మయ్య, వినియోగదారుల విజిలెన్స్ కమిటి మెంబర్ నాగెల్లి సారంగం, మొగిళిచర్ల రాము, వెంకటాచారి, కృష్ణ, రెవిన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

## పార్లమెంట్ సాక్షిగా రాజ్యాంగాన్ని బిజెపి అపహాస్యం చేసింది

### రాజ్యాంగం పుస్తకం కాదు పవిత్ర గ్రంథం

### ఎమ్మెల్యే మురళి నాయక్

ఇనుగుర్తి ప్రభాతవార్త ఏప్రిల్ 4




కేంద్రంలో నరేంద్ర మోడీ ప్రభుత్వానికి నిరంకుశ పాలనకు చరమగీతం పాడాలని భారత పార్లమెంట్ సాక్షి గా బాబాసాహెబ్ అంబేద్కర్ ను, రాజ్యాంగాన్ని బిజెపి అపహస్యం చేసిందని మహబూబాబాద్ డిసిసి అధ్యక్షులు భరత్ చందర్ రెడ్డి,ఎమ్మెల్యే భూక్య మురళి నాయక్ తీవ్రంగా విమర్శించారు కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షులు మల్లికార్జున కర్గే, యువ నాయకులు రాహుల్ గాంధీ పిలుపుమేరకు మండలంలోని కోమటిపల్లి గ్రామంలో శుక్రవారం జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే భూక్య మురళి నాయక్ హాజరై మాట్లాడుతూ నిండు పార్లమెంట్ సాక్షి గా అమిత్ షా అంబేద్కర్ ను అవమానపరిచారని భారతదేశమంతా గాంధీని పూజిస్తే బీజేపీ మాత్రం గాడ్సే ను పూజిస్తుందని ఎద్దేవా చేశారు భారత రాజ్యాంగం ప్రపంచంలోనే ఆదర్శంగా నిలిచిన గొప్ప గ్రంథమని దానిని పరిరక్షి ంచాల్సి న బాధ్యత ప్రతి పౌరుడి పైన ఉందని అందుకే జాతీయ కాంగ్రెస్ జై బాపు జై భీమ్ జై సంవిధాన్ కార్యక్రమాన్ని ప్రతి గ్రామ గ్రామాన ఇంటింటికి వెళ్లి రాజ్యాంగం విలువలను డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ స్ఫూర్తిని, మహాత్మా గాంధీ ఆశయాలను ముందుకు తీసుకెళ్లాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు అలాగే రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రజా పాలన ఆరు గ్యారంటీలను ఒక్కొక్కటిగా అమలుపరుస్తూ ముందుకు వెళుతుందని త్వరలోనే అర్హులైన పేదలకు ఇందిరమ్మ ఇండ్లు, యువ వికాసం పథకాలు ప్రారంభిస్తామని గ్రామాలలో తండాలలో కచ్చితంగా నిరుపేదలను గుర్తించి వారికి పథకాలు అందే విధంగా నాయ కులు కార్యకర్తలు కృషి చేయాలని ఇందిరమ్మ ఇండ్లు, యువ వికాసం పథకం పైన ఎవరైనా అక్రమాకు పాల్పడితే కఠినంగా చర్యలు తీసుకుం టామన్నారు.

## గ్రామపాలన అధికారుల నియామకానికి ధరఖాస్తుల ఆహ్వానం

మహబూబాబాద్ టౌన్,ఏప్రిల్4,ప్రభాతవార్త:

గ్రామపాలన అధికారుల నియామకానికి పూర్వ విఆర్‌వో, విఆర్‌ఏల నుండి ధరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్ తెలిపారు. అర్హత కలిగిన విఆర్‌వో, విఆర్‌ఏలు ఆన్‌లైన్‌లో ధరఖాస్తు చేసుకోవాలని, ధరఖాస్తు కాపిని స్వయంగా సంతకం చేసి జిల్లా కలెక్టర్

# తొర్రూరు వార్త

## నిర్మాణంలో ఉన్న గృహాన్ని ద్వంసం చేసిన దుండగులు

చిన్నగూడూరు,ఏప్రిల్4,ప్రభాతవార్త

మండలకేంద్రంలోని దాశరథి ప్రాంగణం సమీపంలో నిర్మాణంలో ఉన్న గృహానికి చెందిన పిల్లర్లను గురువారం రాత్రి గుర్తుతెలియని వ్యక్తులు ద్వసం చేశారు. వివరాల్లోకి వెళితె బాధితుడు నీలం శంకరయ్య కథనం ప్రకారం గత 40ఏళ్లుగా భూమిని సాగుచేసుకుంటున్నామని,ఇప్పుడు నాకు వచ్చిన వాటాలో గృహనిర్మాణం చేపట్టినట్లు తెలిపారు. ఈ క్రమంలో అర్ధరాత్రి జెసిబి, ఇతర వాహనాలతో కొందరు గుర్తుతెలియని వ్యక్తులు నిర్మాణంలో ఉన్న ఇంటి పిల్లర్లను ద్వంసం చేశారని పెర్కొన్నారు. స్థానిక పోలీస్ స్టేషన్, రెవెన్యూ అధికారులకు పిర్యాదు చేయడం జరిగిందని బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.

## ఐఎన్‌టిఎస్‌ఓ ఫలితాల్లో సత్తా చాటిన నలంద

తొర్రూరు,ఏప్రిల్ 04,ప్రభాతవార్త



పట్టణ కేంద్రంలోని శ్రీనలంద పాఠశాల విద్యార్థులు ఐఎన్ టిఎస్ఓ ఫలితాల్లో మరోసారి విద్యార్థులు విజయ దుందుభీ మోగించాలని పాఠశాల ప్రిన్సిపాల్ పాలడుగుల రవీందర్,డిన్ యాకన్న గౌడ్ తెలిపారు.గురువారం వారు మాట్లాడుతూ రాష్ట్రస్థాయిలో 9వ తరగతికి చెందిన జక్కే శ్రీరామ్ కి ప్రథమ బహుమతి 3వ తరగతికి చెందన వెన్నం హర్షిత్ రెడ్డికి ద్వితీయ బహుమతి 6వ,7వ తరగతికి చెందిన బీరెల్లి హన్విత,శ్రీరామ్ సునయన కి తృతియ బహుమతులు 4వ,5వ,7వ జంపాల అభినవ్,బొమ్మెర జశ్వంత్,తీగల శ్నితిక్‌రెడ్డి లకు 4,5 బహుమతులు సాధించారు.వీరితోపాటు 8 మందికి స్పెషల్,59 మందికి కన్సోలేషన్ బహుమతులు సాధించాలని మరో 65 మందికి గోల్డ్‌మేడల్ సర్టిఫికేట్లు సాధించారన్నారు.పాఠశాల మొత్తంలో 139 మంది విద్యార్థులు ఈ ఘణతను సాధించారని తెలిపారు.విద్యార్థులు జీవితంలో ఉన్నంత లక్ష్యాలు సాధించి పైకి ఎదగాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో మల్లెం పాటి శ్రీధర్,డైరెక్టర్ శ్రీవిద్య,డిజిఎమ్ చెతన్,ఎజీఎమ్ పధ్మకార్,జెడిఎసీ శివకోటేశ్వర్‌రావు,ఉపాధ్యాయులు అశ్విని,శ్వేతారెడ్డి,శ్రీపాల్,సంహితరాణి,ఉపాధ్యాయులు,ఉపాధ్యాయునీలు ,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## చలివేంద్రం ఏర్పాటు అభినందనీయం

తొర్రూరు,ఏప్రిల్ 04,ప్రభాతవార్త

రోజురోజుకు పెరుగుతున్న ఎండతీవ్రత నుండి బాటసారుల దాహర్తిని తీర్చడం కోసం బాలవికాస ఆధ్వర్యంలో చలివేంద్రం ఏర్పాటు చేయడం అభినందనీయమని మాజీ సర్పంచ్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఇసంపల్లి బాలకృష్ణ అన్నారు.తొర్రూరు మండలంలోని గుర్తురు గ్రామంలో బాలవికాలస అనుబంధ సంఘమైన జన వికాస సంఘం ఆధ్వర్యంలో బాలకృష్ణ సహకారంతో శుక్రవారం చలివేంద్రాన్ని ఏర్పాటు చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో బాలవికాస మెయిన్ కో ఆర్డినేటర్ జలగం శైలజ,కో ఆర్డినేటర్ శోభారాణి,మాజీ ఎంపీటీసీ కవిత,వార్డ్ సభ్యులు,బాలవికాస సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



## వైభవంగా ప్రతిష్ఠాపన వేడుకలు

### రామాలయంలో ధ్వజస్థంభం
### హనుమాన్ గుడిలో నవగ్రహాలు
### నాయకపల్లిలో ఆధ్యాత్మిక శోభ

*గూడూరు, ఏప్రిల్ 4, ప్రభాతవార్త*

మండలంలోని నాయకపల్లి గ్రామం నాలుగు రోజుల పాటు ఆధ్యాత్మికశోభను సంతరించుకుంది. ఈ గ్రామంలో ఒకేచోట పక్కపక్కనే ఉన్న రామాలయం, ఆంజనేయస్వామి ఆలయ ప్రాంగణాల్లో కొత్తగా చేపట్టిన పలు దేవతామూర్తుల విగ్రహాల ప్రతిష్ఠాపన, ధ్వజస్థంభ ప్రతిష్ఠాపన వేడుకలు కన్నుల పండుగగా కొనసాగాయి. పాంచరాత్ర ఆగమశాస్త్ర ప్రకారం మంత్ర, యంత్ర, తంత్రాత్మకంగా త్రయాహ్నిక దీక్షతో ఈ వేడుకలు కొనసాగగా గ్రామం వేదమంత్ర ఘోషతో మారుమోగింది. ఈనెల 2 నుండి ప్రారంభమైన ప్రతిష్ఠాపనోత్సవ వేడుకలు శుక్రవారం నాటితో ముగిసాయి. ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన అర్చకుల బృందం సాంప్రదాయ రీతిలో పూజాదికాలు నిర్వహించి నిర్ణయించిన ముహూర్తానికి శుక్రవారం విగ్రహాలు, ధ్వజస్థంభ ప్రతిష్ఠను పూర్తి చేసారు. రామాలయ ప్రాంగణంలో ధర్మకర్తలు, ఆలయ కమిటీ ఆధ్వర్యంలో, పక్కనే ఉన్న ఆంజనేయస్వామి గుడిలో హనుమాన్ భక్తమండలి ఆధ్వర్యంలో ఈ వేడుకలు నిర్వహించారు. రామాలయ ప్రాంగణంలో పూర్తిగా గ్రానైట్ రాయితో తయారు చేసిన ధ్వజస్థంభం, గణపతి, నందీశ్వరుడు, శివలింగం, సుబ్రహ్మణ్యస్వామి విగ్రహాలను ప్రతిష్ఠించగా ఆంజనేయస్వామి ఆలయ ప్రాంగణంలో నవగ్రహ విగ్రహాలు, గణపతి, సుబ్రహ్మణ్యస్వామి, ఒంటెవాహన విగ్రహాలను ప్రతిష్ఠించారు. ప్రతిష్ఠాపనోత్సవ వేడుకల సందర్భంగా గ్రామం మొత్తం ఆలయ ప్రాంగణాల వద్దకు తరలివచ్చింది. మహిళలు మంగళహారతులు, కొబ్బరికాయలతో ఆలయానికి చేరుకొని ప్రత్యేక పూజలు, హోమాలు, అర్చన కార్యక్రమాల్లో పాల్గొన్నారు. భక్తుల రామనామ స్మరణ, జయజయధ్వానాల మధ్య క్రేన్ సహాయంతో ధ్వజ స్థంభాన్ని ప్రతిష్ఠించారు. మొదటి నుండి రామాలయ ధర్మకర్తగా ఉన్న గ్రామ మాజీ సర్పంచ్ తనయుడు మాదాటి ధర్మేష్‌రెడ్డి ధ్వజస్థంభ, విగ్రహాల ప్రతిష్ఠ వేడుకను కూడా తన స్వంత ఖర్చుతో చేపట్టారు. ప్రతిష్ఠవేడుకల సందర్భంగా ఆలయ ప్రాంగణంలో శుక్రవారం అన్నప్రసాద వితరణ నిర్వహించారు. ఈ వేడుకల్లో రామాలయ నూతన కమిటీ ప్రతినిధులు మాధవపెద్ది సురేష్‌రెడ్డి, గోవర్ధనం మురళీధరాచార్యులు, బొబ్బ శ్రీనివాస్‌రెడ్డి, తండ సమ్మయ్య, ధర్మకర్త ధర్మేష్‌రెడ్డి కుటుంబ సభ్యులు, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొనగా ఆంజనేయస్వామి గుడిలో నిర్వహించిన వేడుకల్లో హనుమాన్‌భక్త మండలి సభ్యులు కుండె కుమారస్వామి, తండ శ్రీనివాస్, నల్లపురి వెంకన్న, గోపిశెట్టి శ్రీనివాస్, గంధం సురేష్ తదితరులు భాగస్వాములు కాగా ప్రతిష్ఠాపనోత్సవ వేడుకల్లో గ్రామానికి చెందిన పలువురు మాజీ ప్రజాప్రతినిధులు, గ్రామ పెద్దలు, యువకులు, మహిళలు పెద్దెత్తున పాల్గొన్నారు.



## గ్రామ పంచాయతి సిబ్బంది సమస్యలు వెంటనే పరిష్కరించాలి




*కొత్తగూడ ఏప్రిల్ 04 ప్రభాత వార్త*

తెలంగాణ ప్రగతిశీల గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ రెండవ మహాసభను జయప్రదం చేయాలని కొత్తగూడ, గంగారం సంయుక్త ప్రగతిశీల గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు మిడతపల్లి రవి పిలుపునిచ్చారు. శుక్రవారం మండల కేంద్రంలో మహాసభ గోడ పత్రికలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రవి మాట్లాడుతూ అన్ని



జిల్లాలలోని గ్రామపంచాయతీలో పనిచేస్తున్న సిబ్బంది సమస్యలను వెంటనే రాష్ట్ర ప్రభుత్వం పరిష్కరించాలని డిమాండ్ చేశారు. పెండింగ్ లో ఉన్న సిబ్బందికి ఇవ్వబడే వేతనాలను వెంటనే విడుదల చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. నిత్యం గ్రామపంచాయతీ పరిసర ప్రాంతాలను శుభ్రపరుస్తూ ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూస్తున్న సిబ్బందిపై గత ప్రభుత్వం, నేటి ప్రభుత్వం కూడా వివక్షత చూపుతూ సరిపడా జీతాలు ఇవ్వడం లేదని ఆయన ఆరోపించారు. మహబూబాబాద్ జిల్లాలో శనివారం ప్రారంభం కానున్న రాష్ట్ర మహాసభలను గ్రామపంచాయతీ సిబ్బంది అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ మహాసభలకు ముఖ్యఅతిథిగా టి యు సి ఐ రాష్ట్ర కార్యదర్శి సూర్యం టియుసిఐ ఉపాధ్యక్షులు ఏం హన్మేష్ తో పాటు తెలంగాణ ప్రగతిశీల గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు కొత్తపల్లి రవి, అరుణ్ కుమార్ తదితరులు పాల్గొని ప్రసంగిస్తారని తెలిపారు. కార్యక్రమంలో నాయకులు శంకర్, రాకేష్, ప్రభాకర్ పాపన్న తదితరులు పాల్గొన్నారు.

## ఆర్అండ్‌బి కార్యాలయ నిర్వహణపై నిర్లక్ష్యం

*గూడూరు, ఏప్రిల్ 4, ప్రభాతవార్త*

గూడూరులో నూతనంగా ఏర్పాటు చేసిన ఆర్అండ్‌బి సబ్‌డివిజన్ కార్యాలయ నిర్వహణలో నిర్లక్ష్యం రాజ్యమేలుతున్నదని టిబిఎస్‌ఎఫ్ రాష్ట్ర




కార్యదర్శి, అడ్వకేట్ భూక్య సురేష్‌నాయక్, మాజీ మండల కోఆప్షన్ సభ్యుడు ఎండి రహీం ఆరోపించారు. గూడూరు, కొత్తగూడ, గంగారం మండలాల్లో రోడ్లు భవనాలశాఖకు చెందిన పనుల పర్యవేక్షణ కొరకు పెద్ద దిక్కుగా ఏర్పాటు చేసిన ఈ కార్యాలయం ఎప్పుడు తెరిచి ఉంటుందో తెలియని పరిస్థితి ఉందని ఆరోపించారు. కార్యాలయంలో శుక్రవారం కూడా ఇదే పరిస్థితి ఎదురయిందన్నారు. పని వేళల ప్రకారం ఉదయం 10 గంటలకు తెరవవలసిన కార్యాలయం మధ్యాహ్నం 2 గంటల వరకు కూడా తాళం తీయలేదని, కనీసం అటెండర్ కూడా ఇక్కడ అందుబాటులో లేదని ఆరోపించారు. ఇది అధికారుల పనితీరులో నిర్లక్ష్యానికి నిదర్శనమని అన్నారు. ఈ వ్యవహారంపై జిల్లా ఉన్నతాధికారులు స్పందించి అవసరమైన చర్యలు చేపట్టాలని, కార్యాలయం క్రమం తప్పకుండా తెరిచి ఉంచేలా చూడాలని వారు విజ్ఞప్తి చేసారు.

## యువత డ్రగ్స్‌కు దూరంగా ఉండాలి

*కేసముద్రం, ఏప్రిల్ 4, ప్రభాతవార్త*

దేశ భవితకు పునాదులుగా ఉండే యువత డ్రగ్స్ వాడకానికి దూరంగా ఉండాలని కేసముద్రం ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ డి రాజు




హితవు చెప్పారు. కళాశాల ప్రాంగణంలో శుక్రవారం 'డ్రగ్స్ దుష్పరిణామాలు' అనే అంశంపై నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ప్రస్తుత సమాజంలో డ్రగ్స్ వాడకం పెరుగుతున్న క్రమంలో విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలన్నారు. డ్రగ్స్‌కు అలవాటు పడకుండా ఆరోగ్యకరమైన జీవితాన్ని గడపాలన్నారు. మానసిక స్థిరత్వం కొరకు యువత యోగా, స్పోర్ట్స్, సృజనాత్మక కార్యకలాపాల్లో పాల్గొనాలన్నారు. డ్రగ్స్ వాడకం మానవ శరీర ఆరోగ్యాన్ని, భవిష్యత్తును నాశనం చేస్తుందన్నారు. ఈ సందర్భంగా డ్రగ్స్ వల్ల కలిగే దుష్పరిణామాలు వివరిస్తూ ముద్రించిన వాల్‌పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో యాంటి డ్రగ్స్ కోఆర్డినేటర్ లెంకల సంతోష్‌రెడ్డి, అధ్యాపకులు సిహెచ్ మైసయ్య, గడిచెల రాజు, అలువాల యాదగిరి, ఎండి మున్ని, ఉడుత రవి, సోమ ప్రవీణ్ పాల్గొన్నారు.

## అకాల వర్షానికి నేలరాలిన మొక్కజొన్న
## పరిశీలిస్తున్న వ్యవసాయ అధికారులు

*కొత్తగూడ ఏప్రిల్ 4 ప్రభాతవార్త*

మండలంలోని పలు గ్రామాలలో గురువారం సాయంత్రం అకాల వర్షం వడ గండ్ల వానలకు 150 ఎకరాల లో మొక్క జొన్న పంట కు నష్టం వాటిల్లినట్టు గా ప్రాథమిక అంచనా వేసి ఉన్నత అధికారులకు నివేదించడం జరిగిందని మండల వ్యవసాయ అధికారి జక్కుల ఉదయ్ తెలిపారు. రేపటి



నుండి వ్యవసాయ విస్తరణ అధికారులు క్షేత్ర స్థాయి లో నష్ట పోయిన పంటలను రైతు వారీగా, పూర్తి గా పరిశీలించి తుది నివేదిక ను తయారు చేసి పంపించడం జరుగుతుందన్నారు.

## బద్దిపోచమ్మతల్లి గుడి వార్షికోత్సవ వేడుక

*గూడూరు, ఏప్రిల్ 4, ప్రభాతవార్త*

గూడూరులోని సనాతన శివాలయానికి అనుబంధంగా నిర్మించిన శ్రీబద్దిపోచమ్మతల్లి ఆలయ చతుర్థ వార్షికోత్సవ వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆరోజు వేకువజాము నుండే ఆలయ ప్రాంగణంలో ప్రత్యేక పూజలు, అమ్మవారి అభిషేకాలు, అలంకరణ సేవలు నిర్వహించారు. ఉదయం నుండి సాయంత్రం వరకు భక్తులు ఆలయానికి తరలివచ్చి అమ్మవారిని దర్శించుకొని మొక్కులు చెల్లించుకున్నారు. అమ్మవారికి భక్తి ప్రపత్తుల మధ్య తయారు చేసిన నైవేద్యాలను బోనాల రూపంలో సమర్పించారు. ఆలయ అర్చకుల ఆధ్వర్యంలో పూజాదికాలు నిర్వహించగా ఆలయ కమిటీ ప్రతినిధులు ఏపూరు రవీందర్‌రెడ్డి, పెనరి శివ, గాదె సాగర్‌ల ఆధ్వర్యంలో వార్షికోత్సవ వేడుకలను నిర్వహించారు.



## ఆర్టీసి కార్గో వాల్‌పోస్టర్ల ఆవిష్కరణ

*కేసముద్రం, ఏప్రిల్ 4, ప్రభాతవార్త*

భద్రాచల సీతారాముల కళ్యాణోత్సవం సందర్భంగా స్వామి వారి తలంబ్రాలను భక్తులకు చేరవేసేందు టిజిఎస్‌ఆర్టీసి ఆధ్వర్యంలో అందిస్తున్న కార్గో సేవలకు సంబంధించిన వాల్‌పోస్టర్లను శుక్రవారం కేసముద్రంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మహబూబాబాద్ డిపో మార్కెటింగ్ ఎక్స్‌గ్యూటివ్ సింగారపు వేలాద్రి మాట్లాడుతూ కళ్యాణోత్సవానికి భద్రాచలం వెళ్లలేని వారు స్వామి వారి తలంబ్రాలు పొందేందుకు రూ.151లు చెల్లించి ఆర్టీసి కార్గో సేవలను ఉపయోగించుకోవచ్చన్నారు. మండల ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో జాటోతు హరీష్, ఒలం వీరభద్రరావు, భూక్య నరేష్, ఎం వెంకటేశ్వర్లు, అంగోతు శివలాల్, దారావత్ అర్జున్, జన్ను శ్రీనివాస్ పాల్గొన్నారు.



## ప్రజాపాలన కౌంటర్లు తెరిచే ఉంటాయి

*గూడూరు, ఏప్రిల్ 4, ప్రభాతవార్త*

ఈనెల 5, 6 తేదీల్లో ప్రభుత్వ సెలవు దినాలు అయినప్పటికి మండల పరిషత్ కార్యాలయంలో ప్రజాపాలన కౌంటర్లు తెరిచే ఉంటాయని ఎంపిడిఓ వీరస్వామి తెలిపారు. రాజీవ్ యువ వికాసం పథకం ద్వారా లబ్ధిపొందేందుకు అభ్యర్థులు తమ దరఖాస్తులను ఈ కౌంటర్లలో అందజేయవచ్చని ఎంపిడిఓ తెలిపారు.

# సన్న బియ్యం పంపిణీ చేయడం చారిత్రాత్మకం

-సన్నబియ్యం పంపిణీలో దేశంలోనే మొదటి రాష్ట్రం తెలంగాణ

-రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రివర్యులు శ్రీధర్‌బాబు

-కాటారంలో సన్నబియ్యం పంపిణీలో పాల్గొన్న మంత్రి



కాటారం, ఏప్రిల్ 4, (ప్రభాతవార్త)

రాష్ట్ర ప్రభుత్వం ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా నిరుపేదలకు ఉచితంగా సన్నబియ్యం పంపిణీ చేయడం చారిత్రాత్మకమని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రివర్యులు దుద్దిళ్ళ శ్రీధర్‌బాబు అన్నారు. శుక్రవారం కాటారం మండలకేంద్రంలోని బిఎల్ఎం గార్డెన్‌లో పౌరసరఫరాల శాఖ ఆధ్వర్యంలో కాటారం, మహాముత్తారం, మల్హర్‌రావు, మహదేవపూర్, పలిమెల మండలాలకు చెందిన రేషన్ బియ్యం లబ్దిదారులకు జరిగిన సన్నబియ్యం ఉచిత పంపిణీ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని కొండపర్తి పద్మకు సన్నబియ్యం అందించి పథకాన్ని ప్రారంభించారు. ఈసందర్భంగా జరిగిన సమావేశంలో మంత్రి శ్రీధర్‌బాబు మాట్లాడుతూ..నిరుపేదలకు సన్నబియ్యం పంపిణీ చేయాలని చొరవ తీసుకున్న దేశంలో మొదటి రాష్ట్రం తెలంగాణ అని తెలిపారు. గొప్ప మానవీయ పథకాన్ని ప్రారంభించి మంత్రులు, కార్పోరేషన్ ఛైర్మన్‌లు, జిల్లా కలెక్టర్లు తినే సన్నబియ్యం నిరుపేదలకు అందిస్తున్నందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి, పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు. రాష్ట్రం అంతటా ఏప్రిల్ 1నుండి పిడిఎస్‌లో సన్నబియ్యం పంపిణీ ప్రారంభమయ్యిందని తెలిపారు. గతంలో వినియోగదారుల ప్రాధాన్యత తక్కువ ఉన్న దొడ్డుబియ్యం పంపిణీ ఫలితంగా పునఃవిక్రయం మరియు మళ్లింపు చర్యలు జరిగేవని దానివల్ల కోట్లాది రూపాయల ప్రజాధనం దుర్వినియోగం జరిగిందని తెలిపారు. ప్రజలు ఎక్కువగా సన్నబియ్యం ఇష్టపడతారని, వినియోగం కూడా ఎక్కువగా ఉంటుంది కాబట్టి సన్నబియ్యం వినియోగం పెంచడానికి మరియు దొడ్డు బియ్యం రీ సైక్లింగ్‌ను అరికట్టడానికి చౌక దుకాణాల ద్వారా సన్నబియ్యం పంపిణీని ప్రభుత్వం ప్రారంభించినట్లు తెలిపారు. 3.10కోట్ల మంది లబ్దిదారులకు సన్న బియ్యం పంపిణీ కోసం రాష్ట్ర ప్రభుత్వంపై అదనపు ఆర్థిక భారం దాదాపు రూ.2858 కోట్లు అవుతుందని అయినా నిరుపేదలకు సన్నబియ్యం పంపిణీ చేస్తున్నామని తెలిపారు. ప్రభుత్వంలో రేషన్ డీలర్లు భాగస్వాములని, ప్రభుత్వానికి ఎలాంటి ఇబ్బంది రాకుండా సక్రమంగా పంపిణీ చేయాలని, మీ సమస్యలను సానుకూలంగా పరిష్కరిస్తామని, లబ్దిదారులకు క్రమం తప్పకుండా సన్నబియ్యం ఇవ్వాలని సూచించారు. నిరుపేదలకు సన్నబియ్యం ఇచ్చేందుకు సన్నరకం ధాన్యానికి 2వేల కోట్ల రూపాయలు బోనసన ఇచ్చి రైతులకు అండగా నిలిచామని తెలిపారు. ప్రతి వ్యక్తికి 6కిలోల చొప్పున పంపిణీ చేస్తున్నామని, నలుగురున్న కుటుంబానికి నెలకు దాదాపు 1400రూపాయలు ఆదా జరుగుతున్నట్లు తెలిపారు. మంథని నియోజకవర్గంలో 41,045మంది కార్డుదారులున్నారని, ఈపథకం అమలుతో 1,17,069మంది లబ్దిదారులకు ప్రయోజనం చూకూరనుందని తెలిపారు. నియోజకవర్గంలో ఇల్లులేని నిరుపేదలకు 3,500ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తామని తెలిపారు. రానున్న 15రోజుల్లో ఇల్లు లేని నిరుపేదల జాబితా తయారు చేయాలని, అధికారులు అర్హులైన వారికి మంజూరు చేయాలని అన్నారు. నిలువ నీడలేని నిరుపేదలనే ఎంపిక చేయాలని, ఎలాంటి పైరవీలకు తావులేకుండా నిష్పక్షపాతంగా లబ్దిదారుల ఎంపిక జరగాలని అన్నారు. రాజీవ్ యువ వికాసం పథకం ద్వారా నిరుద్యోగ యువతీ, యువకులు స్వయం ఉపాధిని కల్పించనున్నట్లు తెలిపారు. ఈపథకానికి దరఖాస్తు చేయడానికి ఈనెల 14చివరి తేదీ అని తెలిపారు. మంజూరు ఉత్తర్వులు జారీ తదుపరి యూనిట్లు సక్రమంగా జరిగేలా చర్యలు తీసుకొని ఆదాయ వనరులు సమకూర్చుటకు చర్యలు చేపట్టనున్నట్లు తెలిపారు. గత ప్రభుత్వం వల్ల రాష్ట్ర ఆర్థిక పరిస్థితి దెబ్బతిందని, అయినప్పటికీ ఇచ్చిన మాట ప్రకారం అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్నామని తెలిపారు. అనంతరం రాష్ట్ర ట్రేడ్ కార్పోరేషన్ ఛైర్మన్ అయితా ప్రకాష్ రెడ్డి, జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మలు మాట్లాడారు. కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయలక్ష్మీ, కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, పౌరసరఫరాల అధికారి శ్రీనాథ్, పౌరసరఫరాల డిఎం రాములు, మండల ప్రత్యేకాధికారి, డిఆర్‌డిఓ నరేష్, పరిశ్రమల శాఖ జిఎం సిద్దార్థ, కాటారం డివిజన్ తహశీల్దార్‌లు, ఎంపిడిఓలు, కాంగ్రెస్ పార్టీకి చెందిన అన్ని విభాగాల నాయకులు, కార్యకర్తలు, 5మండలాల రేషన్ డీలర్లు, రేషన్ బియ్యం లబ్దిదారులు తదితరులు పాల్గొన్నారు.

## భద్రతా ప్రమాణాలు కట్టుదిట్టంగా అమలుచేయాలి

-జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా

జనగామ టౌన్, ఏప్రిల్ 4 (ప్రభాతవార్త) :



భారత ఎన్నికల సంఘం మార్గదర్శకాల ప్రకారం జిల్లా సమీకృత కార్యాలయాల భవన సముదాయంలో గల ఈవీఎం గోదాంను శుక్రవారం జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా భద్రతా నమోదు పుస్తకం, సీసీ కెమెరాల పనితీరు, మంటల నియంత్రణ పద్ధతులను పర్యవేక్షించారు. భద్రతా ప్రమాణాలను కట్టుదిట్టంగా అమలు చేయాలని పోలీసు సిబ్బందిని కలెక్టర్ ఆదేశించారు. ఈ పరిశీలనలో కలెక్టర్ వెంట జనగామ ఆర్డీఓ గోపీరాం, తహసీల్దార్ హుస్సేన్, కలెక్టరేట్ ఏఓ మన్సూర్, ఎన్నికల సూపరింటెండెంట్ శ్రీకాంత్, ఎన్నికల సిబ్బంది పాల్గొన్నారు.

## వాణిజ్య శాస్త్ర విభాగం ఆధ్వర్యంలో క్షేత్ర పర్యటన

నర్సంపేట, ఏప్రిల్ 4, (ప్రభాతవార్త)




ప్రభుత్వ డిగ్రీ కళాశాల నర్సంపేట (అటానమస్) వాణిజ్యశాస్త్ర విభాగం ఆంగ్ల విభాగం ఆధ్వర్యంలో క్షేత్ర పర్యటనలో భాగంగా స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, నర్సంపేట శాఖను సందర్శించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ప్రిన్సిపాల్ మల్లం నవీన్ మాట్లాడుతూ క్షేత్ర పర్యటనల ద్వారా విద్యార్థి విషయాలపై అవగాహన పూర్తి స్థాయిలో కలుగుతుందని, క్షేత్ర పర్యటనలు, విద్యార్థులను ఉత్తేజపరిచి విషాలపై పరిశోధనలను చేయడానికి ఉపయోగపడుతాయని తెలియజేశారు. వాణిజ్య శాస్త్ర విభాగం ఇంచార్జి డా.ఎంసోమయ్య మాట్లాడుతూ క్షేత్ర పర్యటనలు విద్యార్థులకు పుస్తకాలలో ఉన్న జ్ఞానాన్ని సమాజంలో ఉన్న వాస్తవికతను పోల్చడానికి ఉపయోగపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఇంగ్లీషు విభాగాధిపతి ఎంఎంకే.రహీముద్దీన్, డా.రాజీరు, వీరన్న, డా.కందాల సత్యనారాయణ, ఎస్.కమలాకర్, డా.పూర్ణచందర్, రుద్రాణి, బొల్లం రమేష్, డా.ఎం.రాంబాబు, విద్యార్థులు పాల్గొన్నారు.

## పేదింటి వైద్య వృత్తిలో మెరిసిన సువర్ణం

మంత్రి కోమటిరెడ్డి చేతుల మీదుగా ఎంబిబిఎస్ పట్టా

ములుగు, ఏప్రిల్ 4, (ప్రభాతవార్త) :

నిరుపేద కుటుంబంలో జన్మించిన ఓ యువతి కృషి పట్టుదలతో అనుకున్న లక్ష్యాన్ని చేరుకుంది. డాక్టర్ కావాలనే ఆమె లక్ష్యం వెనుక ఎంతో కృషి పట్టుదల ఉందనడంలో సందేహం లేదు. ములుగు జిల్లా ములుగు మండలం లోని జగ్గన్నపేట గ్రామానికి చెందిన నూనెటి సువర్ణ రాణి సాంబయ్య దంపతుల కుమార్తె నూనెటి అలేఖ్య ఎంబిబిఎస్ ప్రవేశ పరీక్ష రాసి నల్లగొండ ప్రభుత్వ వైద్య కళాశాలలో ఎంబిబిఎస్ విద్యనభ్యసించి ఉత్తీర్ణురాలైంది. 3 ఏప్రిల్ 2025 నల్లగొండ ప్రభుత్వ వైద్య కళాశాల యందు మొదటి ఎంబిబిఎస్ బ్యాచ్ విజయవంతంగా పూర్తి చేయడంతో కళాశాలలో జరిగిన పట్టా ప్రధాన ఉత్సవంలో మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి చేతుల మీదుగా అలేఖ్య ఎంబిబిఎస్ పట్టాను స్వీకరించింది. ఆమె ఎంబిబిఎస్ డాక్టర్ గా తన లక్ష్యాన్ని చేరుకోవడంతో తల్లిదండ్రులు ఎంతో సంతోషం వ్యక్తం చేశారు. కాగా ఈ సందర్భాన్ని పురస్కరించుకొని జగ్గన్నపేట గ్రామస్తులు, బంధువులు, మిత్రులు, శ్రేయోభిలాషులు ఆమెకు అభినందనలు తెలియజేశారు.




# సన్నబియ్యం పంపిణీ వేగవంతం చేయాలి

- వీడియోకాన్ఫరెన్స్‌లో మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి

ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :

రేషన్ దుకాణాలకు సన్న బియ్యం రవాణా, పంపిణీని వేగవంతం చేయాలని రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సూచించారు. శుక్రవారం హైదరాబాద్ సచివాలయం నుంచి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారితో కలిసి రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి సన్న బియ్యం సరఫరాపై అన్ని జిల్లాల కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ నేపథ్యంలో జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి అదనపు కలెక్టర్ పింకేష్‌కుమార్‌తో కలిసి జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా ఈ దృశ్య మాధ్యమ సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కలిసి కిలో బియ్యానికి రూ.40కి పైగా వెచ్చించి ప్రజలకు ఉచితంగా సరఫరా చేశామని, చాలా పెద్ద మొత్తంలో నిధులు ఖర్చుచేసి ప్రజలకు బియ్యం సరఫరా చేస్తున్నప్పటికీ 70నుంచి 80శాతం వరకు ఆ బియ్యాన్ని ప్రజలు తినేవారు కాదని, రీసైక్లింగ్ ద్వారా కోళ్ల ఫారాలకు, ఇతర అవసరాలకు తరలివెళ్లేవని మంత్రి పేర్కొన్నారు. రాష్ట్రంలో అత్యధిక జనాభా దొడ్డు బియ్యం తినడం ఆపేశారని, దీన్ని గమనించి తెలంగాణ రాష్ట్ర




ప్రభుత్వం సన్న బియ్యాన్ని 84శాతం జనాభాకు ఉచితంగా సరఫరా చేసే కార్యక్రమం చేపట్టామన్నారు. సన్న బియ్యం సరఫరా పంపిణీ విజయవంతం అవుతుందని, 84శాతం జనాభా ఆహార భద్రతకు సుస్థిరత ఏర్పడిందన్నారు. రేషన్ దుకాణాలకు సన్న బియ్యం సరఫరా రవాణాను వేగవంతం చేయాలని మంత్రి అధికారులకు సూచించారు. రవాణా కాంట్రాక్టర్లతో సమావేశం నిర్వహించి, సన్న బియ్యం రవాణాపై కలెక్టర్ లు ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. ఈనెల 6న శ్రీరామ నవమి సందర్భంగా సీఎం భద్రాచలం రానున్నారని, సన్న బియ్యం స్వీకరించిన దళిత గిరిజన కుటుంబాలతో కలిసి భోజనం చేస్తారని మంత్రి వెల్లడించారు. జిల్లా స్థాయిలో కూడా ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీ లు, ఎంపీలు, ప్రజాప్రతినిధులు, కలెక్టర్లు, ఇతర ఉన్నతాధికారులు పేదలతో కలిసి ప్రభుత్వం సరఫరా చేస్తోన్న సన్నబియ్యంతో భోజనం చేయాలని మంత్రి సూచించారు. 13వేలకోట్లు ఖర్చుచేసి, 30లక్షల మెట్రిక్ టన్నుల సన్నబియ్యాన్ని ఆహార భద్రత కార్డుదారులకు ఉచితంగా పంపిణీ చేస్తున్నామని, ఈ మేరకు ప్రభుత్వానికి మంచి పేరు వచ్చేలా చూడాలన్నారు. అనంతరం ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ.. సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని రాష్ట్రవ్యాప్తంగా విజయవంతంగా ప్రారంభించామని, దీనికి కృషి చేసిన అధికారులకు, సిబ్బందికి ప్రత్యేక అభినందనలు తెలిపారు. సన్న బియ్యం పంపిణీ కారణంగా రేషన్ దుకాణాల వద్ద ఒకేసారి డిమాండ్ పెరిగిపోతున్నందున బియ్యం రవాణాను వేగవంతం చేయాలని, సంచుల కొరత ఉంటే వెంటనే తమ దృష్టికి తీసుకు రావాలని, సత్వరమే పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. వీడియో సమావేశం అనంతరం జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ సంబంధిత అధికారులతో సమీక్షించి, దిశానిర్దేశం చేశారు. జిల్లాలో మొత్తం 335 రేషన్ దుకాణాలు ఉన్నాయని, మొత్తం 1,61,264 ఆహార భద్రత కార్డులు ఉండగా, 4,95,294మంది లబ్దిదారులు ఉన్నారని వివరించారు. వీరందరికీ మొత్తం 3,151మెట్రిక్ టన్నుల సన్న బియ్యాన్ని పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. సన్న బియ్యం రవాణాను, నూతన ఆహార భద్రత కార్డుల దరఖాస్తుల పరిశీలన ప్రక్రియను వేగవంతం చేయాలన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో డీసీఎస్ఓ సరస్వతి, డీఎం సీఎస్ హతీరామ్, తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధి పనులు చేసేందుకు పెద్ద ఎత్తున లేబర్ ను మొబైలైజ్ చేయాలి

**జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ**

*ప్రభాతవార్త, జయశంకర్ భూపాలపల్లి బ్యూరో*

ఉపాధి హామీ పథకం పనులు చేసేందుకు మంచి సీజన్ అని పెద్ద ఎత్తున లేబర్ ను మొబలైజ్ చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ఎంపిడిఓలను ఆదేశించారు. శుక్రవారం ఉపాధిహామీ పథకం పనులు, సెర్ప్ కార్యక్రమాలు, ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు, అమ్మ ఆదర్శ పాఠశాలల పనులపై రెవెన్యూ, పంచాయతీరాజ్, డిఆర్డిఓ, గృహ నిర్మాణ శాఖ, మున్సిపల్ మండల ప్రత్యేక అధికారులతో ఐడిఓసి కార్యాలయం నుండి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆర్థిక సంవత్సరం ప్రారంభంలో ఉన్నామని ఉపాధి హామీ పథకం పనులు పెద్ద ఎత్తున చేపట్టేందుకు లేబర్ ను మొబలైజ్ చేయాలని ఎంపీడీవోలకు సూచించారు. ఉపాధి హామీ పథకం పనులకు సంబంధించి వారానికి సంబంధించి బుధ, శనివారం డిమాండ్ అందజేయాలని ఎంపిడిఓలకు సూచించారు. ఈ మూడు నెలలు అత్యంత కీలకమని ఈ మూడు నెలల్లో 80 రోజుల పని దినాలు పూర్తి చేయు విధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. కూలి రేటు 300 నుండి 307 రూపాయలకు పెంచినట్లు తెలిపారు. ఏప్రిల్ 10వ తేదీ వరకు వేజ్ రేట్ తగ్గకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. డిమాండ్ కు తగినట్లు పనులు జరిగేలా కార్యాచరణ తయారు చేయాలని ఎంపీడీవోలను ఆదేశించారు. పనులు పర్యవేక్షణ చేయాలని, కొలతల్లో వ్యత్యాసం రావొద్దని, సామాజిక తనిఖీల్లో ఇబ్బందులు వస్తాయని స్పష్టం చేశారు. వేజ్ పెరిగితే మెటీరియల్ కాంపోనెంట్ పెరుగుతుందని అన్నారు. వేసవిలో తగు జాగ్రత్తలు పాటించాలి ఉదయం 6 నుండి 11 గంటల వరకు సాయంత్రం 4 గంటల 6 గంటల వరకు చేపించాలని సూచించారు.



పనులు జరిగే ప్రదేశాల్లో తగు రక్షణ చర్యలు చేపట్టాలని తెలిపారు. మహదేవపూర్, మహా ముత్తారం, పలిమెల మండలాల్లో 5 వేల మంది రైతుల భూముల్లో వెదురు పెంపకం చేపట్టేందుకు ఈ నెల 15వ తేదీ వరకు రైతులను ఎంపిక చేయాలని సూచించారు. యాసంగి ధాన్యం కొనుగోలు కేంద్రాలు 50 శాతం మహిళా సంఘాలకు కేటాయించాలని, మహిళా సంఘాల జాబితా తయారు చేయాలని తెలిపారు. ధాన్యం కొనుగోలు ప్రక్రియపై ఎంపిక చేసిన సంఘాలకు శిక్షణ ఇవ్వాలని తెలిపారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలు ద్వారా మహిళలకు కమిషన్ వస్తుందని తద్వారా మహిళల ఆర్థికాభివృద్ధికి ఆ కమిషన్ దోహదపడుతుందని తెలిపారు. చేయూత (వృద్ధాప్య పింఛను) పొందుతున్న వ్యక్తి భర్త లేదా భార్య మరణిస్తే వారిలో జీవించి ఉన్న ఒకరికి పింఛను మంజూరు చేయుటకు మున్సిపల్, మండల స్థాయిలో విచారణ నిర్వహించి నివేదిక అందజేయాలని సూచించారు. తప్పుడు మార్కింగ్ చేయొద్దని వాళ్లకు వచ్చేటువంటి చేయూత వృద్ధాప్య పింఛన్ల ఎంతో ఆసరా అవుతుందని, తక్షణమే పింఛన్లు మంజూరుకు ప్రతిపాదనలు అందచేయాలని ఆదేశించారు. పింఛన్లు పొందుతున్న జాభితా డిఆర్డీఓ కార్యాలయం నుండి తీసుకోవాలని సూచించారు. ఆత్మహత్య చేసుకున్న రైతులకుజాతీయ కుటుంబ ప్రయోజన పథకం క్రింద ఆర్థిక సహాయం అందచేయుటకు నివేదికలు ఇవ్వాలని ఆదేశించారు. సదరం సర్టిఫికెట్లు పొందిన దివ్యాంగులు సదరం నుండి యుడిఐకి మార్చుటకు దివ్యాంగులకు అవగాహన కల్పించి యుడిఐకి మారే విధంగా చర్యలు తీసుకోవాలని సంక్షేమ శాఖ అధికారిని ఆదేశించారు. ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు జూన్ 2 వ తేదీ నుండి యూనిఫామ్స్ పంపిణీ చేయాల్సి ఉన్నందున మండల స్థాయిలో యూనిఫామ్స్ కుట్టడానికి స్వయం సహాయక మహిళా సంఘాలను ఎంపిక చేయాలని తెలిపారు. స్కూల్ యూనిఫామ్స్ కుట్టడం పూర్తి అయిన తదుపరి మహిళా సంఘాలకు ఇతర కుట్టు పనుల అవకాశాలు కల్పించాలని తెలిపారు. భూపాలపల్లి, కాటారం డివిజన్లలో మహిళా స్వయం సహాయ సంఘాలకు పెట్రోల్ బంకులు ఏర్పాటుకు భూమి కేటాయింపు చేయాలని అన్నారు. ప్రమాదవశాత్తు మరణించిన మహిళ సంఘాల సభ్యులకు ప్రమాద బీమా ద్వారా ఆర్థిక సహాయం అందించేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. అమ్మ ఆదర్శ పాఠశాలల పనుల గురించి ప్రస్తావిస్తూ జిల్లాలో 267 పాఠశాలల్లో 4 అంశాలలో 940 పనులు చేపట్టామని, ఇప్పటి వరకు 381 పనులు పూర్తయ్యాయని 559 పనులు పెండింగ్ ఉన్నాయని తెలిపారు. పూర్తయిన పనులకు బిల్లులు చెల్లింపు చేసేందుకు ఈ నెల 11వ తేదీ వరకు అన్ని బిల్లులు అందజేయాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. బిల్లులు చెల్లింపు కోసం కార్యాలయాలకు వస్తున్నారని సంవత్సరం నుంచి ఎందుకు పెండిగ్ ఉంచారని పిఆర్, గిరిజన ఇంజనీరింగ్ అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. కాటారం డివిజన్ లో మండల ప్రత్యేక అధికారులు క్షేత్రస్థాయిలో తనిఖీ చేసి ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల నివేదిక అందజేయాలని సూచించారు. మంజూరైన ఇండ్ల పనులు చేపట్టేందుకు తక్షణమే మార్కింగ్ చేయాలని ఆదేశించారు. మండల వారీగా మంజూరైన ఇండ్లు ప్రగతి వివరాలను ఎంపీడీఓలను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ ఫ్లాగ్ షిప్ కార్యక్రమాలు అమలును వేగవంతం చేయాలని నిరక్ష ్యం వహించొద్దని ఆయన సూచించారు. నూతన రేషన్ కార్డులు జారీ కొరకు మీ సేవా, ప్రజాపాలన గ్రామసభలో వచ్చిన ప్రతి దరఖాస్తు విచారణ ప్రక్రియ పూర్తి చేయాలని తెలిపారు. అలాగే రేషన్ కార్డులో కుటుంబ సభ్యుల పేర్లు జత చేసేందుకు వచ్చిన దరఖాస్తులను సైతం విచారణ పూర్తి చేయాలన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ల అశోక్ కుమార్, విజయలక్ష్మి ్మ, కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, డిఆర్డిఓ నరేష్, పరిశ్రమల శాఖ అధికారి సిద్ధార్థ, విద్యాశాఖ అధికారి రాజేందర్, గృహ నిర్మాణ శాఖ పిడి లోకిలాల్, ఆర్డిఓ రవి అన్ని మండలాల ప్రత్యేక అధికారులు ఎంపీడీవోలు, తహసిల్దారులు తదితరులు పాల్గొన్నారు.

## సంక్షేమ పథకాలు నిరుపేదలకు వరం

*దుగ్గొండి, ఏప్రిల్ 4, ప్రభాతవార్త*



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు నిరుపేదలకు వరం లాంటిదని నర్సంపేట మార్కెట్ కమిటి చైర్మన్ పాల్వాయి శ్రీనివాస్ అన్నారు. మండలంలోని మందపల్లి, చాపలబండ, మదిరె, అడవిరంగాపురం, దేశాయిపల్లి గ్రామాల్లో శుక్రవారం సన్నబియ్యం పంపిణి కార్యక్రమాన్ని చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం బడుగు బలహీన వర్గాల కోసం అనేక పథకాలను ప్రవేశపెట్టి అండగా నిలుస్తుందన్నారు. ఈ పథకంలో ఎంఆర్వో రవిచంద్రారెడ్డి, ఆర్ఐ రాంబాబు, సొసైటి చైర్మన్ బట్టుపైడి, ఆర్ఐ రాంబాబు, నర్సంపేట బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తోకల శ్రీనివాస్‌రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు ఎర్రల్ల బాబు, మార్కెట్ కమిటి డైరెక్టర్లు దంజ్యానాయక్, హింగ్యె రామారావు, క్లస్టర్ ఇంచార్జి ఏడెల్లి శ్రీనివాస్‌రెడ్డి, మండల యూత్ అధ్యక్షుడు కొత్తకొండ రవివర్మ, నర్సంపేట బ్లాక్ యూత్ నాయకులు ద్యాగం శివాజీ, భరత్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పేదల పక్షపాతి కాంగ్రెస్ ప్రభుత్వం

*బచ్చన్నపేట, ఏప్రిల్ 4 ప్రభాతవార్త :*

పేదల పక్షపాతి కాంగ్రెస్ ప్రభుత్వం అని మాజీ ఎంపీటీసీ మహమ్మద్ మాసూద్ అన్నారు. బచ్చన్నపేట మండలంలోని అలింపూర్ గ్రామంలో అలింపూర్ మాజీ ఎంపీటీసీ మహమ్మద్ మాసూద్ అధ్వర్యంలో సన్నబియ్యం పంపిణి ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చౌకధరల దుకాణలలో సన్న బియ్యం పంపిణి ప్రతిష్టత్మాకంగా ప్రారంభించి పేదల మనసులు గెలిచుకున్నరన్నారు. ఉరూర సన్నబియ్యం పండుగలు జరుగుతున్నాయన్నారు. డీసీసీ అధ్యక్షులు కొమ్మూరి ప్రతాప్ రెడ్డి చొరువతో ఊరురా అభివృద్ధి పనులు జరుగుతున్నాయాన్నారు. కార్యక్రమంలో గ్రామశాఖ అధ్యక్షులు పాకాల కరుణాకర్, ఉపాధ్యక్షులు పాపయ్య, యాదగిరి కొడవటూర్ దేవస్థాన కమిటీ డైరెక్టర్ మంతపురి రాములు, ఇందిరమ్మ కమిటీ సభ్యులు పెదపాటి కరుణాకర్, పరమేశ్వర్, గంధమల శ్రీనివాస్, ఎలికట్టే పుష్ప, మైనారిటీ నాయకులు నజీర్ డీలర్ ఐలమ్మ కనకయ్య, పంచాయితీ కార్యదర్శి రేవతి కారోబార్ మురళి, గ్రామస్థులు నర్సిములు, యాదయ్య, దాసు కరుణాకర్, బాలసిద్దులు, బాలయ్య సుధాకర్ పాల్గొన్నారు.

## రేయాన్స్ బిల్డ్ కార్మికులకు వేతనాలు చెల్లించాలి

*నర్సంపేట, ఏప్రిల్ 4, ప్రభాతవార్త*



రేయాన్స్ బిల్డ్ కార్మికులకు యాజమాన్యం చెల్లించాల్సిన వేతనాలు చెల్లించాలని ఏఐఎఫ్‌టియు(న్యూ) తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు మోడెం మల్లేషం అన్నారు. శుక్రవారం నర్సంపేట ఆర్డీవో కార్యాలయంలో కార్మికులకు వేతనాలు, బెనిఫిట్స్ చెల్లించాలని డిమాండ్ చేస్తూ ధర్నా నిర్వహించి ఏఐఎఫ్‌టియు(న్యూ) అనుబంధం ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో కార్మిక సంఘం జిల్లా పట్టణ నాయకులు మంద మల్లయ్య, మేరుగు జనార్ధన్, బొల్లిన రమేష్, ఎద్దు రాములు, బాబు, రమేష్, గౌరయ్య, ఐలయ్య, సదానందం, నరసింగం, మధు, నగేష్, చంద్రయ్య, అర్జున్, సారయ్య, మహేష్, రవి, వెంకన్న, రణదీర్, రఘుపతి, కృష్ణ, యాకయ్య, శ్రీకాంత్, మురళి, ప్రశాంత్, జబ్రి, రాజు, యాదగిరి, జయకర్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ స్థలాన్ని స్వాధీనం చేసుకోవాలి

*నల్లబెల్లి, ఏప్రిల్ 4, ప్రభాతవార్త*

మండలంలోని నందిగామ గ్రామంలో గతంలో ఉన్నటువంటి గ్రామపంచాయతీ పాత పాఠశాల ఆవరణంలో వాటర్ ప్లాంట్ పక్కన ఉన్న ఖాళీ స్థలాన్ని ప్రభుత్వం స్వాధీనం చేసుకోవాలని స్థానిక పంచాయతీ కార్యదర్శికి గ్రామస్తులు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా గ్రామ మాజీ సర్పంచ్ జంగిలి శంకరయ్య మాట్లాడుతూ వాటర్ ప్లాంట్ పక్కనే ఉన్న ఖాళీ స్థలంలో ప్రజల సౌకర్యార్థం నీడ, సేద తీర్చేకునేందుకు తన సొంత ఖర్చులతో రేకుల షెడ్ వేస్తానని దానికయ్యే ఖర్చు తానే భరిస్తానని ఆయన పేర్కొన్నారు. వెంటనే ఈ ప్రభుత్వ స్థలాన్ని గ్రామ పంచాయతి అధికారులు స్వాధీన పర్చుకొని అందులో ప్రజల సౌకర్యార్థం వేసే షెడ్‌కు అనుమతులు ఇవ్వాలని ఆయన గ్రామ పంచాయతీ అధికారులను కోరారు. వీరి వెంట గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## జై బాపు జై బీమ్ జై సంవిధాన్ విజయవంతం చేయాలి

*బచ్చన్నపేట, ఏప్రిల్ 4 ప్రభాతవార్త :*



జై బాపు జై భీమ్ జై సంవిధాన్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కాంగ్రెస్ పార్టీ బచ్చన్నపేట మండలఅధ్యక్షులు నూకల బాల్‌రెడ్డి అన్నారు. జనగామ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొమ్మూరి ప్రతాపరెడ్డి ఆదేశాల మేరకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చెయ్యబోతున్న జై బాపు జై భీమ్ జై సంవిధాన్ కార్యక్రమాన్ని బచ్చన్నపేట మండలంలోని అన్ని గ్రామాలలో పాదయాత్రగా తిరుగుతూ కేంద్రప్రభుత్వం బీజేపీ రాజ్యాంగంపై చేస్తున్న కుట్రలను తిప్పికొడుతూ రాజ్యాంగాన్నీ రక్షించుకోవడం మన బాధ్యతగా తీసుకొని ప్రజలకు వివరించి ప్రజలను చైతన్యవంతం చేసేదిశగా ప్రతి ఒక్కరు, గ్రామశాఖ అధ్యక్షులు పార్టీ నాయకులు యూత్ నాయకులు కార్యకర్తలు ప్రతిఒక్కరు కృషిచేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ అన్ని గ్రామశాఖల అధ్యక్షులు, ఎస్సీ,ఎస్టీ బీసీ మైనారిటీ కిసాన్ సెల్ అధ్యక్షులు యూత్ కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాలను సందర్శించిన ఉపాధ్యాయులు

*రఘునాథపల్లి, ఏప్రిల్ 4 ప్రభాతవార్త :*

రఘునాథపల్లి మండలంలోని ఖిలాషాపురం ఎంపీపీఎస్ ఉపాధ్యాయులు అయినవోలు మండలం ఒంటిమామిడిపల్లి జడ్.పి.హెచ్.ఎస్ పాఠశాలను శుక్రవారం పాఠశాల ప్రధానోపాధ్యాయుల ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు విద్యార్థుల తల్లిదండ్రులతో సందర్శించారు. ఈ సందర్భంగా ప్రధాన ఉపాధ్యాయులు మాట్లాడుతూ గ్రామ ప్రజల సహకారంతో పాఠశాల ఎంతో అభివృద్ధి చెందిందని, గత పది సంవత్సరాలుగా పాఠశాల కోసం వారు చేస్తున్న అభివృద్ధి తెలుసుకుందామని అలాగే ఖిలాషాపురం పాఠశాల కూడా అభివృద్ధి చేసుకుంటామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో కె.చంద్రమౌళి, చంద్రమోహన్, మహేష్, శశాంక్, రజిత, గీత, కోమల, ఆసిన్, స్రవంతి తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర ప్రభుత్వం రైతుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుంది.. కోలను సంతోష రెడ్డి

*ఏప్రిల్ 4, ప్రభాతవార్త హనుమకొండ టౌన్ :*

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతుల పట్ల వ్యవహరిస్తున్న నిరక్ష్య వైఖరికి నిరసనగా కేంద్రమంత్రి, తెలంగాణ బిజెపి రాష్ట్ర అధ్యక్షులు శ్రీ జి. కిషన్ రెడ్డి గారి ఆదేశాల మేరకు ఈరోజు హనుమకొండలోని ఏకశిలా పార్క్ వద్ద బీజేపీ హనుమకొండ జిల్లా అధ్యక్షులు శ్రీ కొలను సంతోష్ రెడ్డి గారి అధ్యక్షతన ఉమ్మడి వరంగల్ జిల్లా రైతుల పక్షాన రైతు సత్యాగ్రహ దీక్ష నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీ గుజ్జుల ప్రేమేందర్ రెడ్డి గారు ముఖ్య అతిథిగా, కిసాన్ మోర్చా జాతీయ కార్యదర్శి శ్రీ గోలి మధుసూదన్ రెడ్డి గారు విశిష్ట అతిథిగా హాజరయ్యారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీ శ్రీ అజ్మీర సీతారాం నాయక్ గారు, మాజీ ఎమ్మెల్యే శ్రీ వన్నాల శ్రీరాములు గారు, హనుమకొండ పూర్వ జిల్లా అధ్యక్షురాలు శ్రీమతి రావు పద్మ గారు, వరంగల్ జిల్లా అధ్యక్షులు శ్రీ గంట రవికుమార్ గారు, భూపాలపల్లి జిల్లా అధ్యక్షులు శ్రీ నిశిధర్ రెడ్డి గారు, ములుగు జిల్లా అధ్యక్షులు శ్రీ సిరికొండ బలరాం గారు, జనగాం జిల్లా అధ్యక్షులు శ్రీ సౌడా రమేష్ గారు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు శ్రీ ఎర్రబెల్లి ప్రదీప్ రావు గారు, కుసుమ సతీష్, కిసాన్ మోర్చ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జగన్ మోహన్ రెడ్డి, కిసాన్ మోర్చ రాష్ట్ర నాయకులు మల్లాది తిరుపతి రెడ్డి, ఉమ్మడి వరంగల్ జిల్లాకి చెందిన జిల్లా నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు. జిల్లా పదాధికారులు, మండల అధ్యక్షులు, కిసాన్ మోర్చా నాయకులు మరియు రైతులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతు రైతులకు పూర్తి రుణమాఫీ, ఫసల్ బీమా యోజన అమలు, రైతు భరోసా చెల్లింపు, అకాల వర్షాల నష్టపరిహారం కోసం కాంగ్రెస్ ప్రభుత్వాన్ని వారు డిమాండ్ చేశారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం రైతులకు ఇచ్చిన హామీలను నిలబెట్టుకోలేదని, 64 లక్షల మంది రైతుల్లో 25 లక్షల మందికి కూడా రుణమాఫీ చేయలేదని విమర్శించారు. రైతులకు కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన మోసాన్ని ఎండగట్టారు. అలాగే రైతుల కోసం కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ప్రవేశపెట్టిన కార్యక్రమాలను, పథకాలను వివరించారు.

ముఖ్య డిమాండ్లు: ..

2 లక్షల రుణమాఫీ హామీ అమలు రైతు భరోసా నిధులు వెంటనే విడుద వ్యవసాయ కూలీలకు ..12,000 అందించాలి పంటల బీమా యోజన అమలు అకాల వర్షాలతో నష్టపోయిన రైతులకు పరిహారం చెల్లింపు.....

**బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, కిసాన్ మోర్చా ప్రభారీ శ్రీ గుజ్జుల ప్రేమేందర్ రెడ్డి గారి కామెంట్స్:**

వరికి బోనస్ ఎక్క?పంట నష్టానికి పరిహారం ఎక్క? రైతులకు ఇస్తామన్న బీమా ఎక్క?

ప్రభుత్వం ఏర్పడిన తక్షణమే చేస్తామన్న రుణమాఫీ ఎక్క?

బోగస్ మాటలు చెప్పిన కాంగ్రెస్ నోరు విప్పాలి.

రైతుల పట్ల కాంగ్రెస్ ప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరును నిరసిస్తూ ఓరుగల్లు రైతుల పక్షాన 'రైతు దీక్ష' చేపట్టడం జరిగింది. సకాలంలో సర్కార్ సాగు నీరు వదలకపోవడంవల్ల రైతుల పంటలు ఎండిపోయాయి. అలాగే రెండు రోజులుగా వివిధ ప్రాంతాల్లో కురుస్తున్న వర్షాల వలన నష్టపోయిన రైతులకు ఎకరాకు రూ.25 వేల పరిహారం ఇవ్వాల్సిందే.



రైతు భరోసా కింద రైతులు, కౌలు రైతులకు రూ.15 వేలు ఎందుకివ్వడం లేదు?

రైతు కూలీలకు రూ.12 వేలు ఇస్తామన్న హామీ ఏమైంది? ఇంకెన్ని రోజులు రైతులు అవమానాలకు గురై తలదించుకోవాలి ?

6 గ్యారంటీలను అమలు చేయడం సాధ్యం కాదని చెప్పే దమ్ము కాంగ్రెస్ పార్టీకి ఉందా?

ఇచ్చిన హామీలను నెరవేర్చకపోతే కేసీఆర్ కు పట్టిన గతే కాంగ్రెస్ కు పడుతుందని హెచ్చరిస్తున్నాము.

రేవంత్ రెడ్డి నువ్వు గజినీ అయ్యావా .... గతం మరిచిపోయావా.... లేక మర్చిపోయినట్టు నటిస్తున్నావా...?

వరంగల్ డిక్లరేషన్ లో రాహుల్ సమక్షంలో కేవలం అధికారంలో వచ్చేందుకు రైతులను ఆదుకుంటామని రేవంత్ రెడ్డి హామీ ఇచ్చారు

దాదాపు 81 వేల కోట్లు ఖర్చు చేసి ప్రతి ఏటా రైతులను ఆదుకుంటామని చెప్పిన మాట మరిచిపోయారా? మరిచిపోయినట్లు నటిస్తున్నారా?

70 లక్షల మంది రైతులకు రుణమాఫీ చేస్తామని హామీ ఇచ్చారు.. 40 వేల కోట్లు అవసరం అవుతాయని చెప్పారు. కేబినెట్ లో 31 వేల కోట్లు అని నిర్ణయం తీసుకున్నారు.. బడ్జెట్ లో 26 వేల కోట్లు ఇచ్చి 17 వేల కోట్లు రిలీజ్ చేశారు... ఇది రుణ మాఫీ పై మీకు ఉన్న శ్రద్ధ...

రాష్ట్రంలో రెండో వంతు రైతులను మోసం చేశారు...

కాంగ్రెస్ అధికారంలో వచ్చాక 1000 మందికి పైగా రైతులు ఆత్మహత్య చేసుకున్నారు

రైతులు ఓట్లేస్తే కాంగ్రెస్ గద్దెను ఎక్కింది

రైతులకు అండగా మేముంటాం..

**కాంగ్రెస్ మెడలు వంచుతాంబీజేపీ హనుమకొండ జిల్లా మాజీ అధ్యక్షురాలు శ్రీమతి రావు పద్మ రెడ్డి గారి కామెంట్స్ :**

ఉమ్మడి వరంగల్ జిల్లాలోని మంత్రులు, ప్రజాప్రతినిధులు ఏరోజు కూడా ఓరుగల్లు జిల్లా రైతుల సమస్యలపై అసెంబ్లీలో ఏరోజు మాట్లాడలేదు...

కాంగ్రెస్ పార్టీ అధికారం కోసం రైతులకు అబద్ధాలు చెప్పి ప్రతి క్వింటాలు ధాన్యం 500 రూపాయల బోనస్ ఇస్తా అని చెప్పి అధికారంలోకి వచ్చాక విస్మరించడం సిగ్గుచేటు

రైతుల హక్కుల కోసం అంకితభావంతో పోరాటం..

పెండింగ్ బకాయిల విడుదల, కరెంట్ సమస్యలు, మద్దతు ధరలు, సబ్సిడీలు పరిష్కారం కోసం కట్టుబాటు..

రైతు కష్టాలు ప్రభుత్వానికి వినిపించేందుకు ఒ శాంతియుత పోరాటం...

సత్యం, ధర్మం ఆధారంగా రైతు సంక్షేమం కోసం నిరంతరం నిలబడే కార్యక్రమం..

రైతులకు న్యాయం జరిగే వరకు వారి పక్షాన పోరాటం చేస్తాం..

# మే 20న జాతీయ సమ్మె4 లేబర్ కోడ్ లను రద్దు చేయాలి

## సిఐటియు రాష్ట్ర కార్యదర్శి జే వెంకటేష్

*ఏప్రిల్ 4, ప్రభాతవార్త హన్మకొండ టౌన్ :*

కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం తీసుకువచ్చిన నాలుగు లేబర్ కోడ్ లను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ జాతీయ కార్మిక సంఘాలు మే 20న అఖిల భారత సమ్మెకు పిలుపునిచ్చాయని సమ్మెను జయప్రదం చేయాలని సిఐటియు రాష్ట్ర కార్యదర్శి జే వెంకటేష్ కోరారు. శుక్రవారం హనుమకొండ లోని సుందరయ్య భవన్ లో సిఐటియు జిల్లా అధ్యక్షులు టి. ఉప్పలయ్య అధ్యక్షతన విస్తృతస్థాయి సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన జే. వెంకటేష్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో లేబర్ కోడ్ లను రాష్ట్ర ప్రభుత్వం అనధికారికంగా అమలు చేస్తుందని తక్షణమే అలాంటి చర్యలను వెనక్కి తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. 8 గంటల పనికి బదులు 12 గంటలు పని చేయించుకుంటూ తక్కువ వేతనాలతో ఈఎస్ఐ, పిఎఫ్ లేకుండా కార్మికుల శ్రమను దోపిడీ చేస్తున్నారని గౌరవ వేతనం పేరుతో స్కీం వర్కర్లకు తక్కువ వేతనాలు ఇస్తున్నారని ఆయన మండిపడ్డారు. పోరాటాలు చేస్తుంటే సమస్యలను పరిష్కరించాల్సిన రాష్ట్ర ప్రభుత్వం పోలీసు నిర్బంధం ద్వారా పోరాటాలను అణిచివేస్తుందని ఇది సరికాదని ఆయన ప్రభుత్వాన్ని హెచ్చరించారు.సిఐటియు జిల్లా కార్యదర్శి రాగుల రమేష్ మాట్లాడుతూ ఏప్రిల్ 6 నుండి 14వ తేదీ వరకు సామాజిక న్యాయ వారోత్సవాలని జయప్రదం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఏప్రిల్ 6న బీగి రణదీవే వర్ధంతి. 8,9,10 తేదీలలో సామాజిక సంఘీభావ నిధి సేకరణ, 10న విమల రణదీవే జయంతి, 11న పూలే జయంతి, 12న రాష్ట్ర సెమినార్ 13న బైక్ ర్యాలీలు. 14న అంబేద్కర్ జయంతి కార్యక్రమాలను జయప్రదం చేయాలని రాగుల రమేష్ కార్మిక వర్గాన్ని కోరారు. మే ఒకటవ తేదీన ప్రపంచ కార్మిక దినాన్ని వాడవాడలా పండుగలాగా జరపాలని ఈ సందర్భంగా ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా నాయకులు బొట్ల చక్రపాణి, మెట్టు రవి, పెండ్యాల రవి. ఎన్ రజిత. జనగాని శ్వేత, శ్రీవాణి. జమున, సమ్మక్క, రవికుమార్, రాంచందర్, యాస బాబు, కళావతి, మహేష్. శోభ, మంద మల్లేశం లతోపాటు కార్మికులు పాల్గొన్నారు.




# రేషన్ షాపులలో సన్న బియ్యం సందడి

## ప్రభుత్వం ప్రవేశపెట్టిన సన్నబియ్యం పథకం అమలకు

## కాంగ్రెస్ నాయకుల ప్రచారం

## హౌసింగ్ బోర్డ్ రేషన్ షాపుల్లో దగ్గరుండి పథకాన్ని అమలు

## చేయిస్తున్న కాంగ్రెస్ డివిజన్ అధ్యక్షుడు కొండ నాగరాజు

*మార్చి 4, ప్రభాతవార్త హన్మకొండ టౌన్:*

కాంగ్రెస్ ప్రభుత్వం కొత్తగా సన్నబియ్యం పథకం ప్రవేశపెట్టడంతో హనుమకొండలోని ప్రభుత్వ రేషన్ షాపుల్లో ఎక్కడ చూసినా సన్న బియ్యం సందడిగా కనిపిస్తుంది. ఇంతకాలం ప్రభుత్వ రేషన్ షాపుల్లో దొడ్డు బియ్యం ఇవ్వడంతో చాలామంది తినలేక బియ్యం తీసుకొని వాళ్ళు ఇప్పుడు ప్రభుత్వం సన్న బియ్యం పథకం ప్రవేశ పెట్టడంతో ఎక్కడ



చూసినా ఏ రేషన్ షాపులో చూసిన సన్న బియ్యం కోసం తెల్ల రేషన్ కార్డు ఉన్నవాళ్లు క్యూలు కొడుతున్నారు. గురు, శుక్ర వారాల్లో హనుమ కొండలోని స్థానిక 51వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొండ నాగరాజు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు నాయిని లక్ష్మారెడ్డి లతోపాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు కూన శ్రీకర్, వేల్పుల అనిల్, శ్రీనివాస్ రెడ్డి, నేరెళ్ల మధు, బొంత రాజు, నరేందర్, అశోక్, రాములు తదితర కాంగ్రెస్ పార్టీ నాయకులు రేషన్ షాప్ ల వద్ద దగ్గరుండి తెల్ల రేషన్ కార్డు ఉన్న వారికి సన్న బియ్యం పంపిణీ చేయిస్తూ ప్రచారం చేస్తున్నారు. ఈ సందర్భంగా 51 వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొండ నాగరాజు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు నాయిని లక్ష్మారెడ్డిలు మాట్లాడుతూ దేశవ్యాప్తంగా ఎక్కడా లేని సన్న బియ్యం పథకం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో రేవంత్ రెడ్డి నాయకత్వంలో పథకం ప్రవేశపెట్టి అమలు చేయడం హర్షించదగ్గ విషయమని, పేద ప్రజల కడుపు నింపడమే కాంగ్రెస్ పార్టీ ధ్యేయంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రవేశపెట్టిన పథకం పై పేద ప్రజలు హర్షిస్తూ తమ సంతోషాన్ని వ్యక్తం చేస్తున్నారని, పథకం ప్రవేశపెట్టిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, కాంగ్రెస్ పార్టీకి పేద ప్రజలందరూ తమ శుభాకాంక్షలు తెలిపారని డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొండ నాగరాజు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు నాయిని లక్ష్మారెడ్డిలు అన్నారు.

# వరంగల్ 2 డిపోలో కార్మికులకు మజ్జిగ, ఓఆర్ఎస్, టవల్స్ పంపిణీ

## వరంగల్ 2 డిపో మేనేజర్ వెల్లండి జ్యోత్స్న

*ఏప్రిల్ 4, ప్రభాతవార్త హన్మకొండ టౌన్ :*

వరంగల్ టు డిపోలో కార్మికులకు శుక్రవారం మజ్జిగ, ఓఆర్ఎస్, టవల్స్ పంపిణీ చేసినట్లు స్థానిక ప్రభాతవార్తకు డిపో మేనేజర్ వెల్లండి జ్యోత్స్న తెలియజేశారు. వేసవి కాలంలో ఎండలు తీవ్రంగా ఉన్నందున ముఖ్యంగా డ్రైవర్, కండక్టర్లు బస్సులలో విధులు విధులు నిర్వహిస్తున్న సందర్భంలో ఎండ దెబ్బ తగలకుండా వారికి ప్రతిరోజు మధ్యాహ్నం విధుల్లో ఉన్న డ్రైవర్ కండక్టర్లకి యాజమాన్యం ఆదేశాల ప్రకారం మజ్జిగ పంపిణీ చేస్తున్నామని తెలియజేశారు. అలాగే డి ఎం హెచ్ ఓ వారి ద్వారా డ్రైవర్ కండక్టర్ లకు ప్రతిరోజు ఓఆర్ఎస్ పంపిణీ చేయడం జరుగుతుందని అన్నారు. అలాగే వరంగల్ టు డిపోలో కండక్టర్ గా పని చేస్తున్న సంపత్ తన కుమారుడు భూపాలపల్లి లో ఏ ఈ గా పనిచేస్తున్నందున అతని స్పాన్సర్ ద్వారా డిపోలోని కార్మికులందరికీ టవల్స్ పంపిణీ కూడా చేయడం జరిగిందని డిపో మేనేజర్ వెల్లండి జ్యోత్స్న తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ మేనేజర్ ట్రాఫిక్ జోష్న తో పాటు ఏడీసీలు, సూపర్వైజర్లు, సెక్యూరిటీ సిబ్బంది, కండక్టర్లు, డ్రైవర్లు తదితరులు పాల్గొన్నారు.



# ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండాలి

## వరంగల్ పోలీస్ కమిషనర్ సన్‌ప్రీత్ సింగ్

*పరకాల ఏప్రిల్ 4 (ప్రభాత వార్త)*

ప్రజలకు పోలీసులు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండాలని వరంగల్ పోలీస్ కమిషనర్ సన్‌ప్రీత్ సింగ్ తెలిపారు. శుక్రవారం పరకాల పోలీస్ స్టేషన్‌ను వరంగల్ పోలీస్ కమిషనర్ సన్‌ప్రీత్ సింగ్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్ పరిసరాలను పరిశీలించడంతో పాటు పోలీస్ స్టేషన్‌కు సంబంధించిన రికార్డులను సీపీ పరిశీలించారు. స్టేషన్ సిబ్బంది వివరాలతో పాటు, పోలీస్ స్టేషన్ పరిధిలో నేరాలకు సంబంధించి కేసులు నమోదులపై ఆరా తీశారు. ఈ సందర్భంగా సిబ్బంది పని తీరు, వారి సమస్యలుపై ఆరా తీశారు. సాంకేతికంగా ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండి వృత్తి నైపుణ్యం పెంచుకోవాలని సూచించారు. కేటాయించిన విధులను సమర్థవంతంగా నిర్వర్తించాలన్నారు. అనంతరం పోలీస్ స్టేషన్ పరిసరాలు, స్టేషన్‌లోని సిబ్బంది వివరాలు, రికార్డుల నిర్వహణ, స్టేషన్ కేసుల స్థితిగతులు, పోలీస్ స్టేషన్ పరిధిలో నేరాలు జరిగే ప్రాంతాలు, శాంతిభద్రతలు, సంఘ వ్యతిరేక కార్యకలాపాల గురించి సీఐ క్రాంతి కుమార్ ను అడిగి తెలుసుకున్నారు. అనంతరం సీపీ మాట్లాడుతూ పోలీస్ స్టేషన్ లో ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండాలని క్రైమ్ రేటు ను మరింత తగ్గించేందుకు కృషి చేయాలని, కేసులను త్వరిత గతిన పూర్తిచేసి భాదితులకు తగు న్యాయం జరిగేలా పనిచేయాలని ఆదేశించారు. పోలీస్ స్టేషన్ పరిధిలో కొత్త సమస్యలు ఉత్పన్నం కాకుండా ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండాలి అని తెలిపారు. సాయంత్రం వేళల్లో రోడ్డుపై విజిబుల్ పోలీసింగ్, పెట్రోలింగ్ లు నిర్వహించాలని అన్నారు. రౌడీ షీటర్ల పై ప్రత్యేక నిఘా ఉంచాలని, మత్తు పదార్థాలు, సైబర్ నేరాలపై ముమ్మరంగా అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని సిబ్బందికి సూచించారు. పోలీస్ స్టేషన్ వచ్చే ఫిర్యారుదలపై తక్షణమే స్పందించి బాధితులకు న్యాయం చేయాలని స్టేషన్ అధికారికి సూచించారు. పోలీస్ కమిషనర్ వెంట ఈస్ట్‌జోన్ డీసీపీ అంకిత్‌కుమార్, ఏసీపీ సతీష్ బాబు, సిఐ క్రాంతికుమార్, ఎస్ఐలు శివకృష్ణ, రమేష్, సిబ్బంది పాల్గొన్నారు.




# హసన్ పర్తి లో ఆరూరి జన్మదిన వేడుకలు

*హసన్ పర్తి, మార్చి 4 ప్రభాతవార్త.*

మాజీ శాసనసభ్యులు ఆరూరి రమేష్ జన్మదిన వేడుకలను హసన్ పర్తి భాజపా పార్టీ కార్యాలయంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. పార్టీ




కార్యకర్తలు శాలువాతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు మాజీ ఎమ్మెల్యే ఆరూరి రమేష్ శుభాకాంక్షలు తెలిపిన వారిలో 66 వ డివిజన్ కార్పొరేటర్ శివకుమార్, రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ మారుపల్లి రామచంద్ర రెడ్డి, వరంగల్ పార్లమెంట్ కన్వీనర్ తాళ్లపల్లి కుమారస్వామి, మాజీ జెడ్పిటిసి రేణుకుంట్ల సునీత, మాజీ ఎంపిటిసి పిట్టల కుమారస్వామి, రైల్వే బోర్డ్ మెంబర్ మేకల హరిశంకర్, హసన్పర్తి మండల అధ్యక్షులు మారం తిరుపతి, డివిజన్ ప్రధాన కార్యదర్శి మట్టెడ సుమన్, సీనియర్ నాయకులు చేకిలం రాజేశ్వరరావు, ,జక్కు రమేష్, బుడుసు నరసింహ, వనం రెడ్డి, ఆర్మీ శ్రీను, ఉప్పుల సురేందర్, శీలం బిక్షపతి, గంట సత్యం, మీసేవ కొండ సాంబయ్య, రవీందర్, కోయడ రాజు, నంద రవితేజ, తదితరులు ఉన్నారు.

# చట్టాలపై ప్రతి ఒక్క మహిళల కు అవగాహన కలిగి ఉండాలి

## రక్షణ కవచంగా సఖి సెంటర్లు..

*ప్రభాత వార్త ఎల్కతుర్తీ*

మండల ములోని వల్బపూర్ గ్రామములో శుక్రవారం రోజున మహిళ శిశు సంక్షేమ శాఖ మరియు సర్వోదయ యూత్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం.... నిర్వహించడం జరిగిందనీ సఖి లీగల్ అడ్వైజర్ శ్రీదేవి అన్నారు వారితో పాటు అనూష పాల్గొని సఖి సెంటర్ యొక్క ముఖ్య ఉద్దేశాలు సేవల పై ప్రజలకు వివరించారు 1కౌన్సిలింగ్ సహాయం 2వైద్య సహాయం 3పోలీస్ సహాయం 4తాత్కాలిక వసతి 5న్యాయ సహాయం ఐదు రకాల సేవలను గురించి తెలుపుతూ చట్టాలపై ప్రతి ఒక్క మహిళలకు అవగాహన కలిగి ఉండాలని అన్నారు హింస లైంగిక వేధింపులు పనిచేసేచోట వేధింపులు అత్యాచారాలు ఇలాంటి రక్షణ పొందడానికి సఖి సెంటర్ పనిచేస్తుందని చెప్పడం జరిగిందనీ, సఖి సెంటర్ సిబ్బంది 24 గంటలు పని చేస్తామని సమస్య ఉన్నప్పుడు 181 మహిళ హెల్ప్ లైన్ నెంబర్ కు కాల్ చేయడం ద్వారా తక్షణ సహాయం రక్షణ లభిస్తుందని అదేవిధంగ 08702452112, 7382983088 అనే నెంబర్ లకు కాల్ చేయడం ద్వారా బాధిత మహిళలకు సహాయం అందించ బడుతుంది అని చెప్పడం జరిగింది ఈ సదస్సులో వి వో ఏ రజిత ఎస్ హెచ్ జి గ్రూప్ లీడర్స్ మెంబర్స్ లు పాల్గొన్నడం జరిగింది.



# బార్ అసోసియేషన్ ఏకగ్రీవం

*పరకాల ఏప్రిల్ 4 (ప్రభాత వార్త)*



పరకాల బార్ అసోసియేషన్ ఎన్నికలు ఏకగ్రీవమయ్యాయి. ఈ మేరకు అధ్యక్షుడిగా పెండల భద్రయ్య ఎన్నికైనట్లు ఎన్నికల అధికారులు వేణు యాదవ్, జంగిలి రాజు పేర్కొన్నారు. పరకాల బార్ అసోసియేషన్ కు 2025 26 సంవత్సరానికి గాను ఎన్నికలు నిర్వహించామని తెలిపారు. శుక్రవారం నామినేషన్ వేసిన వారిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు చెప్పారు. ఎన్నికలు ప్రధాన కార్యదర్శిగా శ్రావణ్ కుమార్, ఉపాధ్యక్షునిగా శ్రీనివాస్, కార్యదర్శిగా రమేష్, సహాయ దర్శిగా మహమ్మద్ సాబీర్, కన్వీనర్ గా రాహుల్ విక్రమ్, ప్రవీణ్ కుమార్ లను ఎన్నుకున్నారని వివరించారు. ఈ సందర్భంగా నూతన కార్యవర్గాన్ని బారాసోసియేషన్ సభ్యులు సత్కరించారు.

# దివ్యాంగులకు సబ్సిడీ రుణాలు అందించాలి

*ప్రభాతవార్త, వెంకటాపూర్(రామప్ప):*


మండల కేంద్రంలోని ప్రజా పరిషత్ కార్యాలయంలో శుక్రవారం వికలాంగుల జిల్లా అధ్యక్షులు బానోతు బద్రునాయక్ మరియు జిల్లా అధ్యక్షురాలు సుజాత ఆధ్వర్యంలో వెంకటాపూర్ వికలాంగులు కలిసి తమ దివ్యాంగుల సబ్సిడీ రుణం దరఖాస్తును ఎంపిఓ శ్రీనివాస్ కు అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం దివ్యాంగులకు అన్ని విధాల సహాయసహకారాలు అందించాలని, ఆర్థికంగా చేయూత ఇస్తూ వ్యాపారాలల్లో నిలదొక్కుకునే విధంగా ఈ స్వయం ఉపాధి సబ్సిడీ రుణాలు ఉపయోగపడతాయని, ఈ రుణాలు పూరిగ్గా వందశాతం సబ్సిడీతో అందించాలని, దివ్యాంగులకు ఆర్థిక చేయూతనిచ్చి వారిని చిరువ్యాపారాల వైపు ప్రోత్సహించి ఆర్థికంగా ఎదిగేందుకు సహాయపడాలని కోరారు. ఈ కార్యక్రమంలో అల్లెపు రవి, శంకర్, సుజాత, సరిత, సారలక్ష్మి ్మ పాల్గొన్నారు.



# టి జి గురుకుల్ సెట్ లో మెరిసిన చర్లపల్లి పాఠశాల ఆణిముత్యాలు

*నడికూడ, ఏప్రిల్ 4,ప్రభాతవార్త :*

ఫిబ్రవరి 23 వ తేదీన జరిగిన టీజీ గురుకుల సెట్ లో హనుమకొండ జిల్లా నడికుడ మండలం చర్లపల్లి ప్రాథమిక పాఠశాల నుండి 16 మంది విద్యార్థులు ప్రవేశ పరీక్ష రాయగా అందులో నుండి ఈ రోజు వెల్లడించిన ప్రవేశ ఫలితాల వెల్లడిలో 11 మంది విద్యార్థులు అర్హత సాధించినట్లు చర్లపల్లి ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు అచ్చ సుదర్శన్ తెలిపారు. అర్హత సాధించిన కందికట్ల హర్షిత్, కట్ల హిమాన్షు రెడ్డి, మామిడాల విశ్వతేజ రెడ్డి, మోస్కే గగన్ వాల్మీకి, దుబ్బాకుల వశిష్ట భార్గవ, తాళ్లపల్లి శ్రీనిధి, పోతరాజు మోక్ష శ్రీ, బొల్లారం ప్రణవి, శీలం అక్షి త, మంద దీక్షి త, తాళ్లపల్లి శరణ్య విద్యార్థిని విద్యార్థులను ప్రధానోపాధ్యాయులు అచ్చ సుదర్శన్ మరియు ఉపాధ్యాయులు లకావత్ దేవా కంచరాజు కుమార్ అభినందించారు.




# ఉద్యోగరీత్యా పదవీ విరమణ సర్వసాధారణం..

## రావుకార్ వెంకటేష్..

*ప్రభాత వార్తలు ఏల్కతుర్తి*

మండలంలోని దామెర గ్రామంలో ఉపాధ్యాయ వృత్తిలో ఉండి శుక్రవారం రోజున రైటైర్ అయిన సందర్భంగా హెడ్ మాస్టర్ సాలమన్ గురించి ఆయన మాట్లాడుతూ..ఉపాధ్యాయ వృత్తి దేశానికి ఆదర్శమని సాల్మన్ సర్ ఉపాధ్య వృత్తిలో ఉండి ఎంతో మంది పిల్లలకు స్వంత ఖర్చులతో బుక్స్ పెన్నులు పాఠశాలకు కుర్చీలు టేబుళ్ళు స్పాన్సర్ చేసిన ఘనత వారికే దక్కుతుందని అన్నారు ఈ కార్యక్రమములో.. మండల విద్యాధికారి. తో పాటు వివిధ గ్రామాల నుంచి వచ్చిన హెచ్ఎంలు అధ్యాపకులు కుటుంబ సభ్యులు అంబేద్కర్ సంఘ నాయకులు గ్రామస్తులు విద్యార్థి తల్లిదండ్రులు తదితరులు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు....



# మంత్రి శ్రీధర్ బాబును సన్మానించిన సాదు నాగరాజు.

*శాయంపేట,ఏప్రిల్ 4, (ప్రభాతవార్త)*

నిరుద్యోగ యువకులకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు శుక్రవారం పరకాలో నిర్వహించే జాబ్ మేళా ముఖ్య అతిథిగా ఐటి, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు హాజరు కాగా శాయంపేట యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు సాదు నాగరాజ్, ఐటి మంత్రి శ్రీధర్ బాబును మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించారు.



# విద్యార్థులు గణిత, విజ్ఞాన శాస్త్రాల పట్ల మక్కువ పెంచుకోవాలి

**హనుమకొండ జిల్లా గుణాత్మక విద్య కోఆర్డినేటర్ అంబటి శ్రీనివాస్.**

*ప్రభాతవార్త హనుమకొండ విద్యా విభాగం ఏప్రిల్ 4 :*

రాష్ట్రీయ ఆవిష్కార అభియాన్ 202425 పథకం ద్వారా జిల్లా సైన్స్ అధికారి ఎస్.శ్రీనివాస స్వామి ఆధ్వర్యంలో హనుమకొండలోని ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాల లస్కర్ బజార్ యందు నిర్వహించిన జిల్లాస్థాయి గణిత,విజ్ఞాన శాస్త్ర క్విజ్, ప్రతిభాన్వేషణ మరియు సైన్స్ సెమినార్ ల ముగింపు సమావేశంలో ముఖ్యఅతిథిగా హనుమకొండ జిల్లా గుణాత్మక విద్య కోఆర్డినేటర్ అంబటి శ్రీనివాస్ పాల్గొని విద్యార్థులు రాష్ట్రీయ ఆవిష్కరణ అభియాన్ ద్వారా నిర్వహించే వివిధ కార్యక్రమాలలో పాల్గొని శాస్త్ర సాంకేతిక మరియు ఇంజనీరింగ్ రంగాలలో ప్రవేశించడానికి కావలసిన 21వ శతాబ్దపు నైపుణ్యాలను పెంపొందించుకోవా లని సూచించారు.హన్మకొండ



జిల్లా గణిత, భౌతిక, జీవశాస్త్ర సబ్జెక్టు ఫోరమ్ ల భాగస్వామ్యంతో జిల్లాలోని అన్ని మండలాలలో క్విజ్ పోటీలను నిర్వహించి విజేతలైన 56 మంది విద్యార్థులకు జిల్లా స్థాయిలో పోటీలను నిర్వహించడం జరిగిందని జిల్లా సైన్స్ అధికారి ఎస్ శ్రీనివాస స్వామి తెలిపారు. 6 ,7 తరగతి లకు ఎలిమెంటరీ విభాగంలో మరియు 8,9 తరగతులకు సెకండరీ విభాగంలో వేరువేరుగా నిర్వహించిన ఈ పోటీలలో క్విజ్ ఎలిమెంటరీ స్థాయి లో ఎస్. నిశాంత్ ,ఎస్. పూర్ణచందర్ ఎం.జె.పి.కమలాపూర్, ఏ. రసజ్ఞ టి జి ఆర్ ఎస్ బాలికలు హసన్పర్తి లకు ప్రథమ ద్వితీయ తృతీయ బహుమతులు సాధించారు. సెకండరీ క్విజ్ విభాగంలో కే. రోహిణి ప్రియ పి జి ఆర్ ఎస్ హసన్పర్తి బాలికల పాఠశాల, టి.సందీప్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల అక్కంపేట, సి.హెచ్.రంజిత్ కుమార్ ఎం.జె.పి. కమలాపూర్ లు ప్రథమ,ద్వితీయ,తృతీయ బహుమతులు సాధించారు. ప్రతిభాన్వేషణ ఎలిమెంటరీ విభాగంలో ఎస్ పూర్ణ చందర్ ఎం.జె.పి. కమలాపూర్, ఏ.రసజ్ఞ టి.జి.ఆర్.ఎస్. బాలికలు హసన్పర్తి, డి.ఆశిష్ టీజీ ఎస్ డబ్ల్యూ ఆర్ ఎస్ బాలురు మడికొండ, పి.సమీరా టీ.జీ.ఎస్.డ.బ్ల్యూ.ఆర్.ఎస్. మడికొండ, సెకండరీ విభాగంలో సి.హెచ్.రంజిత్ కుమార్, ఎం.జె.పి కమలాపూర్, పి.సమీర టి.జీ.డబ్ల్యూ.ఆర్.ఎస్. మడికొండ , వి.మహేష్ జెడ్పి.హెచ్.ఎస్.అక్కంపేట లు ప్రథమ ద్వితీయ తృతీయ బహుమతులు సాధించారు. సుస్థిర నీటి యాజమాన్యం అనే అంశంపై నిర్వహించిన సైన్స్ సెమినార్ లో బి.హర్షిత జెడ్ . పి.హెచ్.ఎస్ మడికొండ, పి.సమీర, వి. మహేష్ లు ప్రథమ ద్వితీయ తృతీయ బహుమతులు గెలుపొందారు. రాబోయే విద్యా సంవత్సరంలో ప్రతి పాఠశాలలోని తరగతి గదుల్లో సైన్స్ కార్నర్లు నెలకొల్పి విద్యార్థులు పుస్తకాల్లోని ప్రయోగాలతో పాటు వారు సేకరించిన వివిధ నమూనాలను పరికరాలను ప్రదర్శించాలని జిల్లా సైన్స్ అధికారి కోరారు. సైన్స్ సెమినార్ మడికొండ జడ్పిహెచ్ఎస్ ప్రధానోపాధ్యాయులు శ్రీమతి బి.సంధ్యారాణి మరియు ప్రతిభా అన్వేషణ ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాల లస్కర్ బ్రదర్ ప్రధానోపాధ్యాయులు శ్రీమతి ఎం.ఉమ పర్యవేక్షణలో నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో ప్రభుత్వ అభ్యసన ఉన్నత పాఠశాల ఇన్చార్జి ప్రధానోపాధ్యాయుడు వి. జగన్నాథం,గణిత శాస్త్ర ఫోరం అధ్యక్షుడు తౌటం భాస్కర్, పుల్లూరు మల్లికార్జున్, శ్రీధర్, భౌతిక శాస్త్ర ఫోరం అధ్యక్షులు రమేష్, జె.దయాకర్, సత్తు రామనాథం, జీవశాస్త్ర ఫోరం అధ్యక్షులు డా, కందుకూరి వాసు, ఏ.సంపతి, ఎం. కృష్ణమూర్తి,బి.సునీత, కృష్ణవేణి మరియు విద్యార్థులు పాల్గొన్నారు.



## పుట్టగొడుగుల్లా రక్తపరీక్షా కేంద్రాలు!!

**అనుమతి లేకున్నా రక్త పరీక్ష కేంద్రాల ఏర్పాటు!!**

**కేంద్రాలను తనిఖీ చేయని ఉన్నతాధికారులు!!**

**ఆసుపత్రుల పక్కనే ల్యాబ్ ల ఏర్పాటు..!!**

**అవసరం లేకున్నా రక్త పరీక్షలకు సిఫార్స్ చేస్తున్న వైద్యులు, ఆర్ఎంపీ డాక్టర్లు**

*( పరకాల ప్రభాత వార్త)*

పరకాల పట్టణంలో పుట్టగొడుగుల్లా పుట్టుకొస్తున్న రక్త పరీక్ష కేంద్రాలు జిల్లా వైద్యాధికారుల అనుమతి లేకున్నప్పటికి యథేచ్ఛగా రక్త పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం ప్రతీ రక్త పరీక్ష కేంద్రాల్లో జిల్లా వైద్యాధికారుల అనుమతి తప్పనిసరి.అనుమతి తీసుకుని రక్త పరీక్ష కేంద్రాల్లో ఏ యే హాస్పిటల్ కు, ఏ డాక్టర్ కు రక్తపరీక్ష కేంద్రాలకు అనుమతి ఇచ్చారో రక్త పరీక్ష కేంద్రాల ముందు బోర్డులు పెట్టాలి. అదేవిధంగా ల్యాబ్ టెక్నిషియన్ లు ధ్రువీకరణ పత్రాలతో ల్యాబ్ లో సర్టిఫికెట్అతికంచాలి. ఇవేమి పట్టించుకోకుండానే ఎక్కడపడితే అక్కడ రక్త పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేశారు. కొందరు అర్హత లేని ల్యాబ్ టెక్నిషియన్లు రక్త పరీక్షలు, యూరిన్ పరీక్షలు చేయడంతో రోగుల ప్రాణాలకు గండం ఏర్పడుతున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. ల్యాబ్ టెక్నిషియన్లు ఎక్కడ పడితే అక్కడ సర్టిఫికెట్లు తీసుకుని వారే రక్త పరీక్షలు చేస్తున్నారు. పరకాల పట్టణంలో పదులకొద్ది రక్తపరీక్ష కేంద్రాలున్నప్పటికి ఇందులో 80శాతం పైగా జిల్లా వైద్యాధికారుల అనుమతి లేనట్లు తెలుస్తుంది. రక్త పరీక్ష కేంద్రాలను జిల్లా వైద్యాధికారులు నామమాత్రంగా తనిఖీ చేయడంతో భారీ దోపిడి చేస్తున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. ప్రతీ డాక్టర్, ఆర్ఎంపీ డాక్టర్ రోగులకు అవసరం లేకున్నా రోగులకురక్తపరీక్షలు రాస్తూ డబ్బులు గుంజుతున్నట్లు ఆరోపణలున్నాయి. రక్తపరీక్ష కేంద్రాల్లో వచ్చిన డబ్బుల్లో 50 శాతం డాక్టర్లకు ఇవ్వాల్సిందే. డాక్టర్లు ఏ పరీక్షలు రాసిన రోగులు వారి ల్యాబుల్లో పరీక్షలు చేసుకుంటున్నారు. డాక్టర్లు ల్యాబ్ టెక్నిషియన్ లతో సత్సంబంధాలు ఉండటంతో వారే డాక్టర్లకు ముందే మీకు ఇంత పారితోషికం ఇస్తాం మీరు మాత్రం రోగులను రక్త పరీక్షలు, యూరిన్ పరీక్షలకు పంపించాలని ముందే ఒప్పందం చేసుకుంటున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి.ఈ తతంగం పట్టణంలో జరుగుతున్నట్లు తెలుస్తుంది. ఆర్ఎంపీ డాక్టర్లు సైతం వారు తమ ఆసుపత్రి పక్కనే రక్త పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేశారు. నడికూడ , అత్మకూర్, శాయంపేట మండల కేంద్రాల్లో మొత్తం ఆర్ఎంపీ డాక్టర్లున్నప్పటికి అక్కడ యథేచ్ఛగా రక్త పరీక్షలు చేస్తున్నట్లు తెలుస్తుంది. ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఆర్ఎంపీ డాక్టర్లు రక్త పరీక్షలకు సిఫారసు చేయరాదని నిబంధనలున్నప్పటికి ఆ నిబంధనలు తుంగలో తొక్కి ఆర్ఎంపీ డాక్టర్లు, ఎంబిబిఎస్, ఎండి, ఎంఎస్ డాక్టర్ల తరహాలో మెడలో స్టెతస్కోప్ పెట్టి రోగులకు వైద్య చికిత్సలు చేస్తూ సిఫార్సు చేస్తున్నారు. పలు గ్రామాల్లో ఆర్ఎంపీ డాక్టర్లు యథేచ్ఛగా రక్త పరీక్షలకు సిఫారసు చేస్తున్నారు. దీంతో ఆర్ఎంపీ డాక్టర్లు ఆడిందే ఆట పాడిందే పాటగా తయారైంది. ఆర్ఎంపీలు యథేచ్ఛగా రోగులకు ఇంజక్షన్ లు, గ్లూకోజ్ లు, బిపి చెకప్ చేస్తున్నారు. రోగులకు వైద్య చికిత్సలు చేస్తున్నారు. థైరాయిడ్, వివిధ రకాల పరీక్షలకు వరంగల్, హైదరాబాద్, పంపిస్తామని రక్త పరీక్ష కేంద్రాల్లో భారీ దోపిడి చేస్తున్నట్లు తెలుస్తుంది. గ్రామీణ ప్రాంతాల్లో సైతం యథేచ్ఛగా ఆర్ఎంపీ డాక్టర్లు రక్త పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేసుకున్నారు. కొందరు నకిలీ సర్టిఫికెట్లతో ల్యాబ్ టెక్నిషియన్ ల అవతారం ఎత్తి పరీక్షలు చేస్తున్నారు. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్, జిల్లా వైద్యాధికారులు చొరవ తీసుకుని ప్రభుత్వ అనుమతి లేని రక్త పరీక్ష కేంద్రాలను సీజ్ చేయాలని, అర్హత లేని ల్యాబ్ టెక్నిషియన్ లు రక్త పరీక్షలు, యూరిన్ పరీక్షలు చేసే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

## కాంగ్రెస్ పాలనలో కుంటుపడుతున్న అభివృద్ధి

**బీఆర్ఎస్ జిల్లా నాయకుడు ఒడ్డేపల్లి ప్రభుకుమార్**

*పరకాల ఏప్రిల్ 4 (ప్రభాత వార్త)*



రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికార పగ్గాలు చేపట్టినప్పటి నుండి అభివృద్ధి కుంటుపడిందని బిఆర్ఎస్ బీఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకుడు ఒడ్డేపల్లి ప్రభుకుమార్ ఒక ప్రకటనలో అన్నారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ హయాంలో జరిగిన అభివృద్ధి గడిచిన 15 నెలలల్లో కాంగ్రెస్ సర్కార్ అభివృద్ధిని పూర్తిగా విస్మరించిందన్నారు. మోసపూరిత వాగ్దానాలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ అభివృద్ధిని గాలికి వదిలేసి ప్రభుత్వ భూముల అమ్మకాలపై దృష్టి సారిస్తోందన్నారు. హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ లో వన్యప్రాణులు రోధిస్తుంటే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి చీమ కుట్టినట్లు కూడా లేదని విమర్శించారు. రాష్ట్రంలో మాజీ ముఖ్య మంత్రి కేసీఆర్ రాష్ట్ర జీడీపీ పెంచితే, ప్రస్తుతం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్రంలో గుండాయిజాన్ని పెంచుతున్నాడని, రాష్ట్రంలో రోజురోజుకు శాంతి భద్రతలు అదుపులో లేకుండా పోయాయని విమర్శించారు. ప్రజలందరూ కేసీఆర్ ప్రభుత్వాన్ని కోరుకుంటున్నారని, ఎప్పుడు ఎటువంటి ఎన్నికలు జరిగినా బిఆర్ఎస్ విజయం సాధించడం ఖాయమని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ఈనెల 27న వరంగల్ లో జరుపతలపెట్టిన పార్టీ 25వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను విజయవంతం చేసేందుకు గాను పరకాల నియోజకవర్గ పరిధిలోని పార్టీకీ చెందిన ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో తరలిరావాలని ఆయన కోరారు.

## ఫర్టిలైజర్స్ జిల్లా అధ్యక్షున్ని సన్మానించిన గందె వెంకటేశ్వర్లు

*పరకాల ఏప్రిల్ 4 (ప్రభాత వార్త)*

వరంగల్ శివనగర్ లోని ది ఫర్టిలైజర్స్,పెస్టిసైడ్స్ అండ్ సీడ్స్ డీలర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కార్యాలయంలో ప్రమాణ స్వీకారం మహోత్సవం ఘనంగా నిర్వహించారు.ఎన్నికల అథారిటీ చైర్మన్ సత్యనారాయణ రెడ్డి, సభ్యులు సదానందం,వెంకట్రావు లు అధ్యక్షునిగా నాగుర్ల వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శిగా గౌరిశెట్టి నాగరాజు,కోశాధికారిగా బొద్దిరెడ్డి నరసింహారెడ్డిని ప్రమాణం స్వీకారం చేయించారు.అనంతరం ప్రమాణ స్వీకారం చేసిన వారిని ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో పలు తీర్మానాలు ప్రవేశపెట్టి వాటిని ఏకగ్రీవంగా ఆమోదించారు .ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి అధ్యక్షులు నాగుర్ల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ డీలర్స్ , కార్యవర్గం సహాయ సహకారాలతోనే అన్ని పనులను పూర్తి చేశామని మునుముందు మీ యొక్క సహాయ సహకారాలు ఇలానే ఉండాలని అన్నారు.డీలర్స్ శ్రేయస్సే ధ్యేయంగా పనిచేస్తానని అన్నారు.ప్రధాన కార్యదర్శి గౌరిశెట్టి నాగరాజు అసోసియేషన్ ఆర్థిక లావాదేవిలను వివరించారు.ఈ కార్యక్రమంలో హనుమకొండ, వరంగల్ జిల్లాల నుండి సుమారు 500 మంది అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షున్ని కుంభమేశ్వర స్వామి ఆలయ కమిటీ



## నివాళులర్పించిన ఎమ్మెల్యే నాగరాజు

*హసన్ పర్తి, ఏప్రిల్ 4, ప్రభాతవార్త*

.హసన్ పర్తి మండల పరిధిలోని బైరాన్ పల్లి గ్రామానికి చెందిన మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు బండి రజనీ కుమార్ తల్లి బండి సారమ్మ దశదిన కార్యక్రమంలో పాల్గొని చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించి ప్రగాఢ సానుభూతి తెలియజేసిన వర్ధన్నపేట ఎమ్మెల్యే విశ్రాంత ఐపీఎస్ అధికారి శ్రీ కేఆర్ నాగరాజు.ఈ కార్యక్రమంలో హనుమకొండ జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షుడు పింగిలి వెంకట్రాం నరసింహారెడ్డి, ఆత్మకూర్ ఏఎంసి వైస్ చైర్మన్ తంగళ్ళపల్లి తిరుపతి,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పోరెడ్డి మహేందర్ రెడ్డి, మాజీ ఎంపీపీ కేతపాక సునీత, మండల మహిళా అధ్యక్షురాలు జోరికపుల, నాయకులు వీసం సురేందర్ రెడ్డి, రామంచ



ఐలయ్య, యూత్ నాయకులు జట్టి యుగేందర్, మంద రాజు, నితిన్ రెడ్డి, తోపాటు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు